# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్యపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

NOVEMBER 1990

Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి: 7 నవంబరు 1990 సంచిక: 11

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

**తెలుగు కళాసమితి**



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President & Chairperson, Community Affairs*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Youth Activities*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines. -TFAS & TJ Committees.


## మా మాట:

మొన్న Los Angeles వెళ్ళినప్పుడు మన సభ్యులు సి.యస్. మురళి గారు "జ్యోతి" ఉగాది మాసపత్రిక చూపించారు. అందులో ఎన్నో సంవత్సరాలనుండి "జ్యోతి"లో ప్రచురింపబడ్డ కథలను మళ్ళీ ప్రచురించారు. మన మధ్య అమెరికాలోనున్న రచయితల కథలున్నాయి. వాటిని సంచికలో ప్రచురిస్తున్నాము. అదిగాక ఈ సంచికలో మొదటిసారి మన సభ్యుల కవితలు, గేయాలొచ్చాయి. వై. రఘునాథరావు గారివి, సి.యస్. మురళి, కల్పన చామర్తి, పి.వి.జి, సిరిపురపు గేయాలు, మాచికొండ చలపతి శాస్త్రి, సురేంద్ర కార్టూను. చలపతి శర్మ గారి వ్యాసం వెయిదగ్గవవి. అదిగాక వారాంతరకు "తెలుసు" ఉన్న అంశాలే ప్రచురింపబడ్డాయి. ఇంగ్లీషు పదము లేకుండా తెలుగు అంశాలు రాయవచ్చునని ఇవి నిరూపిస్తున్నాయి. మీకు నచ్చుతాయని భావిస్తున్నాను. మన "తెలుగుజ్యోతి" ఖండ ఖండాంతరాలలో వెలుగొందుతున్నదని 26,27 పేజీలలోనున్న ఉత్తరాలవల్ల తెలుస్తున్నది. దీనికి పోషకులు మీరేగా. ఈ అభినందన మీ అందరికీ కూడా వర్తిస్తుంది. ఈ జ్యోతి ఇంకా వృద్ధిలోకి రావాలంటే $70,000 శాశ్వత నిధి ఉంటే బాగా వస్తుంది. దీనికి మీ చేయూత నిస్తారుగా.

ఇట్లు
కిదాంబి రఘునాథ్

### అట్టుమీది బొమ్మ:

"అనివతరళ కువలయ నయనకే"
—ఇత్యాం...

## విషయసూచిక


1. మా మాట ........ 2
2. మా నాన్నగారి జ్ఞాపకాలు.. సత్యవతి రుద్రావఝుల ........ 3
3. నాంచారమ్మ... కథ:: వై. రఘునాథరావు ........ 7,8,9
4. మత్తి ఝుత.. గేయం.. సిరిపురపు రమకోటేశ్వరరావు ........ 9
5. 20 Questions ... KUR ........ 11
6. Question of the Month .. KUR ........ 11
7. చూసేది - చూడాల్సింది.. గేయం.. సి.యస్. మురళి ........ 12,13
8. రవి చంద్రిక.. కథ.. మల్లాది రామకృష్ణశాస్త్రి ........ 15,16,17,18
9. అమెరికానవ్వులు.. మాచికొండ చలపతి ........ 18
10. అమెరికా కార్టూను ... సురేంద్ర ........ 18
11. వేదములు ...కూరవఝల వేంకట చలపతి శర్మ ........ 19
12. తెలుగు కళాసమితి - దీపావళి పరీక్ష ........ 20
13. తెలుగు చరిత్ర - సంస్కృతి ప్రదర్శన ... మూర్తి భవరాజు ........ 21
14. ఊర్ధ్వమూల మధశ్శాఖః ... గేయం.. పి.వి.జి ........ 21
15. ప్రతిబింబాలు .. గేయం.. కల్పన చామర్తి ........ 21
16. NEWS ........ 23
17. MATRIMONIALS ........ 25
18. పాకెట్ స్టోరీ... విశ్వనాథపావని శాస్త్రి ........ 25
19. ఉత్తరాలు ........ 26,27
20. తెలుసుకు బావులు.. తిరుమల శ్రీనివాసాచార్య ........ 27
21. దుష్యంతుడు వచ్చాడు ... నాటిక... వి. ఆర్. కృష్ణ ........ 29,31,33,34,35
22. పాకెట్ స్టోరీ... విశ్వనాథపావని శాస్త్రి ........ 35
23 Application form ........ 36
24. Answers & 20 questions .... KUR ........ 37
25. ముద్దుబొమ్మలు .... కథ... స్కంద ........ 38


**నవంబరు 25, 1990 - మరో కార్యక్రమం**
శ్లోకాయుక్తులు, పద్యనాట్యం, మాటలరాగాలు, తులసి
సుబ్బన్నగారి ఆధ్వర్యంలో ———. మొదలైనవి,


EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


================================


ADVERTISEMENT DONATIONS:
Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


*******************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

డొమెస్టిక్ సైన్సులో యూనివర్సిటీ ఫస్ట్‌గా పాసయిన మీనాక్షికి లెక్చరర్ ఉద్యోగం వచ్చింది.

మరో రెండు నెలలలో ఇంగ్లండులో డాక్టర్‌గా పనిచేస్తున్న ఒక ధనవంతుడైన వరునితో పెళ్ళి జరగడం, తర్వాత భర్తతో పాటు విదేశం వెళ్ళిపోవడం అన్నీ ఒకదాని వెనుక ఒకటి జరిగిపోయాయి.

మీనాక్షి పుట్టింటివారు, అత్త మామలు, స్నేహితులు, చుట్టాలు అందరూ ప్రత్యేకంగా విచారించారు. దానిక్కారణం ఆమె చేతి అద్భుతమైన వంటల్ని రుచి చూసే భాగ్యం కరువైపోవడమే! నిజానికి మీనాక్షి పాకశాస్త్రంలో ప్రవీణురాలంటే ఏమీ అతిశయోక్తి కాదు. అంత చక్కటి రుచికరమైన వంటలు వండగల మీనాక్షికి తన వివాహ జీవితంలో వంటల రంగంలో నిరుత్సాహమే ఎదురైంది. కారణం ఎక్కువకాలం బ్రహ్మచారి జీవితంతో మీనాక్షి భర్త డబ్బా తిళ్ళు (టిన్డ్ ఫుడ్స్) మొదలైనవి తినడానికి బాగా అలవాటుపడిపోడమే. నిత్యం రోగుల సంరక్షణలో ఊపిరి తీసుకోడానికి కూడా టైములేని ఆ బిజీ డాక్టరు మీనాక్షిని ఏమీ ప్రోత్సహించలేదు. వండిన వంటలన్నీ ఎదురుచూస్తుంటే ఏదో అయిందనిపించి, వెంటనే డ్యూటీకెళ్ళిపోయేవాడు. పరిస్థితి ఇలా సాగి సాగి, మిక్కిలి నిరుత్సాహవంతురాలైన మీనాక్షికి వంటల విషయంలో ఎమ్నీషియా ప్రారంభమైంది. నెమ్మది నెమ్మదిగా పాకశాస్త్ర పరిజ్ఞానాన్నంతా కోల్పోయింది. అంతేకాకుండా భర్తతో పాటే నూడిల్స్, కేసరోల్సు, ఓక వేపుడ్సు తినడానికి బాగా అలవాటు

## మీనాక్షీ'స్ ఎమ్నీషియా

పడిపోయింది.

ఉన్నట్టుండి హఠాత్తుగా ఓ మార్పు జరిగింది. మీనాక్షి భర్తకి ఒక మెడికల్ కాన్ఫరెన్స్ రీత్యా బర్మింగ్‌హామ్ క్యాంపులో ఒక పదిహేను రోజులపాటు ఇండియన్ మీల్సు తినే అవకాశం కల్గింది. అంతే, అతగాడి మనసు కాన్ఫరెన్స్ అయిపోయినా ఆ వంటల మీదే నిల్చిపోయి, మీనాక్షిని రోజూ అవే చేయమని పోరసాగేడు. అలాగే అని పైకి చెప్పింది కాని, మనసులో దిగులు! ఒకటే దిగులు!! 'ఎట్లా? నేనన్నీ మర్చిపోయానే?' అని. అయితే మీనాక్షి మెదడులో పాదరసంలా తళుక్కుమని ఒక ఆలోచన కల్గింది. వాళ్ళింటికి బహుదూరంలో వున్న ఒక ఇండియన్ రెస్టారెంట్‌కి ఫోన్‌చేసి తన భర్తకి నచ్చిన వంటల జాబితా యిచ్చి ప్రతిరోజూ ఇద్దరు మనుష్యులకి సరిపడేటట్టు పంపించమని ఆర్డరు చేసింది. ఆ ఆర్డరు చాల సక్రమంగా కొనసాగుతోంది. మీనాక్షి భర్త ఎంత పని వున్నా సరే తృప్తిగా భోజనం చేసి, డొమెస్టిక్ సైన్సు స్టూడెంట్‌ని పెళ్ళాడ్డం తన భాగ్య మేనని మురిసిపోతూ మీనాక్షిని మెచ్చుకొనేవాడు.

ఒకనాడు అరడజను మంది భారతీయుల్ని (తన పాత బ్రహ్మచారి స్నేహితులను) వెంటేసుకొని మధ్యాహ్నం భోజనం టైమ్‌కి హఠాత్తుగా వచ్చేసేడు. ముందురోజు మాట మాత్రంగా నైనా ఆ విషయం చెప్పింటే మీనాక్షి ఎక్కువగా భోజనం ఆర్డరు చేసి వుండేది. పొద్దున సర్జరీనుండి ఫోన్ చేసి, కొంతమంది స్నేహితులు నిన్ను చూడ్డానికి వస్తున్నారని చెప్పాడే కాని, నీ వంటలు తినడానికని చెప్పలేదు.


WE ARE #1 *AND THE OLDEST GOLD DEALER IN TOWN*

**JEWELS INDIA INC.**
**at Sam & Raj**
The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**
CHAINS & KARA BARS & COINS
**22 KT. Jewelry**
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**
**We trust and respect your word why go somewhere else?**
**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**




*While You Are in India Visit:*
**JEWELS DE PARAGON**
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


అనుకోని పరిస్థితి ఎదురయ్యేసరికి మీనాక్షి తన ఎమ్నీషియా విషయాన్ని ఆ డాక్టర్లందరికీ వివరించి, తన భర్తని క్షమాపణలు కోరి, ఇంకో ఆరు మీల్సుని ఎక్స్ట్రాగా ఇండియన్ రెస్టారెంటుకి ఆర్డరు చేసి ఆ గండంనుండి బయట పడింది.

—సత్యవతి రుద్రావఝల



# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# TELUGU FINE ARTS SOCIETY

in association with

## TELUGU LITERARY & CULTURAL ASSOCIATION

presents

a grand

# 'TELUGU MOVIE STAR NITE'

"SANKARABHARANAM" SOMAYAJULU, "GOLLAPUDI MARUTHI RAO",
"PADMANABHAM"
"TULASI" and "G. V. SUBBARAO"

on SUNDAY, NOVEMBER 25, 1990 between 4.30 & 7.00 P.M.
at FRANCIS LEWIS HIGH SCHOOL, FLUSHING, NEW YORK

FROM LONG ISLAND: *Exit 25 on LIE (495), make a right onto UTOPIA Pkway, School is on the LEFT Side on Utopia Parkway (one block from LIE Service Road)*

FROM NYC, NJ: *LIE Exit 25, make a left at UTOPIA PARKWAY, after passing the LIE Underpass - School is on the left side on UTOPIA PARKWAY*

## PROGRAM

** Dance by "TULASI" from 'SAPTAPADI' movie

** A scene from "KANYASULKAM"

** "MANISHI GOTHILO PADDADU" (play)

INTERMISSION

** "DONGAGARU VASTUNNARU SWAGATHAM CHEPPANDI" (Playlet)

*** "BETWEEN 7.00 PM & 8.00 PM - MEET THE ARTISTS"

ADMISSION: (BY DONATION) ADULTS: $ 10 CHILDREN (BET 10 AND 18) $ 5
(FIRST FIVE ROWS RESERVED SEATS AT $ 25 FOR TWO)

For further information: please contact

Murty Bhavaraju: 201-334-9086, Krishna Polavarapu(516) 627-8847
Mahesh Saladi: (718) 956-9151; Venkata N Meka: (201) 947-0910

PLEASE RESERVE TICKETS IN ADVANCE

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*





Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

A-8, Newport Center Mall
30, Mall Drive West
Jersey City, NJ 07310
(201) 626-6200

34-33, 75th Street,
Jackson Heights,
NY 113722
(718) 429-5230

We do repairs at nominal prices

Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

# నాంచారమ్మ

"ఏ పని చెప్పినా ఇంతే కదా! మీకు చెప్పేబదులు నే చేసుకుంటేనే నయం. ఈ కూరలు పశువులు తినడానికా మనం తినడానికా? పండు దొండకాయలు... ముదర బెండకాయలు. అయ్యయ్యో! ఈ వంకాయల నిండా గింజలు. కూర వండుతాను. తింటారో, మీ నెత్తిన రుద్దుకుంటారో ఏదో చెయ్యండి నాకు తెలీదు. నే నిక ఈ సంసారం చెయ్యలేను. ఓ ముద్దు ముచ్చటా లేదు. పైగా గొడ్డు చాకిరీ....."

కాసేపు నిశ్శబ్దం. మళ్ళీ "ఎంత కాలమై ముచ్చట పడుతున్నాను... ఆ సరోజ కొనుక్కుంది కాశ్మీర్ సిల్కు చీర. అలాటి దోటి కొనితెండి అనిపోరితే ఆ నారచీర నా ముఖాన కొట్టేరు కట్టుకుని విహరించమని. అంతేలెండి. ఎవరికెంత రాసివుందో అంతే - అందరూ మనలాగే వుంటున్నారా? ఆకాంతం దాని మొగుడు, సాయంత్రం ఆయేసరికల్లా టింగురంగా అని చక్కర్లు కొడతారు - పోనీ, మీ తోటి గుమాస్తా చలపతి, వాడి పెళ్ళాన్నీ చూడండి. మనకన్నా ఏమీ బావుకోటం లేదుకదా? పెళ్ళాం వెంట లేకుండా ఎక్కడికీ కదలడు. అలా విరగబడి పోతారు. ఈ చీని చీనాంబరాలు, రత్నాభరణాలతో నేను, మీ దివ్య సుందర విగ్రహాన్ని వెంటేసుక బయల్దేరుతే వెయ్యి కళ్ళుచాలవ్!"

ఇక్కడ భోరున ఏడుపు: "నా శని విరగడై పోతే చాలని మా అమ్మ, నాన్న మీకు కట్టబెట్టేరు - దానికి బదులు నే పుట్టినప్పుడే నా పీక నులిమి పారేసుంటే తీరిపోను".

ఏడుపు కూడా ఆగిపోయింది. గిన్నెలు, చెంబులు వంటింట్లోంచి ధన్ ధన్ మంటున్నాయి.

ఆ ఇంట్లో ఉదయమే చిన్న ప్రళయం ఆరంభమయింది. ఆ మాట అంటున్నది ఓ స్త్రీ మూర్తి అని పాఠకులు గ్రహించే ఉంటారు. ఆమె పేరు నాంచారమ్మ. నాంచారమ్మ అనగానే పాఠకులకు రూక్ష వీక్షణాలు, చెదిరిన జుత్తు, రెండు వందల పౌన్లు బరువు, ఓ అరడజను పిల్లలతో ఒక మధ్య వయస్కురాలు కళ్ళకు కట్టడం సహజం.

కాని అది పొరపాటు, ఈమె ఇర్వై ఏళ్ళ అందమైన చిన్నది. ఎర్రగా, పొడుగ్గా, నాజూగ్గా ఉంటుంది. "ఈ ముఖంలోని అందం అంతా మాలోనే ఇముడ్చుకున్నాం. చూసేరా..." అని చాటేటట్టుండే పెద్దకళ్ళు.

వరదాచారి వీధి వరండాలో గోడ కానుకుని కూచున్నాడు. ఒడ్డూ పొడుగూ గల విగ్రహం. తలమీద ముందుసగం భాగం జుత్తు తీయించేశాడు. తక్కిన జుత్తు పొడుగ్గా పెంచి వెనక్కి ముడివేశాడు. నుదుట నామం పెట్టుకున్నాడు. ముఖంలో చురుకుదనం లేదు. కళ్ళు శాంత స్వభావాన్ని చాటుతున్నాయి. కొందరు మనుష్యుల్ని చూడగానే, వీడిచేత దమ్మిడీ ఖర్చు లేకుండా పనిచేయించుకోవచ్చు" నని పిస్తుంది. వరదాచారి ముఖం ఆ కోవకి చెందుతుంది. ఉతికిన పంచకట్టుకుని బనియన్ తొడుక్కున్నాడు. వయస్సు ముప్పై దగ్గర దగ్గర. కోమటి గుమాస్తా ఉద్యోగం.

ఇల్లు పూరిల్లు, మట్టి గోడలు, సిమ్మెంటు గచ్చు. ఇటు ప్రక్కదొక బ్రాహ్మణ కొంప. అటు ప్రక్కనొక సందు. ఆపక్కనే ఒక డ్రయివరు ఇల్లు. డ్రయివరు తెల్లవారు ఝామున పోయి ఏ రాత్రికో ఒస్తాడు. కొన్ని కొన్ని రాత్రులు లారీతో సహా పై ఊళ్ళో ఉండవలసి వస్తుంది. పడుచు పెళ్ళాం, పేరు రత్తి. నల్లగా ఉంటుంది. కాని మహ సొంపుగా నవ్వగలదు. ఎప్పుడూ నవ్వుతున్నట్టే ఉంటుంది ముఖం, మొగుడిచేత తాపులు తినేప్పుడు తప్ప. ఎదురుగా కోమట్ల ఇల్లు వుంది. దుకాణం ఇల్లు ఒకటే. ఆ ఇంట్లో దుఃఖానికి అంతు లేదు. రోజూ ఆ ఇంట్లో రాగాలాపన జరుగుతూనే వుంటుంది. ఎప్పుడో పోయిన తల్లికోసం, విధవ అక్కగారు, అందరూ పడుకునేవేళ చూసుకొని ఏడుపు లంకించుకుంటుంది. పిల్లల వస్తువు కాని, చిల్లర డబ్బులు కాని ఎక్కడన్నా పడిపోయినప్పుడు ఇంట్లో రాగాలు, పెడబొబ్బలూనూ.

వె. రఘునాథరావు
[illegible] NEWJERSEY

వీళ్ళ ఇంట్లో దుఃఖం ఎలా ఆ వీధిలో అందరికీ చిరపరిచితమో, అలాగే నాంచారమ్మ కోపమూను. అది మామూలయి పోయింది. అందుకే ఉదయాన్నే ఆవిడ పెంకు లెగిరేటట్టు భర్త మీద విరుచుకుపడి కేకవేస్తున్నా రోడ్డున పోయే ఒక్కరూ అటు చూడడం లేదు. ఎవరిగొడవలు వాళ్ళకున్నాయి. అదీకాక "ఈ ఇంటి లక్షణమే ఇంత" అనుకునే స్థితికి వచ్చేసింది వ్యవహారం.

వరదాచారి మౌనంగా కూర్చున్నాడు వీధిలో తిరుగాడే జనాన్ని చూస్తూ. దుకాణానికి పోయేందుకు మరోగంట సమయం ఉంది. ఈవిడ ఈ గొడవేదో తగ్గించి కాస్త వండి పడేస్తే నాలుగు మెతుకులు నోట్లో వేసుకోని కొట్టుకి పోతాడతను.

తన పెళ్ళయి మూడేళ్ళయింది. పెళ్ళయిన మొదటి ఆరు నెలలూ బాగానే గడిచింది. కాస్త పాతపడగానే ఏదో ఓ మిషమీద తప్పులెంచడం, అసంతృప్తి తెలియచెయ్యడంతో ఆరంభమై రాను రాను ఈ స్థితికి వచ్చింది. తను భార్యను ఒక్కనాడూ ఒక్క చెడుమాట అనలేదు. ఆమె కోరిక లేవో తను తీర్చగలిగినంత మట్టుకు తీర్చేడు. తనకు స్తోమత లేనప్పుడు ఊరుకున్నాడు. అంతకన్నా తను మాత్రం ఏం చెయ్యగలడు? ఏ భర్త మాత్రం ఏం చెయ్యగలడు? అయినా ఎందుకని ఇలా ప్రవర్తిస్తోందో తన కర్థం కాదు. తనని చూడగానే ఎందుకా రుస రుస? ఇంటి కెవరొచ్చినా వాళ్ళతో బాగానే మాట్లాడుతుందే!

రోజూ ఉదయాన్నే పంచాంగం చెప్పే తిరపతి శాస్త్రి వీధంటపోతూ, వేగం తగ్గించి, ఆగుదామా వద్దా అని కాస్త తటపటాయించి అనుమానంగా ఆచారి దగ్గర కొచ్చేడు. లోనుంచి తుఫాను వీస్తోనే వుంది. అయినా శాస్త్రి గారు తడబడకుండా ఒక్క వెకిలి నవ్వు నవ్వి ప్రశ్నించారు. "ఏం ఆచారిగారూ! ఇంకా కొట్టుకి వేళ అవనట్టుంది" అని.

అదో అర్థం లేని ప్రశ్న. వేళయితే ఇంటి దగ్గరెందు కూర్చుంటాడు? అయినా ఆ ప్రశ్న వేస్తూనే ఉంటాడు శాస్త్రి.

వరదాచారి విరాగిలా ఒక చిరునవ్వు చిందించి ఊరుకున్నాడు.

శాస్త్రి ఆచారి వేపు జాలిగా చూశాడు. అతనికి ఇదొక అర్థం కాని సమస్య. చక్కని పిల్ల! మొగుడి కేమయినా తక్కువయిందా ఆ జుత్తు ముడివేసుకున్నాడే కాని క్రాపింగు పెట్టుకుని, సూటూ బూటూ వేసుకున్నాడంటే రాజు కొడుకులా ఉంటాడు. తిండికీ బట్టకీ లోపంలేదు. మరెందుకీ రాద్ధాంతం? ఈవిడెందుకిలా రోజూ నోరు పారేసుకుంటుంది? ఏమో! అంతా ఆ పరమాత్ముడికే తెలియాలి. ఇది కేవలం కర్మ ఫలం తప్ప వేరుకాదు అని నిశ్చయించుకున్నవాడై శాస్త్రి ఆచారి వేపు చెయ్యిచాచేడు. జేబులోంచి పొడుం డొక్కు తీసి ఆచారి శాస్త్రి చేతిలో పడేశాడు. శాస్త్రి ఒక పెద్ద పట్టు పట్టి, పొడుం డొక్కు తిరిగి అందించి ఏదో ప్రశ్నించ బోయి తమాయించుకొని లేచాడు.

"సరే మళ్ళీ కలుద్దాం" అన్నాడు ఆచారీ తల ఊపాడు. పంచాంగంకట్ట పట్టుకొని శాస్త్రి నిష్క్రమించాడు.

నాంచారమ్మ నోరు ఇంకా ధాటిగానే వుంది. భర్త పుట్టింటి వారి నందరినీ ఒక దులుపు దులుపుతోంది.

ఆచారి మౌనంగా, శాంతంగా కూర్చున్నాడు. ఆ వాడలో ఉండే జనం అంతా ఎవరిపనులకి వారు పోగా వీధి నిర్మానుష్యంగా ఉంది. అదే సమయాన, ఎదురుగా వున్న కోమట్ల ఇంటికి బియ్యం కోసం వెళ్ళిన రత్తమ్మ తిరిగివస్తూ గోడకి చేరబడి కూచున్న ఆచారిని చూసి జాలిగా చిరునవ్వు నవ్వింది. ఆ నవ్వు కామె బుగ్గలు సొట్టబోయేయి. బొద్దుగా, పొట్టిగా, నిగనిగలాడే రత్తమ్మ మహ సొంపుగా నవ్వింది. ఆ నవ్వుకి ఆమె కళ్ళు మెరిసేయి. మెరిసే కళ్ళు ఓ కొత్త అందాన్ని పుంజుకున్నాయి.

ఆచారి రత్తమ్మ కేసి చూసి తలదించుకున్నాడు. అతడి ముఖం ఎర్రబడింది.

నాంచారమ్మ అంటోంది. "ఈ సంసారం నే చెయ్యలేను. మీరేఖర్మాన పోతారో పొండి. నేనేదో నుయ్యో, గొయ్యో చూసుకుంటాను".

ఆచారి మెల్లగా వంచిన తలపైకెత్తాడు. రత్తమ్మ ఆ జాగాలో అలాగే నిల్చుని మళ్ళీ ఆ జాలినవ్వే నవ్వింది. ఆచారి చరాలున లేచేడు. లేచి, విసవిస లోనికి వెళ్ళి భార్య ముఖం మీద పెట్టి అరిచేడు. "ఆ చచ్చేదేదో వేగంగా చావరాదూ? ఒకరిపీడ ఒకరికి వదుల్తుంది".

నాంచారమ్మ బిక్క చచ్చిపోయింది. ఇన్నాళ్ళూ ఎదురు పలికి ఎరుగని ఈ మనిషికి ఇవాళ ఎక్కడిదీ ధైర్యం? ఇతనికి పిచ్చికాని ఎత్త లేదు కదా! ఆమె తమాయించుకొని అంది.

"ఔను, నా పీడ ఎప్పుడు విరగడౌతుందా అనే కదూ చూస్తున్నారు? నాకు తెలుసు లెండి. నే ఛస్తే ఒక ముద్దరాలిని కట్టుకొని ఊరేగుదామని చూస్తున్నట్లుంది. నే నివాళ చెబుతున్నాను వినండి. నా ఖర్మ కాలి నేను మిమ్మల్ని చేసుకున్నాను కాని మీలో ఏం చూసి ఆడది మిమ్మల్ని కట్టుకుంటుంది?"

ఆచారికి ఆవేశం ఎంత హఠాత్తుగా వచ్చిందో, అంత హఠాత్తుగా మళ్ళీ చల్లారి పోయింది. ఠాణాలో జమను ఎనిమిది గంటలు వేసేడు. ఇహ దుకాణానికి పోవాలి

ఇది ఇవాళ తిండి పెడుతు దన్నమాట కల్ల. బనియనుమీద వదులు చేతుల లాల్చీ తొడుక్కుని ఓ తువ్వాలుగుడ్డ భుజాన వేసుకొని ఆచారి వీధిలోకి పోయేడు.

సాయంత్రం ఏడుగంటల కల్లా ఇంటికి చేరుకునే ఆచారి ఆ రోజు తొమ్మిదయినా రాలేదు. నాంచారమ్మకి అర్థం కాలేదు. ఇతగాడు మధ్యాహ్నం భోజనానికి కూడా రాలేదు. పోనీ అదెక్కడో తినేసేడనుకున్నా ఇంతవరకూ ఇంటికి రాక పోవడానికి ఏం కారణం?



ఇవాళ తన భర్త ప్రవర్తన తమాషాగా వుంది. తను ఏమన్నా, కుక్కిన పేనులా పడి వుండే మనిషికి ఆ వెర్రి కోపం ఎలా వచ్చిందో? ఇంతవరకూ ఇంటికి కూడా రాలేదు. తన ప్రవర్తనలో ఏమన్నా తప్పు వుందా అని ఆలోచించిందామె. దివిటీ పెట్టి చూసినా ఎక్కడా తనలో కాని తన ప్రవర్తనలో కాని లోపం అగుపడలేదు. తప్పెప్పుడూ అతనిదే. కోరిక లుండడం తనదా తప్పు? ఓ మంచి చీర కొనుక్కోవాలని, ఈనాటికన్నా మెడలో ఓ గొలుసు వేసుకోవాలని కోరుకోడం తన తప్పు కాదు. అవి తీర్చలేకపోవడం అతనిది తప్పు. ఒక ముద్దూ ముచ్చటా లేదు. ప్రేమ ఒలకబోస్తే సరా? ఎందుకా చచ్చు ప్రేమ కబుర్లు, ఓ చిన్న కోరికన్నా తీర్చలేక పోయాక? ఒకనాడు పెళ్ళయిన కొత్తలో వీధంట మల్లెపూవులు పోతూంటె తను పిల్చింది. పువ్వులు పుచ్చుకొని రెండణా లివ్వమంది. అతను జేబులు తడుము కున్నాడు. డబ్బులు లేవు. తెల్లమొహం వేసుకొని 'రేపు రా అబ్బీ' అన్నాడు వాడు చేతిలోని పువ్వులు పుంజుకొని "డబ్బులిచ్చే మొహం లానే ఉంది" అంటూ పోయాడు. తనకు తల తీసేసినట్లయింది. ఆనక చిలక పలికినట్లు ఎంతో బాధ పడుతున్నానన్నారు. ఎవరిక్కావాలా కబుర్లు? పోనీ ఆ జుత్తు పెంచి క్రాఫింగ్ పెట్టుకోమని శతపోరినా వినరు. ఆ వేషమూ అతనూ! అతని వెంట వీధిలోకి వెళ్ళడానికే చచ్చే సిగ్గు వేస్తుంది.

ఒక వ్యవహారమూ సవ్యంగా నడవదు ఇతనితో. ఏమన్నా అంటే తనునోరు పెట్టుకొస్తున్నానని అందరూ అంటారు. డొక్కుల్లా మొహాలు, మొహాల నిండా మొటిమలు, కొండల మెడల్లా మెడలు వీళ్లా మహా అందగత్తెలమని విరగబడిపోతూ స్నోలూ, పౌడర్లూ పులిమేసుకొని అలా అలా చీరలు కట్టేసుకొని మొగుళ్ళ వెంట "నన్ను చూడు నా అందం చూడు" అని తిరిగేస్తూ ఉంటారే!

మరి తనబతుకేం ఇలా బుగ్గయింది? తనకేం అందానికి లోపమా. తనలాటి అందకత్తె నూటికి కోటికి ఒకర్తి అద్దంలో తన కళ్ళని చూసుకుంటే తనకే ముచ్చట వేస్తుంది.

"ఇదంతా నా ఖర్మ" అనుకుంది నాంచారమ్మ.

నాంచారమ్మ ఏమన్నా వరదాచారి పట్టించుకోడం లేదిప్పుడు. వండి పడేస్తే తిని పోతున్నాడు. కానీ వేళ పట్టున ఇంటికి చేరుకోడంలేదు. పది పదకొండు, ఒకప్పుడు రెండో ఆట వదిలేక ఇల్లు చేరుకుంటున్నాడు. "సత్రం భోజనం మఠం నిద్ర" అన్నట్టుంది పద్ధతి. నిలదీసి అడుగుతే దుకాణం మీద పని అంటాడు. సినీమాకు పోయేనంటాడు. ఎక్కడో కబుర్లు చెప్పుకుంటూ వుండిపోయా నంటాడు. రాను రాను నాంచారమ్మకీ అలవాటయిపోయింది. ఇతడి పద్ధతి ఆమె కూడా పట్టించుకోడం లేదు. "ఎందుకింత ఆలస్యమయింది?" అని అడగడం కూడా మానేసింది.

కాని చాకలాడు రేవు పెట్టినట్టు వారానికో, పదిరోజులకో ఓసారి, ఓ దులుపు దులిపేయడం మాత్రం మానలేదు. రాను రానువాళ్ళిద్దరి మధ్యా కేవలం "నీవు పుస్తె కట్టేవు కనుక నీతో ఉండక తప్పదు మరి. ఏం చేస్తాం? ఒక ఇంటి కప్పుకింద ఉండాలి కనుక ఉంటున్నాం" అన్న పరిస్థితి ఏర్పడింది.

ఆవేళ సాయంత్రం పక్కింటి సరోజ ఆదరా బాదరాగా వచ్చి "వదినా, కోవెల దగ్గర ఇవాళ హరికథ ఉంది తెలుసునా... రుక్మిణీ కళ్యాణం" అంది.

"తెలుసు" అంది నాంచారమ్మ ముభావంగా.

"అయితే ఇంకా ఇలానే ఉన్నావేం? వేళయింది భోజనం అదీ పూర్తి చేసుకో... వెడదాం"

"నేను రాను, నువ్వెళ్ళు" అంది నాంచారమ్మ.

"ఏం? అన్నగారు రాలేదనా? మామూలేగా! తాళం చెవి పక్కింటి రత్తమ్మకివ్వు... పద వదినా" అంది లాలనగా సరోజ.

"తలనొప్పిగా ఉంది. ఒంట్లో బాగోటం లేదు, నువ్వెళ్ళు. నాకు ఈ హరికథలు నచ్చవ్," అంది నాంచారమ్మ.

సరోజ కాస్త తచ్చాడి వెళ్ళి పోయింది. సరోజ కిద్దరు పిల్లలు. నాంచారమ్మ ఈడుదే. ప్రతి సినీమాకి పిల్లల్ని వెంటేసుకు పోతుంది. ఊళ్ళో ఏ హరికథ జరిగినా పురాణ కాలక్షేపమైనా వెళుతుంది. మొగుడొచ్చి ఏవో నాలుగు మెతుకులు నోట్లో పడేసుకొని, ఏదో ఓ పుస్తకం చేతపుచ్చుకొని తొమ్మిదవగానే నిద్రలో వుంటాడు. భార్యకి సర్వస్వాతంత్ర్యం ఇచ్చేసేడు. నాంచారమ్మకి వైవాహికంగా చాలా అన్యాయం జరిగిందని సరోజ అభిప్రాయం.

సరోజ వెళ్ళిపోయాక నాంచారమ్మ వంటపని పూర్తి చేసుకుంది. అప్పటి కప్పుడే రాత్రి ఎనిమిద యింది. తొమ్మిదయినా వరదాచారి రాలేదు. అది మామూలే. మొగుడికోసం కూచోక తన భోజనం ముగించి వీధిసావడిలో కొచ్చి కూచుంది.

వెన్నెల మల్లెపువ్వులు విరజల్లినట్టుగా వుంది. దూరం నుంచి హరిదాసు గొంతు వినిపిస్తోంది. హరికథ ఇప్పుడే ఆరంభమయినట్టుంది, వీధి మలుపు తిరగ్గానే వుంది రామమందిరం. అక్కడెప్పుడూ ఏదో హడావుడి జరుగుతూనే వుంటుంది.

రోడ్డు నిర్మానుష్యంగా వుంది. వీధి దీపాలు వెలగడం లేదు. వెన్నెల కనక. అంతా, హరికథకి పోయినట్లుంది. ఏదేమయినా రత్తమ్మ మాత్రం ఇల్లు కదలదు. ఆ మొగుడు రక్తాలొచ్చేట్టు తన్నినా ఎందుకు భరిస్తుందో, తనే అయితే 'విజయమో వీరస్వర్గమో' అని ఏదో ఒకటి తేల్చేసి ఉండును. దాని మొగుడికి దానిమీద అనుమానం ఈ మగాళ్ళు మహా చిత్రమైన మనుష్యులు! రెండిళ్ళ తరువాత ఉన్న చాకలి బోడిగాడు ఇస్త్రీ చేస్తున్నట్టుంది. - ఇస్త్రీ పెట్టి చప్పుడవుతోంది.

నాంచారమ్మ ఆవులించింది. నిద్ర వచ్చినట్టు ఉంటుంది కాని, నిద్ర పట్టదు. పోనీ కోవెలకే పోయి గడియసేపు ఆ హరికథ విని వస్తే, ఇక్కడ దిక్కు దిక్కుమని కూచోడం తప్పుతుంది. ఆమె లేచి, వంట ఇంట్లోని సామాన్లు సర్ది, తలుపులు మూసి తాళం వేసింది. ప్రక్కన ఉన్న రెండిళ్ళలోనూ ఏదో ఓ ఇంట్లో తాళం చెవి ఇచ్చి వెళ్ళడం మామూలయింది. ఈ మధ్య తను ఎక్కడికి వెళ్ళినా, ఒక వేళ అతనొచ్చి నట్టయినా, తాళం చెవి పుచ్చుకొని అన్నంతిని గిన్నె లోమూల పారేసి పడుకుంటారు.

ఇరుగూ పొరుగూ హరికథకి పోయేరు. తాళం చెవి రత్తమ్మకే ఇవ్వాలి. రత్తమ్మ ఉంటున్న ఇల్లు రోడ్డు ముఖంగా లేదు. చిన్న సందుంది. ఆ సందువేపు ఉంది రత్తమ్మ ఇంటి ద్వారం.

'రత్తమ్మా!' తలుపులు తెరుచుకోగానే మత్తుగా మల్లెపూల సువాసన కొట్టింది. గాజులు గలగల చప్పుడు చేస్తూ తలుపు తీసింది. రత్తమ్మ, తెల్లటి ఇస్త్రీ ఎర్రటి రవిక. ఇంట్లో హరికేన్ దీపం వెలుగుతోంది.

"ఎందుకిది ఇలా ముస్తాబయింది? మొగుడివాళ కాంపు నించి వస్తాడు కామోసు! ఆ మొగుడుమీద దీనికెందుకింత ప్రేమ?

ఆ తాగుమోతు వాడిచేత నాలుగు తావులు తిన్నాక ముస్తాబు ఎత్తిపెట్టి ముసుగు తన్ని పడుకుంటుంది" అనుకుంది నాంచారమ్మ.

"హరికథకి వెళ్తున్నాను. ఈ తాళం చెవి ఉంచు... ఆయన ఒక వేళ వచ్చి అడుగుతే ఇయ్యి. "అలాగే" అంది రత్తమ్మ వయ్యారంగా తాళం చెవి అందుకుంది. చిరునవ్వు నవ్వింది. బుగ్గలు సొట్టలు పోయేయి. "సొంపుగా నవ్వడం మాత్రం దీనికి చాతనవును" అనుకుంది నాంచారమ్మ రామమందిరం వైపు బయలుదేరుతూ.

హరికథ ఆరంభమాయి ఒక గంటయింది. స్త్రీల కేర్పాటు చేసిన చోట ఒక మూల కూర్చుంది నాంచారమ్మ. దాసుగారు చాలా హుషారుగా కథ చెప్పుకుపోతున్నాడు. చిలవలు పలవలు అల్లి రుక్మిణీ కళ్యాణంలో రాకెట్లు, అణుశక్తి కూడా కలిపినట్టు కథలు చెప్తున్నారు. అన్ని వర్గాల వాళ్ళనీ తృప్తి పరచాలని మహా తాపత్రయపడుతున్నాడు.

నాంచారమ్మకి హరికథ పడదు. ఏదో వచ్చి కూచుంది కాని కథ మాత్రం వినడంలేదు. తన ఆలోచనలలో తానుండి. ఇందాక తలనొప్పని అబద్ధ మాడిందికాని ఇప్పుడు నిజంగా తలనొప్పి వచ్చింది.

వెంటనే వెళ్ళి రత్తమ్మని తాళం చెవి అగుడుతే ఓ వెర్రి వెధవ నవ్వు నవ్వకుండా తాళం చెవి ఇవ్వదు, ఇదేనా నీ భక్తి! అన్నట్టు. కనక నాంచారమ్మకి కనీసం ఓ గంటన్నా కూర్చోడం తప్పని సరైంది.

మర్రింక కూర్చోలేక పోయిందామె. తల నొప్పితో బాటు నిద్ర కూడా ముంచుకొస్తోంది, "హరికథ మాట దేముడెరుగును"! అనుకొని ఇంటి ముఖం పెట్టింది నాంచారమ్మ.

ధోవ నిర్మానుష్యంగా ఉంది. వీధిలో రెండు మూడు కుక్కలు అదే పనిగా ఇటూ అటూ మహా హడావుడిగా తిరుగుతున్నాయి. ఎవరో ముసలాడి దగ్గు దూరంగా వినిపిస్తోంది. రత్తమ్మ ఇల్లు చేరుకుంది నాంచారమ్మ లోనుండి ఆమె మాటలు వినపడుతున్నాయి. దేనికో రత్తమ్మ ఫకాల్న నవ్వింది.కిలకిలా నవ్వింది. ఆ నవ్వులో మొగవాసన కొట్టింది నాంచారమ్మకి. గడప ఎక్కి తలుపు తియ్యబోయిన నాంచారమ్మ గతుక్కున ఆగిపోయిం[illegible] తలుపు ఓరగా వేసి ఉంది. తలుపు పగుళ్ళించి దీపపు వెలుగు బయటికి చిమ్ముతోంది.

దీని మొగుడు కావి వేం చేసేడా ఏం? ఇది నవ్వుతోందే ఎప్పుడూ లేనిది! వాడెప్పుడూ దీనికి దేహశుద్ధి చెయ్యడమే తప్ప కులాసా కబుర్లు చెప్పడే! ఇవాళ వాడు తాగి ఉండక పోవచ్చు.

"ఏదీ నోరు ఆ... ఆగండి... ఇంకా... అబ్బ! వేలు కొరికేసేరు... అమ్మా! ఎంత కొంటెతనం... మరొక [illegible] తినండి... మరొ[illegible]

నాంచారమ్మ సందిగ్ధ స్థితిలో పడి పోయింది. నేరక హరికథనించి ఒచ్చేనే అనుకుంది. ఇప్పుడేం చెయ్యడం?... గడప దిగబోతూ ఉండగా....

"మీ ఆవిడ ఇలా ఎప్పుడన్నా మీ నోటి కందించిందా చిలకలు?" అన్నది లాలనగా రత్తమ్మ.

"ఆ! నాగవల్లి నాడు!" శిలా ప్రతిమలా వుండిపోయింది నాంచారమ్మ. రక్తమంతా ముఖానికెక్కి ముఖం ఎర్రబడింది. పెదవులు వణికేయి. ఆ గొంతు వరదా చారిది.

"ఓ వంద మంది ఆడవాళ్ళకిపంచగల అందం వుండీ... ఎందుకు మగవాడి విలువ తెలియకపోయేక? ఏవంటారు?" రత్తి అంటోంది.

నాంచారి టక్కున వెనక్కి తిరిగి, గడపెక్కి దభల్ని తలుపు తోసుకుని గదిలోకి వెళ్ళింది.

వరదాచారి చిద్విలాసంగా మంచంమీద పడుకున్నాడు. విష్ణుమూర్తి ఆదిశేషువుమీద పవ్వళించి నట్టు. ఒక చెయ్యి తలక్రింద ఉంచుకొని, ఆ ముఖంలో ఒక వెలుగు, చెప్పనలవికాని తృప్తి, ఆనందం ఒక లిప్త మాత్రం చూడగలిగింది నాంచారమ్మ.

ప్రక్కన కూర్చొని తమలపాకుల ఈనెలు తీసి సున్నం రాసి చిలకలు చుట్టి నోటి కందిస్తోంది రత్తమ్మ.

వరదాచారి, రత్తమ్మ కొయ్యబారిపోయేరు. వరదాచారి లేచేందుకు ప్రయత్నం చెయ్యబోయేడు.

మహిషాసురుడిని చంపబోయే శక్తిలా వుంది నాంచారమ్మ. ఒళ్ళంతా వణుకుతోంది. ఆమె తన భర్తకేసి చూడలేదు. రత్తమ్మ వేపు చూస్తోంది మంత్ర ముగ్ధలా.

వరదాచారి ఏదో మాటాడబోయాడు.

"మీరు ఊరుకోండి" అంది నాంచారమ్మ. నాలుగు మూలలా చూసి ఒక చోట సదుపాయంగా ఉన్న చీపురు నందుకొని రత్తమ్మ మీద కలియబడింది. భర్త అడ్డుపడ్డా అతడ్ని పక్కకి నెట్టి ఎడాపెడా కొట్టింది రత్తమ్మని. తనేం చేస్తోందో తనకే తెలియని స్థితిలో ఉందామె.

రత్తమ్మకి దెబ్బలు లెక్కలోనివి కావు. నాంచారి రెండు కాళ్ళూ పట్టుకొని ఈ సంగతి తన మొగుడికి మాత్రం చెప్పొద్దని ప్రాధేయపడుతోంది.

నాంచారి ఆవేశం అంతా హరించి పోయేక శక్తి పూని వదిలిన మనిషిలా నిలబడి పోయింది.

ఆనక, వణుకుతూ నిల్చున్న వరదాచారి దగ్గరకు వెళ్ళింది. ఒక పురుగేదో వచ్చి అతడి కమీజా మీద వాలింది. ఆ పురుగును తీసిపారేసి, భర్త చేతులు తన చేతులలోకి తీసుకొంది. చిన్న గొంతుకతో అంది నాంచారమ్మ.

"పదండి మన ఇంటికి, ఊళ్లో వాళ్ళందరికీ కళ్ళు మనమీదే" అంది. తనకన్నీళ్ళు చీర చెంగుతో ఒత్తుకుంటూ ముక్కు ఎగపీలుస్తూ.

మర్నాటి నుంచీ యధా ప్రకారంగా నాంచారమ్మ గొంతు వినిపించక పోవడం వీధిలో నున్న వాళ్ళందరినీ ఆశ్చర్య సముద్రంలో ముంచింది. వీధికి కళ పూర్తిగా పోయినట్టుంది.

వరదాచారి ఇప్పుడు ముసి ముసి నవ్వులతో పలకరిస్తున్నాడు దారినపోయే వాళ్ళని.

(1965 ఆగస్టు జ్యోతి నుంచి)

రఘునాధరావుగారూ!
"మీచిరునామా ఏమి?
నిజము తెలుపుమా స్వామి!"
( -- సం॥)
("జ్యోతి"కి కృతజ్ఞతలతో)




## మతైక్యత

– సిరిపురపు రామకోటేశ్వరరావు
– FLUSHING, NEW YORK

మానవుడా! ఎక్కడికీ పోకడ?
గమనించితివా? నేటి లోకం పోకడ
అన్నిచోట్ల మెజారిటీలు మైనారిటీలను
చంపడమా!
వినలేదా? మొన్నటికి మొన్న పంజాబులో
హిందూ సమూహము ఎక్కువగల నగరంలో
దేవుని ఊరేగింపుపై బాంబులు ప్రయోగం
హిందూ జనాన్ని చంపడం!
కన్నావా! ఈ ఘోరం!
శ్రీలంకలో కలాన్ కుడీ గ్రామంలో
మసీదు ప్రాంగణంలోనే తిరుగుబాటు దారులు
నూట యాభై మంది ముస్లిములను సమాధి చేయడం!
ఈ మత పిశాచ రాక్షసి కోరలకు
ఊపిరి పోసే నాయకులూ!
ఎవ్వరు మీరు?
ఇప్పుడే జూసితివా? అయోధ్యలో
బాబ్రీ మసీదే రాం జన్మ భూమి యని?
అయితే చల్లనమ్మ మధురానగరిలో గోపాల్
గుడిప్రక్కనే వున్నది పెద్ద మసీదు!
దానికి ఏమంటావ్? దాన్ని తీయించుట నీ తరమా?
తిరుపతి వేంకటేశ్వరుడు బీబీ నాంచారిని
వివాహమాడితివని పూజించుట మానితివా?
భద్రాద్రి రాముని కళ్యాణానికి నేటికీ
గోల్కొండ నవాబులు తలంబ్రాలు పంపుతున్న వైనం
అక్బరు చక్రవర్తి హిందూస్త్రీలను వివాహమాడిన వైఖరి
అదియే గుర్తించు! నిదానించు!! చరిత్ర పునరావలోకించు!!!
స్వార్థపరులే నిన్ను అమాయకుని జేసి
సంపూర్ణంగా వుపయోగించుకుంటున్నారు.
మతాహంకారులకు బుద్ధి చెప్పి కలిసి జీవించు.
మతైక్యత, మత సహనం, మానవశ్రేయస్సునకు మూలం.
"సర్వే జనాః సుఖినో భవంతు – ఓం. శాంతి! శాంతి! శాంతి!!!

# Dine in Elegance

We Extend This Invitation To Try

## THE FINEST INDIAN RESTAURANT

**Excellent Reviews & Recommendations**

The New York Times

**Asbury Park Press**

**Tri-Town News**

* Exotic Appetizers * Fresh Baked Breads * Soups

* Tandoori Specialities *

Vegetarian and Non-Vegetarian Cuisine

Catering For All Occasions & Full Take Out Service Available

# Palace of India

Royal Indian Cuisine

Pine Valley Plaza, 76 Highway 34, Matawan/Old Bridge, NJ




**(201) 583-0500**

Open 7 Days, Lunch 11:30 AM - 2.30 PM
Dinner 5:00 PM - 10:00 PM, Weekdays & Sunday
Dinner 5:00 PM - 10.30 PM, Friday & Saturday

**$5.00 OFF**
**Any Dinner for 2**
Good Mon thru Fri.
Cannot be combined with any other offer.
Exp.8/15/90

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes questions and answers on some interestin subject every month. In the last few months, we were dealing on one particular subject. This time we will deal with the 'best, commonest, largest,' material. We shall call this month's questionare, "The Tops". Here are the questions :-

1. Which is the largest hotel in the world ?
2. Which is the best hotel in the world ?
3. Which is the largest hotel chain in the world?
4. Which is the best (holiday) Resort in the world ?
5. Which is the best U S airline?
6. Which is the best international airline in the world?
7. Which is the fastest airplane ?
8. Which is the most secure prison in the world
9. Which is the most commonly spoken language in USA, after English and Spannish ?
10. Which is the best International City ?
11. Which is the best Cruise Line in the world ?
12. Which is the biggest passenger ship ever built ?
13. Which is the longest day in the Northern Hemishpere ?
14. Which is the highest Continent (average height)?
15. Which independent nation has the highest percentage of uninhibited islands?
16. Which city has/had greatest snowfall in 24 hours ?
17. Which place has/had the highest snowfall in one year ?
18. Which bird lays the biggest egg relative to its body size ?
19. Which is the highest temparature, man ever walked bare-footed ?
20. Which is the biggest thing ever stolen by one man ?

Answers on page no....37.........

---

**Answer to Last Month's (October 1990) Question of the Month:** **KVR**

**Q: Amongst all US states, which state hs the longest mileage of highways?**

**A: TEXAS !**

**TELUGU JYOTHI'S QUESTION OF THE MONTH: NOVEMBER 1990**

**Q: Which is the only country in the world which has three capitals?** ....Answer in Dec 90 Telugu Jyothi.

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.) Morristown**

**539-7433**

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
**Featuring Seafood • Vegetarian • Meat Dishes**
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
We Arrange For Private Parties, Birthdays, Weddings
Full-Service On & Off-Premise Catering
Parties & Corporate Functions - All Occasions
Complete Take-Out Service




**50% OFF**
**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Take-Out Order of $10 or More**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

# చూసేదీ - చూడాల్సిందీ
(గోడమీది కవిత్వం)

### THE THRUST



మొక్క పెరిగేందుకు
కావాల్సింది నీరు
ప్రగతి మొక్క తాగేది మాత్రం
గతి మాలిన వాళ్ళ కన్నీరు

### THE WAY....



కాపిటలిజం తెస్తున్న
ప్రగతి
కరి మింగిన వెలగపండు
తరగతి

### SHARE.....



అమెరికా రష్యా చేసుకునే
సయోధ్య
అడవిని పంచుకోడం
రెండు పులుల మధ్య

### THE THRONE



సన్యాసి రాజే చేసినా
శాసనం
డబ్బున్న సన్నాసులదే
ఆసనం

### WAY TO GO....



నటనలో లాభం గడించాలంటే
కావాలి రాజకీయం
రాజకీయంలో గద్దెలభించాలంటే
రావాల్సిందే నటన

### SAFE WAY.....



బక్కవాడా నీతి తప్పకు
బొక్కలో పడతావ్
బలిసినోడా నీతి ముట్టుకు
జోతె వాడకు దారి కడతావ్

### CAUSE....



డబ్బు విద్దెను కొంటుంది
డబ్బు గద్దెను కొంటుంది
డబ్బుంటే మేడ-మిద్దె
డబ్బులేనప్పుడు మాయ-మిథ్య

### ...AND BECAUSE



డబ్బు డబ్బుని పెడుతుంది
విద్దె విద్దెకు పుడుతుంది
మిద్దె మిద్దెను కాస్తుంది
దరిద్రం దరిద్రాన్ని తెస్తుంది

### THE NEW TRUTH



అర్ధనారీశ్వరం
మన రాజ్యాంగం
ఒక చెంప ప్రాపర్టీ
మరో చెంప పావర్టీ

### AN OLD TRUTH



రాజ్యం చోరభోజ్యం
పరమం పవిత్రం ప్రజాచరిత్రం
తద్ధర్మ సంరక్షణార్థం
ప్రతియుగం సంభవం ప్రభుత్వం

### POLITICAL ECONOMY



ఇంకుతున్న చమురు
జంకుతున్న పవరు
ఈ ప్రగతికి వనరు
నిలిచేనా ఫరెవరు!

### BON FIRE



పెరుగుతున్న జనం
జరగననే ధనం
తరుగుతున్న సహనం
రగిలించెను హవనం

### THE CULTURED FEW




స్థితిపరులు పాటించేది
కల్చరు
తదితరులు పాటించేది
వల్గరు
స్థితిమంతులు
పాటించే కల్చరు
కవి పంతులు
చాటిస్తే వల్గరు

### DIFFERENCE



కలవాళ్ళ మధ్య జరిగితే
వాదోపవాదాలు
లేనోళ్ళ మధ్య జరిగితే
దొమ్మీ దుమ్మాను

### PAST REVISITED



గత వైభవం పునరుద్ధరిస్తానన్న
అన్న మన నటరాజు
వెనకబడ్డ జాతుల జాబితా
పెంచుతున్నాడు ప్రతిరోజు

### REVOLUTION



దాన ధర్మాలకే బెదిరి
పోయేదా దరిద్రం!
ఆస్తి హక్కుల పీడ అంతటా
విరగడైనప్పుడే దాని విద్రావణం

### THE DEATH



నిద్రన్నది చావుకు నిత్యం
జరిగే ఓ రిహార్సలు
చావన్నది జీవన్నాటకానికి
చిట్టచివరి ప్రదర్శన

### ACTIVISM....



త్యాగం లేని సన్యాసం
నీరు రాని కుళాయి
జాబు లేని కితాబు
విసిరికొట్టవోయ్ భాయి!

### SIGHTS TO SEE



నగరంలో రేపు
పట్నంలో నిన్న
పల్లెల్లో నిరుడు
మంచేశంలో కనుడు

### DELIRIUM - 1



తమ సిరి తామే
సంపాదించిందన్నది అబద్ధం
ఆ అబద్ధాన్ని నిలిపేందుకు
జరిపించేదే యుద్ధం!

### WOES OF THE RICH -1



హరిజనులకేం బాబూ
అలవాటుపడ్డ దరిద్రం
సిరిజనులదే పాపం
పస్తులు తిన్న పాములు

### WOES OF THE RICH -2



రిక్షావాడికేం సార్
లక్షణంగా వున్నాడు
లక్షాధికారే పాపం
అజీర్తితో బిజీగా వున్నాడు

### WOES OF THE RICH -3



పేదలారా!
పాపం వీరు
మీరిచ్చిన
శ్రీ కీర్తులతో తెగ
బాధపడిపోతున్నారు
ఓట్లు కూడా ఇస్తే
కొంచెం
గద్దె ఎక్కి
అవి
సర్దుకుంటారు!

(Contd P.13

సీయస్సీ మురళి
CLAREMONT, CA

## చూసేదీ – చూడాల్సిందీ
(గోడమీది కవిత్వం) (contd)



సినిమా ఒక మీడియం
ప్రజలింకోక మీడియం
డెమోక్రసీ స్టేడియం
ధనం పాలం హరోహరం

### THE OPPRESSED - 1



ప్రజలారా!
మేం వెనకబడ్డవాళ్లం
మునుపైతే
పొళ్లను ఏలే వాళ్లం
ఇప్పుడైతే
పంచాయితీలతో
సంతృప్తిపడాల్సిన వాళ్లం

### THE OPPRESSED - 2



బాబూ!
మేం దగాపడ్డ తమ్ముళ్లం
వేల ఎకరాలకు
వేల్పు మా తాత
వేరు వేరు పేర్లతో
దాచుకోడం
మా తలరాత

### THE OPPRESSED - 3



బాబూ!
మేం దగాపడ్డ తమ్ముళ్లం
కలిగిన వాళ్లం
అని గట్టిగా
చెప్పుకోలేని వాళ్లం

### THE OPPRESSED - 4



బాబూ!
నే దగాపడ్డ తమ్ముణ్ణి
మున్సబుగా మా తాత
మూడొందల ఎకరాలకు మాంధాత
మంత్రిగా నే తిన్న
బంగారం ఎంత!
వీపున మోసేటంత!

### THE OPPRESSED - 5



ప్రభూ!
మాది చాలా వెనకబడ్డకులం
మంత్రి పదవోటి ఇస్తారా
నే నన్నా ముందుకొస్తా
లేదంటే
మా వాళ్లకి రాళ్లిచ్చి
రోడ్డు మీదుకు తోలిస్తా



అణువై బత్రిని
కనుగొన్నపుడూ
రోదసి బొచ్చుకు
వెలువడినపుడూ
అలాటి వేదో
అయినపుడున్నా
మానవులంతా
ముందడుగేశారనడం
ఒక ఆచారం
దీపం దరి చేరే కొద్దీ
నీడ వెనక పడినట్లున్నా
దీపం చాటుకు పోయే కొద్దీ
నీడ ముందుగా పాకడమే
మనుగడలో గల
అసలు విచారం

### FINAL WORD



నీతీ అవినీతీ
మంచీ చెడూ
మర్యాదా గిర్యాదా
ఆపేక్షా ఉపేక్షా
ఎట్సెటరా ఎట్సెటరా
ద్వంద్వాలన్నీ
మధ్య తరగతి వాళ్ల
మధ్య దృష్టికి కక్ష్యలు
విరగబడ్డ దరిద్రం
చెరుగుతున్న విశ్వంలో
సిరిజనులుండడం ఒక్కటే
సర్తుపట్టువర్గ అధర్మం

### THE RIGHT



పోరా పోరా
మంచివాడా
కలవాళ్లిచ్చే
ముష్టితో
తినోళ్లకు
ధర్మకార్యాలు
చేద్దామంటూ
సిద్ధం కామాకు
నేనడిగింది
వాడు పడేసే
ఎంగిలి మెతుకులు కాదురా
వాణ్ణి కన్నట్టే
నన్నూ కన్న
ఈ నేల తల్లి
రొమ్ము చీకే
హక్కురా!

సీయస్సీ మురళి
CLAREMONT, CA.

---

1980 జ్యోతి ఉగాది సంచికలో ప్రచురింపబడ్డ, "నాంచారమ్మ", "రవిచంద్రిక" కథలు, చూసేది - చూడాల్సింది (గోడమీద కవిత్వం) ఆయా రచయితల అనుమతితో ఇందులో ప్రచురింపబడ్డాయి.


# SKYLINE
## INTERNATIONAL TRAVEL CORPORATION

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377

(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

WE DO VIDEO COVERAGE OF WEDDINGS

$35 — 1/2 Hour (min. 3 Hrs.)

***SPECIAL OFFER***

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours

WITH THIS COUPON

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY



## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS

103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006

NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.

SUN. 12 - 5 P.M

(201) 227-3564



## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

****************************************

VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ

****************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE



## KAMALA ENTERPRISES

INDIAN GROCERY STORE

(ROUTE 27)

251 FRENCH STREET

NEW BRUNSWICK, N.J.

08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK

RAIN OR SHINE

STORE HOURS:

8:00 A.M. TO 8:30 P.M.



# రవిచంద్రిక

మల్లాది రామకృష్ణ శాస్త్రి

ఇది,- శివుని కథ అనుకునేరుః-

శ్రీనాథుని కథః-

అంతా వాని కథ కాదు; ఆ చిన్నదాని కథ కొంత; యిక, సొంతం వినండి.

అప్పటికి రమారమి; పది పద్దెనిమిది సంవత్సరాలకు పూర్వం శ్రీనాథుడు దక్షారామంలో ఆరామం జేరుకుని, తన కవనం భీమ నాథునికి ధార పోసే,- ఆరోజుల్లో,-

అతడలా ప్రబంధ నిర్మాణం జేస్తూ, తనకు తాను గానే ఆ కేళీవనంలో కాలం గడుపుతూండగా,- అవసరమై నప్పుడు తప్ప సాటివారూ, తోటి వారూ, ఆ చాయలకు వెళ్ళేందుకు జంకినారు కాని, సరసాలేలేందుకు వీరకంకణం కట్టుకున్న సాని కూతుళ్ళు ఊరకుంటారా?

భీమనాథుడే తమ వాడకు ప్రాత కాపాయెనే, యీ శ్రీనాథుడు లౌక్యానికి బింకానబోయేను కాని, తగిన తీరున వాని తీరెరిగి లాలించితే, అయిన వేళ, తనకు తానై చనవు సేయడా,- తమకించడా.-

అనుకున్న వారై,- దర్శనానికని, దరి మ్రొక్కులకనీ,పాయస మందించేందుకనీ, పానుపు సవరించేందు కనీ, దోరవయసువారు,-

తొంగలి చూపులతో

తొరపు నవ్వులతో

దొంతర విదె ముందుకున్న వారై,బిడియముతో,- తడబడు వయారపు అడుగులతో,పలుకరించిన మారు పలుకనేరని అమాయకపు మోములతో,-గిలిగింతలవలె,- కేళీవనం క్రమ్ముకున్న వారై,-

ఎదుటపడి,,పలుకరించి,- కుశలమడిగి, వీవన-సేవలు జేసి,- ఏమరుపాటున ఏమో అన్నట్లు,- పయ్యెదకొంగు వాని మోమున సోకజేసి,- తెలుసుకుని త్రుళ్ళి పడినట్లు,- పడబోయినట్లుమీదకువ్రాలి,-ఇలా వారి చిత్తము వచ్చినట్లు, నవలరాయుడు ఉపదేశించినట్లు,-వయారాలకు పోవంగా,- ఆనాడు పోనీ అనుకుని,- మరునాడు, మనకేల అనుకుని,- ఆ మరునాడు పోనీ అనుకుని,- చూసి చూసి, కలిపించుకుని,- వారందరినీ చేరబిలిచి,-

వేడి సోకినా,- వెన్నెల కురిసినా,- పర్వతానికి ఒకటేనే,-

పడుచుదనపు పోకడలదానా!

భీమనాథుడూ మాణిక్యాంబా నను కన్నవారు.

యిది వారి కేళీవనము-నను బోలిన వారికి తపోవనము.

నేను మీ వూణ్యాన బోలేనే,- వగలాడీః- యిలా మృదువుగా తెలియజెప్పగా, వారిలో ఓ జాణ....

"ఏమయ్యా- మహాకవులని పేరు తెచ్చుకున్నారు,-

ఏ వగలాడి చే సోకనిదీ,- మీకవనం చేవలు దేరిందా? కొండవీటి సీమలో,-మగ, రాయడన్న వానికి, కొమ్మలకు కొదువలేదట- తమ ఖ్యాతి మేమూ వినకపోలేదు-

యిది,- తపమను కొనలేదు.

తపన అనుకున్నాం.

మహాకవి మా సీమకు రాంగనే మొగ బిడియ మాయె నేమో,-అయ్యో పాపమా అని,- చనవీయ వచ్చినాము-

కాదన్న- కూడదనములే!-

మీ కృష్ణా మండలము వారు,- మాటవాసివారేనా?-

వీరు గడిదేరిన వేడుక కాడని,- వేడుకకు చేయించుకున్న ప్రచారమన్న మాట,-

అన్నమాటేకదః- కవితకు దాల్చిన అతిశయోక్తులను,- విని,- వీరెంతటి వారౌదురో కదా అని,- యింత దూరము రావలసి వచ్చినది,-

యిలా బాలబోధ చేయవలసి వచ్చినది,-

మేము రప్పించుకునే వారమే కాని, రాకపోకల వారము కాము!

అది మా కులానికి బిరుదు- పరువీయ నేర్చినవారికి,- మా పరువాన మరియాద

సేయడం,- మా వాడ బుట్టిన పడుచులకు ఘనత- రాజుల మన్నన లందినవారు,- రసిక రాజులను కొంటిమి. ..

మాటల పొందిక నేర్చిన మానసమ్మున మదనుని సింగిణి మార్మోగుననుకొంటిమిః

కవనాల రాయడు,-గడిదేరిన కముకుడను కొంటిమి-

అని-వింటిమిః-

అమ్మక చెల్లః- ఆ ముచ్చటలెల్ల కల్లలని,- మోముజూసి, తెలుసుకుంటిమి-"

యిలా ఎకసెక్కెములు పలికి,- తోటివారిని పేరుపేరున పిలిచి,- "ఓసి వాలు జూపులదాన, వయారంపు నడకలదాన,- తమ్మి మోముదాన, తలిరు-మోవిదాన ఉవ్వెత్తుల సువారముదాన- ఉలికే కౌనుదాన,- చిక్కని కటిదాన,- చిగురు నవ్వులదాన, మంచి ముత్తెపు చినుక, రతిచేతి రాచిలుక,- మన కేలనే వీనితోడి చెలిమిః-" అని అందరినీ కూడగట్టుకున్నదై,- తామందరూ కలసి పకపకలాడి,- "కవితాకాముకాః సెలవయాః-' చలించ నేరనిమగరాయా సెలవయాః- నవరసాలు చదువగ చదివీ, సరసం నేరని సర్వజ్ఞా - సెలవయా ః" అని మరి మరి నవ్వించి. - ఎట్టకేలక, ఏదో వేళకు,-ఆయన మానాన ఆయనను విడిచి కదలి పోయినవారు కాగా,- శ్రీనాథుడు. అమ్మయ్యః అనుకుని నిశ్వాసమంత చిరునవ్వు తెచ్చుకుని, "స్వామీః యీ జగజంతలతో ఎలా వేగుతున్నావయ్యా. చేతకాని వానితో చెలగాట మాడి రమ్మని,- తగిన వారిని వెదకి దండు పంపినావా?- మాతల్లి కనుల చలువను. పడి లేచిన చిలుకహుమాయి దొర.- అంతో యింతో, నీ మీద గింకిరి తనము చేసేనుకాని,- నీ లెంకల జోలికి వచ్చేనా,- రానిచ్చేవా?"- అని నమ్మకంగా అనుకున్నవాడై,- మళ్ళీ తన ధ్యాసలో తాను ఉండగా.-

సంజె నీడలు పారాడే వేళ,- చక్కందనమే,- తానైన బాల.- మనసే తోడుగా. మక్కువే చేదోడుగా,- సోగ కనుల తళుకే వాదోడుగా కవనం చిగురించే ఆ వనంలోకి,- మలయ పవనం తీరున,- సోకినంతలో,- శ్రీనాథుడు,- అటు జూచి పెదవి విరిచినాడు. ఆ చిన్నది కన్నులతో

కీర్తి కాముకివే!- కోరిన కోరిక పరువైనదే-

కాని,-తీరా,-ఆ మగబిడ్డ,- మహాకవి అయేనో,- మార్దంగికుడౌనో,- చేత మనది కావచ్చునేమో కాని,

వాని గీత మన చెప్పుచేతలలో లేదుగా- అదిన్నీగాక,-

దేవుడు వరమిచ్చినా,- నరుడు పరువీయని, వాడకట్టున మగపుట్టుక పుడితే,- అయిన వాడినీ కానివాడినీ,- బావా అని పిలవాలిసిన అగడేగాని,-అందలం ఎక్కేనా?-

అందలాన బెట్టినా కుందనాన బెట్టినా, ఆడపోడిమికి వనరుగాని,-



వృత్తిని నమ్మి, గౌరవించి, అన్యథా శరణం నాస్తిగా బ్రతికిన వో లాయరు, తన కుమార రత్నాన్ని కూడా లాయర్ చేసి, తొలిసారిగా అతను స్వయంగా కోర్టుకెళ్ళొచ్చిన నాటి సాయంకాలం, విశేషాలడిగేడు.

"ఆ దిక్కుమాలిన వీరాపురం జమీందారు ఆస్తి కేసు లేదూ; ఇవాళ యిద్దరు వారినులకి రాజీచేసి సెటిల్ చేసేశా నాన్నా". అన్నాడు గర్వంగా పుత్రరత్నం.

"అయ్యో"! అని ముసలాయన ఈజీచైర్లో బాధపడ సాగాడు.

"అదేం నాన్నా?" అన్నాడు కొడుకు కంగారుగా.

"వెర్రి నాయనా. ఆ కేసుకాస్తా తగలేశావా! దాంతోనే కదరా నీకు బియ్యే నాలుగేళ్లూ బి.యల్. మూడేళ్ళూ చెప్పించేను!"

అర్భకుడెందుకులే!- అంతగా, సంతుమీద మనసైతే,- ఆడపిల్ల కలగాలని కోరుకో। అంతో యింతో నా ఓపిన కొలది నేనూ దీవించేను. ఆలయంలో అయ్య దీవెన మీ కులానికి ఎలాగూ ఉండనే ఉన్నదిగా!- తల్లి పోలికే వచ్చిందా,- చిరుసేతలు మరగిన వాడెవ్వడో,- పడకటింట చిదిపి దీపం పెడతాడు, కనుముక్కు తీరు సలక్షణంగా ఉండి,- అన్ని హంగులూ అలంకారాలు ఒంటపట్టిన కల్యాణికి,- కవనం అబ్బటం అదేమంత మహా భాగ్యమా?- కదళీ ద్రాక్షాపాకాలూ పలుకుల్లోనే ఉంటవి; శయ్య అంటావా,- అది,- సహజ సౌభాగ్యమే,- బంధ- , చిత్ర కవిత్వాలంటావా,- అది, కృతిపతి అదృష్టాన్ని పట్టి వాటంతట అవే రూపొందుతాయి;

కనుక,- నీ మనస్సు ఎట్టిదైనా,- లోక కల్యాణం దృష్ట్యా- నీవు కుమార్తెల తల్లి వైతే,- యిటు యీ నరుడూ,- అటు ఆ దేవుడూ కూడా మెచ్చడం జరుగుతుంది; దేవుని పెళ్ళికి అందరూ పెద్దలే కనుక, దైవ కృపను నీకు సంప్రాప్తించే సంతానం చేత "నాన్న" అనిపించుకునేందుకు, నేను ఎన్నటికీ వెనుకాడను. దైవం రక్షించి,- నీ బిడ్డ యీడేరి,- నా కళ్ళ ముందరనే గ్రంధ సాంగురాలైతే,- యిహ చెప్పనా?

యిదిగో,-చక్కనిదానా!- నేను పుట్టి బుద్దెరిగి,- ఎన్ని సీమలలో కలయ దిరిగాను,- ఎందరెందరితోనో,- కలువుగోలుతనంగా ఉన్నాను. కవనాలు వెదజల్లాను; ఘనంగా కట్టబెట్టించుకున్నాను. యింత వరకూ, మనకు రాబడే కాని పోబడి లేదు. యిన్నాళ్ళకు,- నీవంటూ వచ్చి,-. ఎదుట బడి,- నరసంగా దేహి అన్నావు,- కాదంటానా,- నిన్ను అమ్మా అన్న నోటనే ఆ బిడ్డ, నన్ను "నాన్న" అని పలుకరించి,- కవనాన గడితేరితే,- అహో!- యిక అంత కన్న ఆనందం ఏముంటుంది! భీమనాధుడు

"నేను కోరినది, కొంగున బంగారము కాదు, ఒక్క దీవెన।- మరి కొసరను!..."

"మన తనయుడు,- తండ్రిని మెప్పించే మహాకవి కావలె!..."

"ఓసి ముద్దరాలా! ఒక్క మొగ్గను రెండు పూవులు చేసినావు కదవే!- నీవెంత నిన్నూ నన్నూ కరుణించి,- మన జన్మ చరితార్థం అయేట్టు చేయగలడులే,- యిక స్వామి సేవలకు పో।-"

అది,- అప్పటి ముచ్చట,

మరి, వారు కలుసుకోలేదు।

శ్రీనాథునికి,- అది జ్ఞాపకం కూడా లేదు।

కాని,- భీమనాధుడు,- మరువలేదు,-

మహాకవి దీవెన ఫలించింది. ఆడపిల్ల కలిగింది। వాడలో,- జాణలు,- నడికట్టు వేళ,- బాలపాప తండ్రి పేరు చెప్పించాలని జూశారు। ఉహూ। పరగణాలో,- సరసుడెవ్వరూ తనకా ఘనత ఆపాదించుకోలేదు।

పసిపాప ఒక్కనాడు,- గారుగీరుమన లేదు। చిరునవ్వల్లే పుట్టింది। చిరునవ్వే వెంట తెచ్చుకుంది। వయసు వచ్చినా,- పలుకు రాలేదు. పకపక హెచ్చింది. పాపం బంగారమంటి పిల్ల,- కాని,- మూగా,- పిచ్చి,-

అయిన వారూ, కాని వారూ,- పిల్లను చూసి,- కన్ను తుడుచుకునే వారు। కన్న తల్లి మట్టుకు చిన్నబోలేదు। ఏడాది వెళ్ళగానే,- ఆలయానికి తీసుకు వెళ్ళింది। అప్పటికి నడకరాని పిల్లకు,- నడకా నాట్యం ఒక్కసారే వచ్చినవి। కులపు సానులకు అబ్బురం వేసింది। అందరూ తమ విద్యలు చూపించారు। యీ చిన్నది అందరికనా ఒక్క ఆకు పైనుంది। అప్పటికి, వారికి తెలిసివచ్చింది। యీ బిడ్డ,- ఏసామిచ్చిన వరమో;-

ఆనాడు,- ఆలయానికి వచ్చిన బిడ్డ,- మరి యింటికి పోలేదు। ఉనికీ మనికీ అక్కడనే,-మూడు వేళలా నాట్యాన భీమనాధుని ఆరాధించేది। అప్పుడు ఊరూ నాడూ అంతా అక్కడే ఉండేది। సాను సాను మరీ తీర్థ ప్రజ। దూరా భారమనక వచ్చేవారు। వచ్చిన వారు ఓ పట్టున తరలి; పోయేవారు కారు; దక్షారామం, రాజధాని కన్న ఎక్కువ సమ్మర్దంతో ఉండేది ఆ కథ, అక్కడికి అది,-

యిక్కడ,- శ్రీనాధుడు,-

అలా, స్వామివారి కేళీవనంలో విష్ణగా కూర్చుని,- భీమనాధుని మహిమను కొనియాడి, అప్పటికి ఓం తత్ సత్-అని మనసులో అనుకుని,- ఆ తదుపరి రాణ్మహేంద్రవరంలోనే,- శివైక చిత్తాన, ఉంటున్న వాడాయెను గద; మహామంత్రి బెండపూడి అన్నయ్యకు తానంటే ప్రాణమే,- రాజ్యపాలన జేసే వీరుడికి,- తానంటే దేవుడే,- తన కవనమంటే అమృతమే; అతగాడికి అక్కడ ఏ కొరతా లేదు। అసలు ఏ కోరికా లేదు.

ఒక్కనాడు సభకు పోయినదిలేదు,- మనసైనప్పుడల్లా మహారాజులే, దర్శనానికి దయచేసేవారు; అన్నయ మంత్రి,- ఒక్క క్షణం తీరిక చిక్కిందో,- యిక్కడే పడి ఉంటాడు. ఎన్నడన్నా, దక్షారామం వెళితే తప్ప; అదన్నా- మునుపటి లాగా,- తలచుకున్నప్పుడల్లా కాదు,- శ్రీనాథుడు, పోరగా పోరగా,- యిహ తప్పని సరిగా,-

యిన్నాళ్ళూ, దక్షారామం భోగట్టా అతడికి తెలియకుండానే ఉందా!- అన్నయ్య మంత్రికి ఎప్పుడూ అదే స్మరణైపాయె; శివుని మాట మరచిపోయి, ఆ చిన్నదాని ముచ్చటలే ఏకరువు బెట్టటమాయె-

తాను స్వామివారి కేళీవనం విడిచి,- ఆ దివ్య మూర్తులను సెలవడిగి,- అప్పుడు రావటం,- అంతే,- మరల అటు పదచలనం చేయలేదు.

అయినా,- దక్షారామంలో, సారసాక్షికి, అది ఏనాడో చేసుకున్న పుణ్యాన ముత్తెమంటి కూతురు పుట్టిందని,- ఆ ముత్తెం, తళుకుదేరి రత్నం అయిందనీ,- అది,- రత్నం కాదు,- స్వామి వారు జడలకెంపుల్లో తురుముకున్న నెలవంక,- వరమంది,- రూపంది, తెలిసో తెలియకో,- అయ్య శిరసెక్కిన మిడిసిపాటుకు పరిహారంగా, యిలా సేవించుకుంటూన్నదనీ,- ఆ పుట్టుక అలాటి దేవ రహస్యం కనుకనే,- ఎవరికి పుట్టిన బిడ్డా కానట్టూ పేరన్నా లేకుండా యింత వయసుకు వచ్చిందనీ,- పిల్ల దానికి ప్రాయం రావడం,- ఎలా ఉన్నదంటేను, అది, లేతవెన్నెల ముదిరిన పోణెం కాని- మనిషికీ, మ్రానుకూ అబ్బె మామూలు నైవళం కాదనీ,-

మరో విశేషం,- ఆ చిన్నది,- స్వామి వారి సన్నిధిలో కింకిణులు కుణకుణ మని పించేనరికల్లా,- మొయిలు పెట్టున తుమ్మెదలు,- ఆ ప్రాంగణములో చిక్కచిత్తుగా కమ్ముకుని,- నాట్యకలాపం సాగినన్ని ఘడియలూ, తంబురం ఝూంకరింపున,- వంత చేస్తాయనీ - యీ వైనం పసిపిల్ల బాలాదికి తెలుసునే। ఆయన చెవిని పడి ఉండదా ?

అలా ఎన్నేళ్ళు గడచినవి?- పదా, పాతికా?- ఆ లెక్క రాయసంవారికి తెలియాలి కాని,- శాశ్వతుని.,- సన్నిధిలో ఉన్న ఆ కవిరాయనికి,- ఆ గణన ఎక్కడిది. ఆ సీమ ఆనందానికి ఏనాడో కాణాచి అయినది. పసిపిల్ల లెదిగివచ్చి,- కొమాళ్ళ తండ్రులైనారు। తాను ఆలయంలో కుదును కున్నప్పుడు,- కుదుళ్ళు కట్టిన మారేడు మొలకలు, మహా వృక్షములైనవి; రెడ్డిరాజు కృతినందిన సుకృతము గణించి తరించినాడు। అన్నయమంత్రి కూడా, బాగా పండబారినాడు, అంతకుమునుపు ఎన్నడూ లేనిదీ., ఆ నాడిలా ప్రస్తావించడం జరిగింది,

అన్న మంత్రి ఆ సంజవేళ, ఆలయానికి వచ్చీరావడంలోనే అన్నాడు కదా।- "మామా। యిప్పుడున్న సత్తువ యింకొక్షణానికి ఉండటం లేదు। చూడగా. యిదేదో వార్ధక్య లక్షణం లాగా ఉన్నది। అయితే కానూ వచ్చునేమో! కవిని గనుక,- నేనో నారీమన్మధుణ్ణని తాటాకుల్లో కట్టుదిట్టం చేశావు। కాని., కాలాన్ని అరికట్టగలమా। నాకు మూడు వెనుకంబుట్టె,. నిన్న మొన్నటిదాకా నాకళ్ళముందు సిగ్గూ బిడియం లేక గంతులేసిందే,- మాపెద్ద మనుమరాలు దాని పిల్లవాడికి., నిన్న పుట్టినరోజట,- వెయ్యేళ్ళకూ మూడేళ్ళు వెళ్ళినాయట। అవునోయీ,- యిప్పటికీ యిదో ముచ్చట।- యింతకూ నేను చెప్పవచ్చిందేమిటంటే- తెల్లవారు ఝామున మెంకువ వచ్చే వేళకు కల వచ్చింది। నీవూ నేను దాక్షారామంలో స్వామి సన్నిధిలో ఉన్నామట। మనమే కాదు - వేలాది ప్రజ।- మహాశివరాత్రాయెను। అక్కడ ఆ చిన్నది నాట్యం చేస్తూన్నది- ఆ తుమ్మెద రొద యధా ప్రకారమే। తెల్లవారు ఝామైంది. ఒక్క తుమ్మెదలేదు। అదేమో అని,- అందరం దిగ్భ్రాంతులం।- ఒక్క రెప్పపాటు।- మళ్ళీ కమ్ముకున్నాయి,ఎవర్ని? ఆమెను। తేనె చినుకులతో అభిషేకించినాయి. అప్పుడా చిన్నది ఎలా ఉన్నదని,- శివజటాజూటం వలె! ముద్ద మందార ధగదగలాడినట్లు. అంతలో కర్పూర దీపములై., అంతలో కెంపుల రాశిమలై।- ఆ తుమ్మెదలన్నీ గుంపు కట్టి,- శ్రీగిరి, పర్వతమల్లే మేట వేసినాయి- అన్ని గొంతులూ శంభో।అన్నాయి। తుమ్మెదలు మాయమైనాయ్., ఆ చిన్నదీ మాయమైంది।- యిదీ కల।- కలే లేసన్తూ।- అని ఎంతగా సంబాళించుకున్నా।- మనసు నిలవడంలేదు., తీరా,- రేపేకద శివరాత్రి।- ఏం కానున్నదో।- యీ కళ్ళకు ఆ ప్రాప్తం కూడా లేకుండా పోతుందేమో।-" యిలా కొందల మంది నాడు.

"పోనీ, వింతగా పుట్టింది-విడ్డూరంగా పెరిగింది. దేనికి దేవరకు వేడుక చేసింది. అందుకు మెచ్చి, వరమిచ్చిన వేలుపు-గిరిపై నిలిపెనేమో।" అనినాడు శ్రీనాధుడు।

"నీ వన్నదే నిజమైతే...యీ జన్మకింతేగద।.లే. కదులు దక్షారామం పోదాం।-"

"ఎందుకూ-"

"నీవు యాత్రకు వచ్చిన విశేషన, నా కల అబద్ధమయేందుకు।."

"శివుడు తలచుకుంటే శ్రీనాధుడు. అపుతాడా।- నీకు కలలిచ్చినవాడు,- నాకు కదిలేందుకు ముగుదల యివ్వవద్దూ।- తత్పరుణ్ణై వానిని కొనియాడి కొలుచు కున్నందుకు, తన కనుచూపు మేరలో నిలువనీయ కుండా తరిమి కొట్టాడు, తానే యీ నీడ చూసినాడు. వాని దయ ఆ తీరు. నే నెలా రాగలనయ్యా?-"

"మామా।- కోయిల ఎల్లకాలం. ఒక్క కొమ్మమీదనే ఉంటుందా? యిక్కడ పుట్టిన మబ్బు యిక్కడే వర్షిస్తుందా?- కలలోనైనా నీకు శ్రీశైల శిఖర దర్శన భాగ్యం లభించింది- అది చాలదా?-..."

"నీవు రావా।-..."

"ఆమెను సాగనంపేందుకు యిద్ద రెందుకు?"

"శివశివ-"

"శివులిద్దరు కారు-ఒక్కడే-అద్దములెన్నో,-అన్ని ప్రతిబింబాలు-కాని,- ఆధారమొక్కటే- అంతటా అతడుకే! - అని మనకు తెలియనికాదుగా మామా!"

"నిజానికి- తానొక్కడే,- తనకు నిలయమొక్కటే కాని,- సీమ కొక్క తీరున,- మరో పేరున,- కొలువు దీరడం దేనికి,- చిత్తాన జేర్చిన వారెక్కడి కక్కడే తరించడానికి।-"

"చకోరం కంటికి ఒక్కొక్క వెన్నెల చిందు ఒక్కొక్క చంద్ర బింబం, మన తీరూ అంతే।-"

"నరులలో కొందరు చకోరాలు, కొందరు చంద్రకాంత శిలలు, అర్థమయిందిగా మామా।ఎగిరిపో।-."

అన్న మంత్రి మరి మాటాడ లేదు. ఎదుట నున్న స్వామికి మ్రొక్కి,-ఎదురు చెప్పిన కవిరాయని-మ్రొక్కినంత కసురు చూపున చూచి, కదలి పోయిన వాడుకాగా,-

అక్కడ,- ఆ దక్షారామంలో ఆ మరునాడు,- అన్న మంత్రి కల ఆరుదూరుగా నిజమై ఊరుకున్నదట- అదెలాగంటేను-

స్వామి సన్నిధిలో,- కూహూ, నాట్యము ఆరంభమైంది.

ఆ యింతకు ముందు చెప్ప మరచాను।

ఆ చిన్నదాని పేరు-కుహూ- ఆ పేరు ఎలా,-ఎలా వచ్చింది?

ఎవరూ పెట్టారు?-

స్వామివారి వనంలో-కోయిల-

కుహూ- అని వినిపించగానే,- యీ చిన్నది,-

వెనువెంటనే ఆవంకకు బదులు చూసేదట-

ఆ పేరే- పేరుకాగా,-

అలా నాట్యమాడే తరుణాన,- నిత్యకృత్యంగా, వచ్చే తుమ్మెదలు రావడం,- మ్రోయడం,- అది పరిపాటేకదా,- కాని, ఆనాడు,-అంతకు ముందెన్నడూ లేనిది,- ఆ బంభరాలన్నీ,- ముఖమంటపంలో ఆసీనులై ఉన్నవారిని కమ్ముకుని,- కన్నుమన్ను కాన నీయకుండా,- చికాకు చేయడంలో,- అక్కడే ఉన్నవారందరూ, తలకొక దిక్కుగా చెదిరి పోవడం

తటస్థించింది.

అందరూ,- అంటే,-అన్నమంత్రి తప్ప తరిమ్మా వారందరూను.

ఆయనకు, చీమకుట్టి నట్టన్నా లేదా?

లేదు,- తనధ్యాసే లేదు.

ఉన్నట్టుండి- కనులముందు, మబ్బు కమ్ముకున్నట్టనిపించింది. మరల చూపు ఆట్పేసరికి,- ఆమె కనిపించలేదు.

ఆయన గగ్గోలు పడలేదు.

సరేలే తండ్రి నీ చిద్విలాసమే-సాగనీ అనుకున్నాడు. వేకువ వరకూ అక్కడనే కూర్చున్నాడు.

అనుష్ఠానం తీర్చుకొని,- స్వామివారి కేళీవనం జేరుకునే సరికి-అక్కడ కనిపించిన దెవరు?- ఆ చిన్నది.

చేర రమ్మని సైగ చేసింది.

ఆసీనులు కమ్మని, కనులలో మనవి చేసింది, అన్నమంత్రి,-తనకు తోడుగా,- ఉంచుకునే ఆ గ్రంథాల వంక జూసింది. అవి ఏమిటి,- భీమఖండం- కాశీఖండం.- చదివి వినిపించమని తల ఊచింది. అన్నమంత్రి పారాయణ చేసినట్లు వినిపించినాడు.

విన్నది,- ఆ చిన్నది ఒక్కరితేనా?

ఊహుం- గ్రామానికి గ్రామం అక్కడే ఉండెనే.-

అలా చదివించుకున్నది.

విన్నది-

శంభో.- అన్నది.-

అది, మరింత విడ్డూరం కాదూ.-

అన్నాళ్ళకు పలుకు వచ్చిందా?-

వాడు అప్పటికి పలుక నిచ్చాడా?

ఏమోలే.- అది మన ఊహకు మారిన విషయం.

వినడం పూర్తికాగా,- యిక ఉన్నచోట ఉండలేదు.

కదిలింది.

అమ్మా అమ్మా అంటూ అందరూ ఆక్రోశించినారు. వెంట కదిలినారు. అన్నమంత్రి వారినందరినీ నిలువుజేసి,- తానొక్కడే,- ఆమెను, అనుసరించినాడు.

కేళీవనం,- విడిచి వచ్చినారు.

ఏడడుగులు వేశారు.

"రారా.-మల్లెల పూజల మక్కువల వాడు- మనసుపడి రమ్మని మరులంపినాడు.

సిగపూవా, రావేయనె- నగుమోమున చెరిసగమ్మ నాదేయనె, నీ సొగసుల నను గాసేయవె, జిగికెంపుల మోవి సుధలు జిలుకన్ రావే-

అని తుమ్మెదలు వార్తలందించినవి కదా.. ఆ అయ్య కెరిగించ వయ్యా శివానందు..."

అలా పలికిందే,- కూహూ,- ముందుకు సాగి పోతూండగా,- అన్నమంత్రి మనసు పరిపరి విధాల పోయింది,- కాని, కాలు కదల్ప లెకపోయినాడట- ఆమె కనుచూపు మీరి పోయేంత వరకూ అలాగే నిలుచు న్నాడట...

నిలుచున్నదెవరు?- అన్నమంత్రి కాదు- శివానందుడు. ఆక్షణం నుంచీ శివానందుడు.

అడుగు దానంతట అదే కదిలింది. కేళీవనం జేరుకున్నాడు. అక్కడే ఉండి పోయినాడు. ధన్యాత్ముడు కదా.-

అలా ఆచిన్నది. అక్కడ నుంచి కదలిందా?

తిరిగిన దేశంకాదు-వెంట ఎవరూలేరు.

ఒక్కగానొక్క ఆడకూతురు... పెళ్లి గడచి, ఊళ్లుగడచి,- ఎలా జేరుకున్నది శ్రీశైలం?-

ఎలాగేమిటి?- వాడే చేరుకున్నాడు.

అంతే కదు.-

సరే అంతదూరం వెళ్ళింది? ఆలయం లోనికి వెళ్ళింది. అక్కడ ఏం జరిగిందను కున్నారు?-

దైవదర్శనం జేసివస్తున్న ముమ్మిడి శాంతయ్య అనే ఒక చిన్నవాడు అడుగుబెడిసి, కొండల పెట్టున కూలబడటం సంభవించింది. కొండల పెట్టున- అంటే తేలిపోవడం లేదూ- పైగా ఆ పడ్డ పాటు సామాన్యమా?- ముందు చతికిలబడి,- వెంటనే సాగిలపడగా,- చూసే వారికి, ఎలా అనిపించిందంటే- యీ పెద్దమనిషి ఎదురొచ్చిన ఆడమనిషికి మొక్కుతున్నట్టూ తోచింది.

అదిసరే- మరొకరూ మరొకరూ అయితే అది చూసి,- ఎలా విరగబడి ఉండేవారో,- కాని,- పడ్డవాడు,- పెద్దశెట్టి- కుబేరుడి తమ్ముడు. ఎదుటి మనిషిని దేవుడల్లే చూసుకునేవాడు. అలాటి వాడు,- నిజంగానే,- పడ్డాడే అనుకుందాం- చూసి నవ్వవల్లనా?- అలా అని, నలుడురూ ముందుకు వచ్చి చే ఆసరా యిచ్చి లేవదీశారా?- అలాంటి స్థితిలో,ఆయన ఉండగా, తాము ముందుకు రావడం తగునో తగదో అనే అంచాయింపు ఉంటుంది కద!- కాగా,- అలాపడ్డవాడు,-, అలాగే ఒక్కనిమేషం ఉండి- అమ్మా. అనుకున్నాడు- యీ, చిన్నది,- అన్నా.- అన్నది పసిపిల్లవాడిని లేవనెత్తినట్లు లేవదీసింది.

అలావడటంలో,-కాలు కొంచెం మెలికపడినదేమో- అడుగు వేయలేక పోయినాడు."అయ్యా మల్లికార్జునా,-"అనిగంట మ్రోగినట్టు మ్రోగినాడు. అడుగు తిన్ననైనది.

"అమ్మా! చూడగా నాకన్న చిన్నదానవు. చూడకుండానే మ్రొక్కాను, వాడి దయ-

"అన్నా"- అన్నావు- వాడనిపించాడా అమ్మా?-

నాకు, తోడబుట్టిన వారు లేరు-

వాడు యివ్వలేదు.

సీమలో వారందరూ, మా తాత తండ్రుల కలిమిచూసి,- నన్ను- గౌరవిస్తారు కాని,- అన్నా- అని అన్నది నీవొక్కర్తెవే.- నాకు యిన్నాళ్ళకు తల్లీ తోడూ అంటూ అబ్బింది. సరేనమ్మ- నాచెల్లెలు పేరేమో-"

"చెల్లెలే"

"తల్లితోడూ-"

"దైవమే."

"ఆలనా పాలనా జేసేది."

"ఆలయంలో- వారే."

"అర్థం కాలేదమ్మా."

"నాకు అర్థం కాలేదన్నా.- వాడిని అడిగేందుకే వచ్చాను, నేను రావడమా?. రపించుకున్నారా?

అన్నా, దక్షారామంలో,- స్వామివారి కేళీవనానికి- కవనం వచ్చింది. వనానికి వసంతం వచ్చింది. ఆ వసంతంలో,- ఒక పువ్వుపూసింది, ఒక కాయ కాచింది ఒక తల్లి కడుపున.



తల్లి ఒడిలో బిడ్డను ఆలయంలో వాడు లాక్కున్నాడు- మూగను చేసి నాట్య మిచ్చాడు. సాగిపోవే అని పలుకిచ్చాడు. పొమ్మన్న తావుకు జేరుకున్నాను. రమ్మన్నదెందుకో.-"

"మరెందుకమ్మా.- మా కన్నుల వెన్నెల కాచేందుకు, యిప్పటికి తెలిసివచ్చినదమ్మా.- నీరాకతో శ్రీగిరి ఘుమ ఘుమ లాడుతూంది. ఆలయ భాగమంతా ఏకంగా మల్లికా నికుంజమైనది- యెంతటి దయా నీదయ మల్లికార్జునా.-"

యిలా వారు పలుకాడి బాసాడిన వారు కాగా,-

అనంతరం ఏమైనది?-

ఆలయంలోకి స్వామి దర్శనానికని వచ్చిన చిన్నది,- ముందుకు అడుగు వేయకుండా వెను దిరగంగా,- శాంతయ్య,- "అదేమమ్మా" అన్నాడు.

"వారు నన్ను యిక్కడ ఆగమన్నారు- నా ఎదుట పడేందుకు- వారికి బిడియమేమో- పోనీ- అన్నా,- యిదో, యీ చెంపను,- పది బారలిటు నడచి పది బారలటు నడచి,- నడచి నడచి,- వంచిన తల ఎత్తగనే ఎదుట మల్లెల వనమున్నది, అందులో,- మంచిగంధపు మ్రానున్నది. ఆ మ్రాను నీడను, నన్ను నిలువమన్నాడయ్యా-" అంటూ సాగిపోతున్నది.

"అన్నా వెన్నెల వేళకు,- యీ చెల్లెలిని చూడరావా.-" అని,- కనుచాటైంది.

అలాగే, - వెన్నెల ముసిరే వేళకు,- శాంతయ్య,-అడుగులో అడుగు వేసుకుంటూ మల్లెల వనం జేరుకున్నాడు.

వెన్నెల మరింత వెలుగులో ఉన్నది. అంతలో రవ్వంతమేర,- ఎర్రని చీకటి. అందులో ఆ చిన్నది- హిమనగ శృంగంవలెనున్నది.-

బాల నాగమే లామెకు సొమ్ములు,-

పైన మిణుగురులు,- వెలుగు పట్టినవి-

ఆ చెంపా ఈ చెంపా,- పడగలు విచ్చి కోడెత్రాచులు ఆ మూర్తికి వీవన సేవ జేస్తూన్నవి.

శాంతయ్యకా నెలవు కైలాసమనిపించినది-

అలాగే- తెలవారినది.-

శ్రీ శాంతయ్య భిక్షావృత్తియతీంద్రులు,-

తమ మూలభృత్యుడైన దేవయ శాంతయ కోసం కలయ జూసినారు.క అతడు కానరాలేదు.-

యతీంద్రులకు పుష్పోపహారము సమయర్పించడం వానివిధి. ఆ పూవులు తానైలెంకలకు ప్రసాదంగా పంచి యివ్వడం నిత్యకృత్యము; అతను లేనిదే ఆ వైభవం జరుగదు-

ఆనాడు,- ఆ వేళకు-రాలేదు.

తీరుబడిగా, వచ్చినవాడు- మనవులిచ్చుకోలేదు,- యతీంద్రులకు తామ సం-ఆగలేదు మృధువుగానే గద్దించినారు- అతడూ, వినయంతోనే బదులు పలికినాడు: ఏమని?

"యీ గిరిని పూచిన పూవు, దైవానికే గాని, దైవ స్వరూపులని మేము భావించే తమకైనా సమరింపంచడం అపచారమేమోనని భావన కలిగింది."

యిలా పలుకడం అపచారమని వారు భావించినారు. కాని, లోకజ్ఞులు కావడంతో- అదిన్నిగాకుండా శమదమాదులు కొంత మట్టుకైనా అలవడి ఉన్నవారు కావడంతోనూ వారు,- మందహాసము చేసి, మౌనము వహించినారు; కాని, శాంతయ్య ఆ మౌనాన్ని సహించలేదు.

"గిరిని వెలసిన వాడు, కింకరుల సేవలు యింతకాలము చేకొన్నవాడు,- మనకు కైవల్య మీయ దలచిన వాడు, తన మహిమ

జూపినాడు గురుస్వామి,"

"పూజకైపుట్టి,- పుణ్యాన పెరిగి,- నాట్యాన సేవించి, నవకమ్ముదేలి-..."

"సీమకాని సీమలో,- సుమ కోమలి పరిమళలించిన దాయెనయ్యా- పరిమళ మిచ్చిన దేవర, పరవమిచ్చి బంభర నాదాన మెచ్చి,- తన సేవలకై తానై తరలించుకు వచ్చినాడు-"

"కనులతో వెదకితే కానని వనములో,-
కల్యాణి కాపురమ్మాయెనయ్యా-
తన తెలిదళుకా తరుణి కొసంగి,-
తన సొమ్ములు నెమ్మెనికి దార్చి,-
తన పూజాద్రవ్యము నా ఘనుడేల నయా."

-యిలా శాంతయ్య పలుకంగా,- ఆ సన్నిధిలో ఉన్నవారికి ఎలా అర్ధమవుతుంది? శాంతయ్య చపలచిత్తుడాయెనేమో అనుకున్నారు. యతీంద్రులు మట్టుకు ఆకళింపుజేసుకుని,- "శాంతయ్యా! మా కనులకు ఆ పుణ్యము దాపురించేనా-- అనగా,- అయ్యా- మీకూ ఆ ప్రాప్తము వాడే అనుగ్రహించేనేమో-" అని. వెనుదిరిగి పోగా యతీంద్రులు తామొక్కరూ,వానిని అనుసరించి పోయిన వారెరి? ఎక్కడికి?

అక్కడికే,- కాని, దర్శనం లభించిందా?- లేదు- అల్లంత దూరాన ఉండగానే,- నాగు పాములు బుసలుకొట్టి,- తరిమి కొట్టినవి, ఎవరిని?- యతీంద్రులను. శాంతయ్య,- తన కులాన బుట్టిన పిరికితనాన్ని యతీంద్రుల వెంట సాగనంపినవాడు కావడంచేత,- జంకూ గొంకూ లేకపోయింది. యతీంద్రులు,- ఏక బిగివిని వెనుజూడకుండా తమ ధర్మాసన స్థలి జేరుకున్నారు. శాంతయ్య మరో ఝాముకు తిరిగి సన్నిధికి వచ్చిన వాడైనాడు. అప్పటికి యతీంద్రులు తెప్పరిల్లినారు. మరల ఎప్పటి తీరైనారు.

అక్కడి కథ- అది:-

యిక్కడ రాణ్మహేంద్ర వరములో- అన్న మంత్రి వర్తమానం తెలిసింది. శ్రీనాధునికీ తెలిసింది- అతడు స్వామి వంకజూసి,- ఆలయం విడిచి వచ్చినాడు ఆకసం వంక జూసినాడు,-

స్వామి ఆలయంపైన మబ్బు కట్టింది.

కట్టిన మబ్బు, గాలి తరుము తున్నట్లు సాగిపోయింది.

శ్రీనాథుడూ కదలినాడు. దక్షారామం జేరుకున్నాడు-

శివానందుడు, కవిరాజును చూసి పకపకలాడినాడు-

కుహూ పలికిన పలుకులు వినిపించినాడు- పైగా అన్నాడు కదా- "మామా:- యిక నేనిక్కడ- నీ వక్కడ! వనంగాని నవంలో, ఘనంగా మంచి గంధపు పరిమళం- శ్రీ గిరి పురమై, కాపురమైన వానికి,- ఆ వందన చర్చ నీవు లేనిదీ జరుగదట.,-పోయేవా?- నీ కవనం, ఏ కాలానికి మా పరమై,- తెలుగు తనానికి వరమై నిలవాలని.-"

శివానందుడి తపస్సు.
"నీ కవితే- నాకైవల్యం-
యిక నీవూ తరించేవులే-

తరలిపో:-" అంటూ కౌగలించుకున్నాడు, శ్రీనాధుడు శివానందునికి,- సాష్టాంగ ప్రణామముజేసి:- కదలి పోయినాడు.

శ్రీశైలంలో, యతీంద్రుల సన్నిధిలో ధర్మబోధ ప్రారంభమైనది, వారు- యీశాన సంహితలోని సుకుమారుని కధను వివరించినారు. వినిన వారిలో శ్రీనాధుడూ ఉన్నాడు, ఏ మా కథ-

సుకుమారుడు- వేదశాస్త్ర సంపన్నుడు.

దానికి తోడు సంపన్నుడు-

తలిదండ్రుల కొక్కడే బిడ్డ- వరప్రసాది, మాంచి రూపసి. అలాటి చిన్నవాడు యౌవనోదయంతో వెర్రి మరులెత్తి,- సీమనున్న కన్యలను నిలవనీయలేదు. ఏలేవాడు యీ ఆతతాయి తనాన్ని మన్నించుతాడా,- బ్రాహ్మణుడు కావడంతో తల దీయించకుండా ఆ సీమ నుంచి తగిలేయించాడు. యిక అక్కడితో వానిగతి మరో అధోగతి. చాండాలికి ప్రియుడైనాడు,- కన్న కూతుళ్ళతో కాపురము చేసినాడు,- చివరకు దిక్కుమాలి అంతరించినాడు; వాని కోసం యమ దూతలతో శివ దూతలు హెూరా హెూరీ పోరాడి- జయించి నారు; సుకుమారునికి శివసాయుజ్యం లభించింది.

ఎందుచేత?-

ఒక శివరాత్రినాడు,- తినుటకు ఏదీ దొరకకపోవడంతో వానికి ఉపవాసం. శివనామం చెవిని బడ్డది. అదీ వాని సుకృతం,-

ఎంతటి పాపాత్ముడైనా తరించేందుకు అవి చాలును:-

యిదీ సారాంశం.

శ్రీనాధుడనలేదు- అనకపోగా,- పైగా, సంశయాత్ముడైనాడు.

చిత్తశుద్ధిగా చేసిన పాపం- శివనామం తుడిచివేస్తుందా? పుణ్యాన బోయేందుకు, పాపుల కథలు వినవలెనా?

యిలా అని మనసులో అనుకోలేదు- యతీంద్రులకు విన్నవించినాడు, వారనినారు కదా- "శ్రీనాధకవీ!- అందరూ నీవంటి వేత్తలుండరు. యీ ప్రసంగము నీకోసము కాదులే,- వీరికోసము, వీరిని బోలిన వారు వేలాది ఉన్నారు. అందరూ తరించవలెగద. అది,- జగదీశ్వరుని అభిమతము కద:- యీ కథను కావ్యముగా రచించమని,- నీకు ఆదేశించమని ఆజ్ఞ అయినది-,."

విన్నవారు అందుకు హర్షించినారు.

శ్రీనాధుడనినాడు కదా "స్వామి, నన్నెన్నడూ కానిపని చెయమని శివుడు ఆదేశించలేదు. ఆజ్ఞ సేయలేదు- నాకవనం నాకడ లేదు. వానికైవసమై నది-

కావ్యము రచించిన వాడే రచించ వలెగాని,- యిక నాతరమా?-

అయినా,- తరించేందుకు,- కావ్యాలాప మవసరమా! శివసహరణ చాలదా! అందుకు అనుజ్ఞ యివ్వండి!- "

యతీంద్రులు అన్నారు కదా-
"యిది, శివాపరాధం"

"నేను అపరాధినే,- కనుకనే తరించ వలెననే తపనలో ఉన్నాను, నాకు యీ పుట్టు విచ్చినవాడు,- నాచేత కవన మల్లించినాడే కాని పాపకర్మని చేయలేదు. పాపులను వర్ణించేందుకు పలుకీయలేదు. అందుకు తామే సమర్ధులని తోచుచున్నది"

యీ మాటలు విని- అందరూ ప్రమాన్పడి నారు. ఒక్క శాంతయ్య మాత్రం. అతరుణానికి.. ఎక్కడనుండో పరుగున వచ్చి,- యతీంద్రులనూ, మరెవ్వరినీ గమనించకుండా, శ్రీనాథునికే మ్రొక్కి- మ్రొక్కిన చేతులతోనే కౌగిలించుకొని,

"కవిరాయా, నీ కవనం వనమైనది.
వనానికొచ్చిన చిరునవ్వే వనమాలైనది.
కదలి వచ్చిన ఘనసార కళిక
సామేని వానికి ఆరతయ్యేను- జనకా రమ్మన్నది."

అనడం ఏమిటి, శాంతయ్య వెంట శ్రీనాథుడు కదలడమేమిటి-

కానరాని వనంలో ఘనసార కళిక.

కనువిప్పి చూసింది-కలకల లాడింది-

జనకా అన్నది,- చేయెత్తి మ్రొక్కింది-

శాంతయ్య,-తనలో తాను లేడు-

నాగములు, కంకణ బంధమువిచ్చి బరాబరులుగా, బుసలు కొట్టినవి. శ్రీనాథుని వాణి శంభో!' అని మార్మోగింది- ఘనసార కళిక ప్రజ్వలించింది.

స్వామివారిఆలయంలో,వేయి మెరుపులు మెరసినట్లు, ముమ్మారు తళుకు క్రమ్మినది.

యతీంద్రుల మనసు మహాదేవా! అన్నది.

ఏడీ శ్రీనాథదు!

తన కవనాన. లేదా!

(1963 ఏప్రిల్ జ్యోతి నుంచి)

## అమెరికాలో మన నవ్వులు!! జోకులు!!

1\. (ప్రియుడు: (సంతోషంగా) ఈరాత్రి మనం ఎంతో హాయిగా కాలం గడుపుదాం!
(ప్రియురాలు: ఎలా??
(ప్రియుడు: ఒక మంచి సినిమాకు మూడు టిక్కెట్లు కొన్నాను
(ప్రియురాలు: (ఆశ్చర్యంగా) మూడు ఎందుకు???
(ప్రియుడు: ఆ! ఏముంది? మీ అమ్మ, నాన్న, తమ్ముడి కోసం!!!

* * * *

2\. ఒక మతిమరపు విశాఖపట్నం నుంచి విజయవాడ ప్రయాణం చేస్తున్నాడు. రైలులో తన వద్దనున్న రేడియో వింటున్నాడు. "ఆకాశవాణి, విశాఖపట్నం కేంద్రం. మీరు కోరిన పాటలు..." (యిలా రేడియో తో కాలక్షేపం చేస్తున్నాడు)..... విజయవాడ స్టేషను వచ్చింది. కానీ తన రేడియోలో యింకా - "ఆకాశవాణి! ఇది విశాఖపట్నం కేంద్రం... అని వినడంలో ఆ మతిమరపుకు తన రేడియో మీద కోపం వచ్చి దాన్ని ప్లాటుఫారం మీద విసిరేసి వెళ్ళిపోయాడు...

3\. మాపూరిలో చాలా పాతకాలం సినిమా హాలు వుంది. అందులో సినిమా చూడడానికి పట్నం నుంచి వచ్చిన ఒక పెద్దమనిషి:
"ఏమండీ యిది AC హాలా?" అని అడిగాడు. అందుకువెంటనే ఎవరో:
"కాదు నాయనా!! యిది BC హాలు"!!! అన్నాడు.

4\. పెద్ద సభలో మినిష్టరుగారు అది చేస్తా, ఇది చేస్తానని వాగ్దానాలు చేస్తున్నారు. ఆయన మాట్లాడే మైకు మీద ఒక చిన్న A.I.R అన్న బోర్డు చూసి, ఒక పెద్దమనిషి, ప్రక్కనున్నతనితో "AIR" అంటే ఏమిటండీ!!!" అని అడిగాడు. వెంటనే ఆయన: "ఆc!! ఏముంది?? మినిష్టగారి వాగ్దానాలు అన్నీ AIR (గాలి)లో కలసి పోతాయని ???!!

- చలపతి మానికొండ, FLUSHING, N.Y.

ఏమెరికా కార్టూను



# వేదములు:

రచన: కూనపులి వెంకట చలపతి శర్మ*
FLUSHING, NY

చరిత్ర కందని కాలంలో దివ్యజ్ఞాన సంపన్నులైన మహర్షుల చేత దర్శింపబడి, లోకానికి ఆవిష్కరింపబడ్డ విజ్ఞాన సంపదయే వేదములు. ఆ విజ్ఞానం తరగని సంపద. మానవజాతి మనుగడకు మూలస్తంభాలైన, సత్యం, ధర్మం, సంస్కృతి - ఇవి యివి యనవేల - సమస్త శుభములు పొందేందుకు వలయు సాధనాలన్నీ వేదాల్లో యిమిడి వున్నాయి.

వేదం అంటే కేవలం వివాహాది కార్యక్రమాల్లో చదివే మంత్రాలే అనే అభిప్రాయం వుంది. కొన్ని వేదమంత్రాలు, ఆయా కార్యక్రమాల్లో వినియోగింపబడుతున్నాయి కనుక అట్టి అభిప్రాయం నిజమే అయినా - అసలు వేదమంటే, తిరుగులేని సత్యాలను ఆవిష్కరించి సకల జీవరాశికి, యోగక్షేమాలను కలిగించి, సమాజానికి సుఖశాంతులను కలిగించే ఉత్తమగ్రంథ సముదాయం.

వేదాలు అనంతాలు. కానీ, కలియుగంలో మానవుల బలహీనతను దృష్టిలో పెట్టుకుని, వేదవ్యాసుడు ప్రస్తుత సమాజానికి కావలసిన, అవసరమైన ప్రక్రియలు గల భాగాలను నాలుగుగా విభజించి వాటిని, ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము అనే పేర్లతో మనకు అందించాడు.

ఈ వేదాలు సంహితలనీ, బ్రాహ్మణాలనీ, ఆరణ్యాలనీ విభజింపబడి వున్నాయి. యజ్ఞ యాగాదుల్లోను, వివాహాది వివిధ సంస్కారములలో వినియోగింపబడే మంత్రాలు, భాగాలు సంహితల్లో వివరింపబడి వున్నాయి. ఏయే మంత్రాలను ఏయే కార్యక్రమాల్లో వినియోగించాలో, ఎలా వినియోగించాలో, వివరించే వ్యాఖ్యానాలు, వివరణలు బ్రాహ్మణ భాగాలలో వున్నాయి. ఇక ఆరణ్యకాలు రెండు భాగాలు: వానప్రస్థాశ్రమంలో మానవులు ఏకాంతంగా అధ్యయనం చేసే భాగం మొదటిది. ఇందులో కర్మకాండ యొక్క చరమస్థితి కేవలం ఉపాసనారూపంగా ఆచరింపబడుతుంది. రెండవ భాగంలో ఆత్మతత్త్వం, అనగా జ్ఞానకాండ ఉపనిషత్తుల రూపంలో వివరింపబడుతుంది.

లోకంలో ప్రతి వ్యక్తి తన యిష్టాన్ని పొందడానికి, యిష్టం లేనిదాన్ని పోగొట్టుకోవడానికి ప్రయత్నం చేస్తూవుంటాడు. ప్రతి జీవికీ, లౌకిక జీవితం, ఆధ్యాత్మిక జీవితం, రెండు వుంటాయి. లౌకిక జీవితంలో జీవనం శాంతియుతంగా గడవాలంటే, ధనం కావాలి. అర్థాన్ని పొందాలంటే, కొన్ని పనులను చేయాలి. ఆ పనులే ధర్మాలుగా పేర్కొనబడ్డాయి. ధర్మాచరణంతో అంటే, యితరులకు కష్టం కలిగించకుండా, సక్రమమైన మార్గంలో, ధనం సంపాదించి, అట్టి ధనంతో కోరికలు తీర్చుకొనడం ద్వారా, లౌకిక జీవితం సుఖమయమవుతుంది. ఇక ఆధ్యాత్మిక జీవితంలో, యీ ధర్మ, అర్థ, కామాలు లేవు. కేవలం మోక్షమే పరమార్థం. లౌకిక జీవితంలో, ధర్మ, అర్థ, కామాలు మూడు, ఆధ్యాత్మిక జీవితంలో మోక్షం ఒకటి, కలిపి, మొత్తం నాలుగింటిని పురుషార్థాలని వ్యవహరిస్తారు. ఈ నాలుగింటినీ ఎలా సాధించాలో, వాటికి మార్గాలేమిటో, వేదాలు మనకు ఉపదేశిస్తాయి.

ధర్మాచరణమంటే కర్మకాండ. సుఖాలు అనేకరకాలు - ఎవరికి యేం సుఖం కావాలంటే దానికి తగ్గ క్రియ - అంటే ధర్మాచరణ - కర్మకాండ రూపంలో చేయటానికి తగ్గట్లుగా చెప్పేవే సంహితలు, బ్రాహ్మణాలు.

సంహిత, బ్రాహ్మణ భాగాల్లో చెప్పినట్లుగా, ధర్మాచరణ చేసి, తద్వారా ధనాన్ని, సుఖాన్ని పొందిన తరువాత, ఉపనిషత్తుల్లో చెప్పిన ఆధ్యాత్మిక జీవిత లక్ష్యమైన మోక్షాన్ని బ్రహ్మజ్ఞానరూపంలో పొందటానికి ముందు, లౌకిక జీవితాన్ని మానసిక రంగంలో ఒకసారి సింహావలోకనం చేసి, పరిత్యజించే మానసిక సాధనమే ఆరణ్యకాల్లోని మొదటి భాగం. దీనినే ఉపాసన లేక భక్తి మార్గంగా నిర్వచించవచ్చు.

మానసికంగా లౌకిక జీవితం పరిత్యజించిన తరువాత, మోక్షసాధనకు మార్గమైన జ్ఞానబోధ చేసేవే ఉపనిషత్తులు.

అట్టి ఉపనిషత్తులను అధ్యయనం చేసి జ్ఞానం పొంది, మోక్షం పొందటం ద్వారా నాలుగు పురుషార్థాలు సిద్ధింపబడి మానవజీవితం సార్థకమవుతుంది. వేదాల్లోని సంహిత, బ్రాహ్మణ, ఆరణ్యక భాగాలు, క్రమంగా కర్మకాండ, ఉపాసన లేక భక్తి కాండ, జ్ఞానకాండ లేక వైరాగ్యం ద్వారా, మానవజీవిత పరిపూర్తికి, అడుగడుగునా, సహకరించి, సమాజానికి ఎనలేని సహాయం చేసే సాధనాలు కూడా వేదాలే.

వేదాలు శబ్దప్రధానాలు. శబ్దానికి అపరిమితమైన శక్తి వున్నది. వేదశబ్దాలకు స్వరము ప్రధానము (సంగీతంలోని స్వరాలకువలె - సంగీతస్వరాలకు మూలము వేదమే). అక్షరములు మారకపోయినా, స్వరం మారినట్లయితే, ఒకే శబ్దము వేరువేరు అర్థాలలో వ్యక్తీకరింపబడుతుంది. ఒకప్పుడు అనర్థాలు కూడా సంభవింపవచ్చు. కనుక ఎంతో జాగ్రత్తగా, స్వర, శబ్ద, ఉచ్ఛారణలు స్పష్టంగా పాటిస్తూ వేదాధ్యయనం చేయటం వల్ల, ఎంతో ఉపయోగం కలదు. వేదాలలో చెప్పిన క్రియలు ఆచరించేటప్పుడు, వేదాలు ఉచ్ఛరించడం జరుగుతుంది. ఆయా మంత్రాలకు అర్థం తెలియకపోయినా, క్రియలకు సంబంధించిన మంత్రాలు కేవలం చదివినా, ఫలితం కలుగుతుంది. ఈ విషయాన్ని స్పష్టంగా వివరిస్తూ, వేదాలలోనే ఉదాహరణలున్నాయి. అంతగాక, వేదాధ్యయనం చెయ్యటం చేతకాకపోయినా, వేదాన్ని చదువుతున్నప్పుడు విన్నా కూడా పై ఫలితాలు కలుగుతాయి. అందుచేతనే దేవాలయాల్లో, ప్రతినిత్యమూ, వేదాధ్యయనం చేయించే ఆచారం పురాతనంగా వస్తున్నది.

ఇంతటి పవిత్రము, ఉపయోగకరమూ అయిన వేదాలు, యీనాడు మరుగున పడిపోతున్నాయి. వేదాధ్యయనానికి, అందులోని విజ్ఞానరాశిని సమాజానికి అందివ్వడానికీ తగిన కృషి జరుగుతే, విశ్వమానవ కళ్యాణం జరిగినట్లే. అట్టి తరుణం ఆసన్నమవుతుందని ఆశిద్దాం - "వేదో రక్షతి రక్షితః ; ధర్మో రక్షతి రక్షితః" ———

* శ్రీ శర్మగారు న్యూయార్కు హిందూదేవాలయములో ముఖ్యపూజారులుగా వుంటున్నారు. శ్రీ కంభంపాటి శాస్త్రిగారు అడిగిన వెంటనే ఈ వ్యాసమును వ్రాసియిస్తూ మున్ముందు ఇంకా ఎన్నో వేదాధ్యయన విధానాలను కూడా వ్రాసియిస్తామన్నారు. వారికి తె.క.స. కృతజ్ఞతలను తెలుపుతున్నది ——— సం॥

# "తెలుగు కళా సమితి దీపావళి విందు - వినోదాలు" - సమీక్ష

అక్టోబరు 20న జరిగిన దీపావళి కార్యక్రమమునకు మీరువచ్చి వుంటే నేను వ్రాస్తున్నది మీకు పాతవిషయం. అయినాసరే, చదవండి. ఏ విధంగానైనా కార్యక్రమం ఏర్పాట్లు, కొన్ని కష్టాలు మీకూ తెలుస్తాయి.

"మాకు యీ శనివారం అతిథులు వస్తున్నారు, నేను చేస్తానన్న కూర చెయ్యలేనండీ!" — ఇలాగ అయిదు మంది ఫోను చేసే సరికి భారతికి భయం పట్టుకుంది. ఇక్కడి జీవితంలో చివరి క్షణంలో యిల్లాంటి యిబ్బందులు కొంతమందికి రావడం సహజం అనుకుని, భారతి మరికొంతమందిని సహాయం కోసం కోరింది. తెలుగు కళా సమితి వారి దీపావళి విందుకు 500 దాకా రావచ్చని అంచనా వేశారు. ఇంతమందికి వంటలు ఎలా చేయడం, ఏమేమి చేయడం — చేసిన వంటకాలు సరిపోకపోతే ..... ఇలాంటి భయాలు ఎన్నో — అనుభవం వున్న ప్రభ రఘునాథ్, విజయ చలికొండ గార్లతో చర్చించి, ఏవేవి, ఎన్నెన్ని చేయాలో నిర్ణయించుకుని భారతి అందరికీ వార్త పంపించింది. వంటకి అంగీకరించినవాళ్ళు ఉత్సాహంగా అన్నీ ఎక్కువ చెయ్యడానికి సిద్ధపడ్డారు.

మొత్తం యిరవైఅయిదుమంది (25) పంచాయకూర, బంగాళాదుంపల కూర, ముక్కల పులుసు, పెరుగుపచ్చడి, బిర్యానీ, అన్నం, పెరుగు, వడలు, కందిపొడి, ఊరగాయలు చేశారు దీపావళి విందు భోజనానికి. అన్ని పదార్థాల రంగు, రుచి, సువాసనలతో బ్రహ్మాండంగా ఉన్నాయని ఊరంతా చెప్పుకున్నారు. వండిన వారంతా అనుకున్న ప్రకారంగా సమయానికి వచ్చి, వడ్డనకు సిద్ధం అయ్యారు. సనాతన నారీధర్మం ప్రకారం అందరికీ వడ్డించి, చివరికి కొద్దిగా మిగిలిన పదార్థాలతో, అన్నం లేకపోవడం వల్ల, వేడిగా మళ్ళీ అన్నం వండుకుని తమ భోజనం ముగించారు. ఈ వడ్డనలలో కొంతమంది పిల్లలు (ఒక అబ్బాయి కూడా!) కూడాపాల్గొన్నారు.

SORRY FOLKS! భోజనం ముగించేకాలం ఏడు గంటలకు వచ్చిన తరువాత వచ్చిన కొద్దిమందికి అన్ని పదార్థాలు మిగులలేదట! (అందుకనే భోజనానికి ముందు రమ్మన్నారు పెద్దలు!)

వంటలు- వడ్డనలు చేసిన వారందరికీ తెలుగు కళా సమితి తరఫున నా ధన్యవాదాలు: వీరి పేర్లు: ——

| | |
|---|---|
| అనంతలక్ష్మి మేక | మాధవి పోలేపల్లి |
| అనసూయా రామచంద్రన్ | మాధవి వేమూరి |
| అవంతి పసుపులేటి | రమణి మునగాల |
| ఇందిర కట్టోజు | రమణి యర్రగుంట్ల |
| ఇందిర కొల్లి | రాజేశ్వరి బొడ్డపాటి |
| కృష్ణ దయానిధి | రేవతి ఉన్నవ |
| గౌరి మానికొండ | లక్ష్మి బండారు |
| చంద్రిక కుమార్ | లక్ష్మి కర్రా |
| జ్యోతి రావు | విజయ చలికొండ |
| పద్మ గుత్తికొండ | విజయ బాలు |
| పూర్ణ ఉపాధ్యాయుల | విజయలక్ష్మి సలాది |
| ప్రభ మరువాడ | శారద ఈశ్వర |
| ప్రభ రఘునాథ్ | సావిత్రి జొన్నాడ |
| భారతీ భావరాజు | |

సహాయంచేసిన (భావి) అమెరికా/భారత పౌరులు (మన పిల్లలు): అమోఘ్ కౌల్, ఉష రఘునాథ్, రజని మేక, లక్ష్మి రావు, వసుధ భావరాజు, సుజన మేక.

భోజనం చేస్తూ అందరూ మేము ఏర్పాటు చేసిన తెలుగు చరిత్ర - సంస్కృతి ప్రదర్శన చూసి ఆనందించారు. (దీని వివరాలు మరోచోట)

తరువాత కార్యక్రమం 'శంకరాభరణం' సోమయాజులు గారి తొలి పలుకులతో ప్రారంభం అయింది. మన చిన్నతనంలో తెలుగు సినిమాలలో నటించిన పద్మనాభంగారు మాట్లాడి మళ్ళీ అందరినీ నవ్వించారు. శంకరాభరణం, శుభలేఖ చిత్రాలలో నటించిన నటి తులసి "ముద్దుగారే యశోద - ముంగిట ముత్యము వీడు" అన్న అన్నమాచార్య కీర్తనకి నాట్యం చేసింది. తరువాత అందరూ - అంటే ఈ ముగ్గురూ - గొల్లపూడి మారుతీ రావు, ఆయన కుమారుడు సుబ్బారావులతో కలిసి "మనిషి గోతిలో పడ్డాడు" అనే నాటిక వేశారు. నాటిక రచయిత గొల్లపూడి మారుతీరావు గారే.

నాటిక తరువాత మన ముఖ్య అతిథి - ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామాత్యులు, గౌరవనీయులు డి. కే. సమర సింహారెడ్డి గారు మాట్లాడారు (వారి కూతురు, అల్లుడు మన సంఘ సభ్యులు)

చివరి కార్యక్రమం మరో ఏకాంకిక "— దొంగ గారు వస్తున్నారు. స్వాగతం చెప్పండి" — గొల్లపూడి మారుతీరావు గారి రచనే. అందరూ కలిసి వేశారు. ఇది తెలుగులో హాస్య నాటిక అనడం కన్నా ఇంగ్లీషులో HILARIOUS అంటే చదువుకున్న మీలాంటి వాళ్ళకు బాగా అర్థం అవుతుంది.

ఈ ఏకాంకిక తరువాత సోమయాజులుగారూ, తులసి కలిసి శంకరాభరణంలోని ఒక అంకం నటించారు. తరువాత ఈ కార్యక్రమం MC గా వ్యవహరించిన మహేష్ సలాది కార్యక్రమంలో పాల్గొన్న సినీనటీ, నటులను పరిచయం చేయడం, శ్రీ సమరసింహారెడ్డి గారు వారికి తె.క.స. MEMENTOS యివ్వడంతో కార్యక్రమం ముగిసింది.

వచ్చిన తె.క.స. సభ్యులు, వారి బంధు మిత్రులు అందరూ చివరిదాకా ఉండి, కార్యక్రమాన్ని ఆదరించినందుకు, అభినందించినందుకు మా ధన్యవాదాలు. ఇటువంటి ప్రోత్సాహం మీనుండి యికముందు కూడా వస్తుందని ఆశిస్తూ —— మూర్తి భావరాజు - అధ్యక్షులు.

## TFAS ROLE IN THE TOUR OF GOLLAPUDI MARUTHI RAO & PARTY

This is to clarify TFAS role to the members. Mr. Ajit Temburni of New York, our life member, is sponsoring the tour will all financial responsibility. He requested our assistance in arranging the tour. Dr. K.V. Rao, Secretary of TFAS, took the personal responsibility to make contacts to arrange the tour. He used his best judgement in contacting the potential sponsors in U.S. We are sorry if some associations, particularly in cities with multiple associations, did not get the opportunity to arrange the program.

- Murthy P. Bhavaraju
President - TFAS

# ఊర్ధ్వమూలమధశ్శాఖః

పి.వి.జి

నేనొక చెట్టుని
నన్ను నేనే పెల్లగించుకొని
ఖండాంతరవాసినైతిని

మొలకెత్తి తలఎత్తి
చిగురించి పుష్పించుటకై
సారమిచ్చిన భారతమిక
పరభూమి నాకనవరతం

శాఖోపశాఖలుగ చీలి
ఊడలూరి నేలబారి
నామానుకు సమానమై
నన్నిచ్చట నిలబెట్టిన
నావాళ్ళకు నేనుపంధిని

కొత్తనేల వెదజల్లిన
విత్తనాల ఎదనెదిగిన
కొత్తకొత్త పూతలన్ని
హత్తుకొంటె నాగుండెల
లోకమంత మెచ్చుకున్న
నా సంస్కృతికిది మెరుగు
బంగారపు పూతమెరుగు

నిజశాఖారసరుచులు
నిత్యజీవితస్రవంతులు
నిత్యనైమిత్తిక కర్మలు
ఫలపత్రసహస్రఛాయలు
మనఃపూర్వక కృతజతలు
తల్లకిందులయిన నాకు
ఊర్ధ్వమూలమధశ్శాఖః

## ప్రతిబింబాలు

నల్లటి అద్దంలో నన్ను చూసుకోవడం
అలవాటైన నేను
తెల్లటి అద్దంలోకి సూటిగా చూడలేక
గది చీకటి చేస్తున్నప్పుడు
గాజు కిటికీ లోంచి అలవోకగా
గమనిస్తున్న ఆకారం
ఫకాలున నవ్వింది.

— కల్పన చామర్తి
CLIFTON, NJ

# తెలుగు చరిత్ర - సంస్కృతి ప్రదర్శన - AN EXHIBIT ON TELUGUS

— SYNOPSIS BY MURTY BHAVARAJU. 

కొద్ది నెలల నుంచీ దీపావళికి ఏదైనా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయాలని అనుకున్నాం. నలుగురు కలుసుకుంటే మన దేశంలో బాగులేని పరిస్థితులనే చెప్పుకుని చింతిస్తాం కానీ, మన ఘనత గురించి అనుకోవడం జరుగదు. గర్వించదగ్గ చరిత్ర-సంస్కృతి మనకున్నాయి. ఒక ప్రదర్శన ద్వారా ఈ విషయాలు అందరికీ తెలియపరచడం ముఖ్యం అని నిర్ణయించి వెంటనే తె.క.స. ట్రస్టీలు అంగీకరించారు. ఒక నెల మాత్రమే వుంది మనకు ఇది ఏర్పాటు చేయడానికి —

ఎన్నో సంవత్సరాల నుంచీ చదువు, ఉద్యోగంలో సతమతమవుతూ చరిత్ర-సంస్కృతి లాంటి విషయాలలో నేను శ్రద్ధ చూపలేదు - ఇది సిగ్గుపడవలసిన విషయమే. తెలుగు చరిత్ర, కవులు - వారి రచనలు, ఆంధ్ర ప్రదేశ్ లోని జిల్లాలు, ఊళ్ళు, గుళ్ళు, పంటలు, పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు - ఇలాంటి విషయాల గురించి చదవడం మొదలు పెట్టాను. వీటి గురించి ఏ విధంగా ప్రదర్శించాలా అని కొంత మంది మిత్రులతో ఆలోచించాను. రఘునాథ్ మద్రాసులో ఉండే రమణయ్య రాజా గారికి FAX పంపారు మన ప్రదర్శనకు కావలసిన సమాచారం, చిత్రాలు సేకరించమని.

ఇండియా నుండి మనకు కావలసినవి వస్తాయో లేదోనని సంశయంలో మా ఏర్పాట్లు మేము మొదలుపెట్టాము. ఒకరోజు భారతి, ఇందిర-మురళీ కొల్లి, కృష్ణ-రామనాథం వేమూరి గార్లు, త్రివేణి - లలిత ఆరుద్ర, నేను కలుసుకుని, రఘునాథ్ ఇచ్చిన పుస్తకాలు తిరగేసి చేయవలసినవి నిర్ణయించుకున్నాం. ఇందిర - తెలుగు చీరలు, చేతిపని వస్తువులు; లలిత - కవులు, వారి రచనలు; వేణుగోపాల్ శర్మ, కృష్ణ రామనాథం గారి సాయంతో - తెలుగు చరిత్ర; భారతి - POSTERS అంటించడం; నేను తెలుగులో అన్నీ అందరూ చదవగలిగేలా వ్రాయడం - ఈ పనులన్నీ దీపావళి కార్యక్రమంకు ఒకరోజు ముందుగా పూర్తయ్యాయి.

అదే రోజు మదరాసు నుంచి గొల్లపూడి పార్శిల్లో మన ప్రదర్శనకు కావలసిన సమాచారం, ఫోటోలు వచ్చాయి. ఆరాత్రి శివరాత్రి అనుకుని పని చేసి, ఇవన్నీ POSTERS మీద పెట్టి మరునాటి ప్రదర్శనకు తయారు చేశాం. ఇండియా నుంచి వచ్చిన వస్తువుల కథ ఇది: రఘునాథ్ కోరిక ప్రకారం రమణయ్య రాజా గారు హైదరాబాదు తెలుగు విశ్వవిద్యాలయంలో పని చేసే శ్రీ యార్లగడ్డ ఆంజనేయులు గారిని కోరారు. ఆయన, ఆచార్య నారాయణరెడ్డి గారి ప్రోత్సాహంతో మన సమితి మీద గౌరవంతో చాలా శ్రమ తీసుకుని ప్రదర్శనకు కావలసిన వస్తువులు సేకరించారు. హైదరాబాదులో జరిగిన బంద్ గొడవలు అడ్డువచ్చినా పని వదలక మనకు కావలసిన తెలుగు చరిత్ర-సంస్కృతి, కవుల సమాచారం, చిత్రాలు, కొన్ని పుస్తకాలు, TOURIST POSTERS, PHOTOS పంపారు. వారు పంపినవన్నీ ప్రదర్శనలో పెట్టడానికి కాలం సరిపోలేదు. శ్రీ రమణయ్య రాజా గారికి, శ్రీ ఆంజనేయులు గారికి, సి. నారాయణరెడ్డి గారికి మన సమితి తరపున కృతజ్ఞతలు చెబుతున్నాను.

ప్రదర్శనలో పెట్టినవి ఇక్కడ ఇస్తున్నాను. ఇవన్నీ అప్పుడప్పుడు తెలుగు జ్యోతిలో వివరంగా వ్రాయమని చాలామంది సభ్యులు కోరారు. వచ్చే సంచికలలో ఒక్కొక్క విషయం గురించి (చరిత్ర, కవులు, పేరుగడించిన ఆంధ్రులు, ఆంధ్రప్రదేశ్ వివరాలు...) వ్రాస్తాము. ఈ ప్రదర్శన చూడలేకపోయిన వారికి మరో అవకాశం కలిగిస్తాను.

- ఆంధ్రప్రదేశ్ MAP, 23 జిల్లాలు, ముఖ్య పట్టణాలు, గుళ్ళు, విశ్వవిద్యాలయాలు, పంటలు, ఖనిజాలు, భారీ పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు.
- తెలుగు చరిత్ర - ముఖ్య సంఘటనలు, పరిపాలకులు, 800 BC నుంచి.
- కవులు, కవయిత్రులు, వారు రచించిన గ్రంథాలు, కొన్ని ముఖ్యమైన పద్యాలు (11 నుంచి 19 శతాబ్దం వరకు)
- ముప్పై రకాల తెలుగు చేనేత చీరలు, చందనం, కొండపల్లి, ఏటికొప్పాక, నక్కపల్లి, నిర్మల్ బొమ్మలు, బిద్రీ, కంచు వస్తువులు, అద్దకాలు, అద్దాలు అతికిన వస్త్రాలు మొదలగునవి.
- ప్రసిద్ధి పొందిన 24 మంది తెలుగువారి చిత్రాలు - వారిని గురించిన మాటలు
- సాహిత్య చరిత్రలోని ఘట్టాలు
- ప్రసిద్ధ తెలుగు చిత్రకారుల చిత్రాలు (REPRINTS).

# MADRAS PALACE

## RESTAURANT

NEW JERSEY'S FINEST
AUTHENTIC SOUTH INDIAN
VEGETARIAN CUISINE

**Catering Available for all Occasions**
**Private Party Room Available**

1380 OAK TREE ROAD
NEXT TO GREEN FARMS
ISELIN/NORTH EDISON, N.J.
(201) 283-1515

NEWS



# Philip E. Hoffman Human Relations Essay Competition

For the tenth year, the Metropolitan New Jersey Chapter sponsored the Philip E. Hoffman Essay Competition. Barbara Brous was Chairman of the Award Committee. Members of the Advisory Committee were: Madeline Dreifus, Sylvia Steiner, Jane Wallerstein, Phil Brous, Jonathan Cohen, and Herbert Zuckerman.

This year's judges were prominent local New Jersey citizens and educators. The were; Rev. Dr. Nancy Forsberg, Presbyterian Minister, David Frank, Editor, Metro West Jewish News, Mary McMahon, Ecumenical Commission Archdiocese of Newark and Dr. Clement Price, History Professor at Rutgers University - Newark.

High School juniors and seniors in Essex, Morris and Union Counties' public and private schools were invited to participate in the essay competition addressing a topic of human relations. This year the topic was "The world has witnessed a growing trend toward freedom of expression in Eastern Europe and the Soviet Union. This has been coupled with an alarming explosion of ethnic and religious conflict. When people are allowed to express themselves openly, will they naturally demonstrate inter-group hatred?"

Sailaja Sastry, a student at Randolph High School, was the first place winner. Her essay was entitled, "Letter to Natasha, Soviet Citizen, Age 14". Sylvia Steiner presented Mr. Scorolla, Vice-Principal of Randolph High School, a trophy for the school to commemorate this award. She also presented Sailaja Sastry with a $300 check and certificate at the schools Awards Assembly.

The Philip E. Hoffman Award was inaugurated in 1981 by the Metropolitan New Jersey Chapter to mark the AJC's 75th Anniversary and in honor of a founding member of the local Chapter and former National President of The American Jewish Committee, Philip E. Hoffman.



*Sylvia Steiner presented the Philip E. Hoffman Human Relations Award to first place winner Sailaja Sastry at the schools award assembly.*

## Letter To Natasha

Dear Natasha,

In your letter you expressed surprise at the amount of ethnic violence in your country. You felt that as the Soviet Union initiated greater freedom, ethnic strife would cease. I speak from experience when I say that this is not necessarily the case. We Americans take pride in regarding our own country as the bastion of freedom. Yet there has been an explosion in racial violence recently. Why?

There is always that eternal why. Why must people hate one another based on color, faith, or nationality? Why can't people view each other's differences as enriching? Why do people feel such a violent urge to express their hatred? I hate to say it, but I feel that people will naturally demonstrate inter-group hatred when they are allowed to express themselves openly.

The way I see it, people who don't have freedom of expression keep their feelings and opinions bottled up inside. Their hatred grows; it feeds on itself, a brewing volcano. By the time restrictions are lifted, the hatred has built inside these people. Suddenly, the hatred erupts in a tidal wave of expression - - a tidal wave of inter-group violence. So I guess that freedom of expression does actually lead to demonstrations of hatred.

I know all this may seem really cynical. But I believe there are more positive aspects to my theory as well. You see, when people who aren't used to freedom finally experience it, they may exploit it at first. This exploitation is not intentional; it's just that freedom is like a new, exciting toy that people must test. Once the novelty wears off, people settle down. After a while, they don't have to test their freedom. They know it's there - - they know it's theirs. Here is where the greatest part about freedom of expression comes in. Maybe freedom initially leads to violence, but freedom also allows the opportunities to resolve conflict. While restrictions cause prejudice to fester, freedom fosters expression and resolution.

When I think of my country, that's what I like to focus on. I know that there's a lot going on in America that I don't like. But the important thing is, there are chances for me to make things better. That is what freedom is all about. There are always going to be ignorant, narrow-minded people, no matter where you go. There is hatred in the strictest totalitarian state and hatred in the most prominent democracies. The difference is, in the democracies, you have the opportunity to end the hatred.

Freedom comes with responsibilities. We are responsible for ensuring the success or hastening the failure of our country. It can be a burden, but it is a burden that I will willingly bear, because I cannot bear the ignorance that accompanies apathy.

I think what I'm really trying to offer you is hope. Don't ever resign yourself to the easiest path, for what may seem easy in the short run generally proves devastating in the end. I wish you luck and the greatest success, and also the dream that some day you and I will meet in a new era of understanding and acceptance.

Love,

Maia (No, Natasha, that's not my real name, it's just the alias I use in Russian class!)

Sailaja Sastry is TFAS Youth Member and is the daughter of Vadali and Radhika Sastry of Randolph, NJ. **Three Cheers to Sailaja from TFAS!!!** SHE IS ATTENDING WHARTON SCHOOL OF BUS. U of PENN

NEWS RELEASE:

**DR. K.S. MURTHY,** Morris Plains, NJ, a life member of TFAS will be providing consultancy services to Indian Drugs & Pharmaceuticals Ltd., (New Delhi) and CIPLA Labs (Bombay) during Dec 1990 - Jan 1991 as a part of transfer of knowledge/knowhow through expatriate nationals (TOKTEN) project under United Nations Development Program (UNDP) administered by the Council of Scientific and Industrial Research (CSIR), India. **TFAS congratulates Dr. Murthy!!!**

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

**MATRIMONIALS:**

**M9009123:** Telugu Dravida parents invite alliance from Tall, good looking, well educated Non-Bharadwajasa Gotra girls fro their son, 28 yrs. 5'11 1/2", finishing Ph.D. in Computer Sciences by Dec. 90 at Cambridge and would be working in US. Please call sister at (516) 331-6562

**F9009163:** For A Telugu Brahmin Girl, 38 yrs. 5'4", PR, never married, well educated and employed as a soft ware developer from well settled men. Pl.w.r.t. to the following address.

**F9009173:** Suitable immigrant or citizen boy needed for fair, traditional Telugu Girl, 20, in pre-med. Caste no bar. Pl. Contact (415) 956-9757.

**F9011181:** Physician father invites alliance from Telugu Brahmin Doctors for his fair & pretty daughter doing Masters. Please call (606) 886-9216

**F9011191:** For an Arya Vysya girl, 20 yrs, fair and good looking from US PR/CT, well placed boys or student visa holder (Arya Vysya only). Pl. call sister at (201) 499-9411

******************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

******************************

PR=Permanent Resident
CT=Citizen of US

---

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

******************************

ఫుల్‌గా మందు కొట్టారిద్దరు.

"గురూ! నాకేమీ కనబడ్డం లేదు. నీకేమైనా కనిపిస్తోందా" అడిగాడు మొదటివాడు.

"ఆ! శుభ్రంగా కనిపిస్తోంది" గొప్పగా చెప్పాడు రెండవవాడు.

"అయితే బిల్లు ఎంతయిందో చూసి కట్టెయ్యి" వెళ్లిపోయాడు మొదటివాడు.

—గొల్లపూడి శైలజ

# పాకే(ట్) స్టోరీ





ఒక పెద్ద యిండస్ట్రియలిస్టు, ఒక గొప్ప ఐ స్పెషలిస్టు చిన్నప్పుడు చాలా మంచి స్నేహితులు!

తోటి మానవుల బాధలకి విలువ వివ్వడం నేర్చుకున్న డాక్టరు పెద్దగా డబ్బు సంపాదించలేదు.

విలువలు డబ్బుతో కొలవడం అలవాటయిన ఇండస్ట్రియలిస్టు డాక్టరుతో స్నేహం తగ్గించేశాడు.

ఎక్కడన్నా కలిస్తే "హలో" మాత్రంగా ఆగిపోయేది వాళ్ళ సంభాషణ! డాక్టరుకి ఇది బాధగా వుండేది.

వడి వయస్సు దాటే నాటికి చూపు సరిగ్గా ఆనక ఒకనాడు తప్పనిసరై, డాక్టరుని కలుసుకున్నాడు ఇండస్ట్రియలిస్టు!

డాక్టరు పరీక్ష చేశాడు! క్యాటరాక్ట్! కంట్లో శుక్లాలు!

"వాటీజ్ ది ట్రబుల్?" ఆత్రుతగా అడిగాడు ఇండస్ట్రియలిస్ట్!

డాక్టరు నవ్వుతూ, "నీ కళ్ళకి పొరలు కమ్మాయి!" అన్నాడు.

—విశ్వనాథ పావనిశాస్త్రి

రజిత వివాహో
త్సవము —

మన సంఘ యావ
జ్జీవ సభ్యులు
డా. ఏ.వి.రామయ్య గారు,
శ్రీమతి కృష్ణ గారు
రామయ్య, NASHVILLE,
TENN. గారి
రజిత వివాహోత్స
వము ఈ మధ్యనే
జరిగింది.
తె.క.స. వారి
అభినందనలు
తెలుపుతున్నది
— కే. ర. —





and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:

**Bank of Baroda**
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

*subject to RBI regulations

# ఉత్తర(రాలు)

సిడ్నీ,
20.10.90

సహృదయులు డా॥ రఘునాథ్ గారికి నమస్సుమనస్సులు.

మీ ఆధ్వర్యంలో వెలువడే తెలుగు జ్యోతి ద్వారా మీ పరిచయం కలిగింది. అమెరికాలో ఉన్న నా మిత్రులొకరు మీ కృషి గురించి చెప్పారు. తెలుగు భాషపై మీరు చేస్తున్న కృషి, మన సంస్కృతిని గురించి అందరకూ తెలియజేయడానికి తలపెట్టిన మీ ప్రయత్నం ఎంతో అభినందనీయం.

నాపేరు శాస్త్రి. భారతదేశంలో కొంత కాలం పనిచేసి, ఆస్ట్రేలియాకి వలస వచ్చాను. ఇలా వేర్వేరు వృత్తులలో పని చేస్తున్న తెలుగు వారు ఆస్ట్రేలియాలో సుమారు 250 కుటుంబాలున్నాయి. అందులో దాదాపు 100 కుటుంబాలు సిడ్నీలోనే ఉన్నాయి. అమెరికాలో ఉన్న తెలుగు వారి సంఖ్యతో పోలిస్తే, మేము తక్కువే అనుకోండి! మా గురించి చెప్పాలంటే చాలా ఉంది గాని ఇది సమయం కాదని ముందుకు సాగలేను.

కనీసం సంవత్సరానికి రెండుసార్లు సిడ్నీలో తెలుగు వారంతా సమావేశం అయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. రెండేళ్ల క్రిందట 'తెలుగు పలుకు' అనే పత్రికను కూడా ప్రారంభించాము. తెలుగు వారికి (ఇక్కడున్న) మన భాష, మన సంస్కృతి గురించి మరింత తెలియజెప్పాలనీ, తెలుగు రచయిత, రచయిత్రులను ప్రోత్సహించి, వారిలోని సృజనాత్మక శక్తికి తగు విధంగా దోహదం చేయాలనీ, మన భాష గురించి అందరం తెలుసుకోవాలనీ... ఇంతెందుకు! మనలో 'తెలుగుదనం' నిలబెట్టుకోవాలనీ - అభిప్రాయంతో 'తెలుగుపలుకు' ప్రారంభించబడింది. ఈ రెండేళ్లూ లిఖిత పత్రికగా దాదాపు ఆస్ట్రేలియాలోని అన్ని తెలుగిళ్ల తలుపులూ తట్టింది.

ఈ మధ్యనే అందరూ ఉత్సాహపరిచి, సాయం చేయగా, Personal Computer మీద S/w, H/w సంపాదించి, ప్రథమంగా 'తెలుగు పలుకు' ను కంప్యూటర్ సాయంతో ప్రచురించాము. మొన్న దీపావళి సందర్భంగా జరిగిన తెలుగు సమావేశంలో ఆ 'తెలుగుపలుకు'ను ఆవిష్కరించడం జరిగింది. మొదటిసారిగా కొంత ఎక్కువే ప్రయత్నం చేసినా, ఇంకా అందంగా తేవచ్చేమోననిపించింది. దానికి తగిన సమయం ఉండటం ముఖ్యం.

మీరు చేస్తున్న కృషిని గురించి విన్నాక, మా యీ చిన్ని ప్రయత్నాన్ని గురించి మీకూ చెప్పకుండా మనిపించి ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. దీనితో పాటు (1) మొదటి 'తెలుగుపలుకు' కాపీ (2) క్రొత్తగా వెలువడిన తెలుగుపలుకు మీకు పంపుతున్నాను. మా ప్రయత్నాన్ని ఆశీర్వదించవలసిందిగా కోరుతున్నాను. మీరు అక్కడ చేస్తున్న కృషితో చూస్తే, మా పని అంత చెప్పుకోదగ్గది కాదు. ఏదో ఉడుతాభక్తిగా మన సంస్కృతి పట్ల అభిమానంతో మొదలు పెట్టిన ప్రయత్నమిది. మీ వంటి పెద్దల ఆదరాభిమానాలతో 'తెలుగుపలుకు'ను పది కాలాలపాటు నడపగలమని మా నమ్మకం.

తెలుగుపై అభిమానం గల వారందరకూ 'తెలుగుపలుకు' చేర్చాలని మా అభిప్రాయం. అది అనుకున్నంత తేలికైన పనికాదు. అలాగే, విదేశాల్లో ఉన్న తెలుగు వారిలో గల రచనాసక్తిని, పఠనాసక్తిని ప్రోత్సాహపరచాలనీ, ఉత్తమమైన రచనలు ప్రచురించి, మన భాష, సంస్కృతి పట్ల మనందరకూ అభిమానం పెంపొందించాలనీ.... ఇలా ఎన్నో ఆశయాలున్నాయి లెండి! ఈ విషయంలో మీరూ ఇంతకంటె ఎక్కువ పట్టుదలతో కృషి చేస్తున్నారనే విషయం 'తెలుగు జ్యోతి' చెబుతూనే ఉంది!!

మీ కృషికి మేమేం చెయ్యాల్సివచ్చినా చెప్పండి! తప్పక చేద్దాం! మా ఈ ప్రయత్నాన్ని కూడా సహృదయతతో దీవించి, తగు సలహాలిచ్చి ప్రోత్సహించమని అభ్యర్థిస్తున్నాను.

కృషి ఎక్కడైనా, ఎప్పుడైనా నిరంతరాయంగా జరుగవలసిందే! చేసింది ఎంతైనా, చేయవలసింది మరెంతో ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. మన జాతి గర్వించదగ్గ మహోన్నతమైన సంస్కృతి, సాహిత్యాల గురించి అందరం తెలుసుకొని, ముందుతరం వారికి అందించగలిగితే ఇంతకంటె కావలసిందేముంది?

మరోసారి మీ కృషిని మనసారా అభినందిస్తూ,

శుభాభినందనలతో,
టి. విజయశాస్త్రి

(P.S: 'తెలుగు పలుకు' సంపాదకులు శ్రీ నారాయణ రెడ్డి గారు పనుల ఒత్తిడిలో మిమ్మల్ని స్వయంగా పలకరించలేనందుకు మన్నించమని కోరారు. వారి అభ్యర్థనపై నేనే మీకు వ్రాస్తున్నాను. క్షమించండి!!)

తెలుగు పలుకు చిరునామా:
"TELUGU PALUKU"
40 NIRIMBA AVE
BEVERLEY HILLS, NSW 2209
AUSTRALIA
(Tel: 61-2-5346739)
(శ్రీ నారాయణరెడ్డిగారికి.

నా చిరునామా:
SASTRY TUMULURI
15, GREY GUM ROAD
MT. COLAH, NSW 2079
AUSTRALIA
Tel No: 61-2-476 2212

**ASSOCIATION FRANCAISE DES TELOUGOUS FRANCE**

**తెలుగు సంఘం**
**ఫ్రాన్సు**

14 August 1990

2. మహారాజశ్రీ Dr. రఘునాథ్ గారికి నమస్కరించి కామిశెట్టి రామన్నయు వ్రాయునది. France దేశములో మేము తెలుగు సంఘము ఒకటి పెట్టితిమి. దానికి నేను ఉపాధ్యక్షుడుని. ఫ్రాన్సు దేశములో మన తెలుగువారు 60 కుటుంబములు వరకూ గలవు. మొదటి తెలుగు సంఘము సమావేశము 19-8-90 MONTIGNY le BX, FRANCE లో జరుగును. ఆ తరువాత 14, 15 సెప్టెంబరు నెలలో, తెలుగు Association Forum ఒకటి France లో జరుగును.

ఆ రోజున ఇక్కడ యున్న ఫ్రెంచి వాళ్ళకు, మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయములు మొదలగునవి వారికి చెప్పవలయును. అందుచేత, మీ దగ్గర తెలుగు దేశము గురించి ఎటువంటివైన DOCUMENTS యున్న మొదల (Maps, తెలుగు చిత్రములు, బొమ్మలు, తెలుగు దేశము జనాభా, జిల్లాలు మొదలగునవి) మీ యొక్క సలహాలు తోటి, మాకు వ్రాయగలరు అని మిమ్మలిని కోరుచున్నాను. France దేశములో మొదటి సారిగా పెట్టిన తెలుగు సంఘమును మీరు, ప్రోత్సహించుతారు అని ఆశించుచున్నాను.

— M. KAMICHETTY RAMANANAIDOU
46-Bd VAUBAN
78180 MONTIGNY-LE-BRETONNEUX
FRANCE

3. Dear Raoగారూ!

...Thank you very much for your affectionate Telephone Call, this evening and discussing about the Telugu Jyothi's 1991 story/cartoon contest + creating a permanent Trust Fund for 'TJ'... As I promised earlier I will take the full responsibility to defray the awards expenses.... You can say that, this contribution is nothing but my appreciation of Dr. Raghunath's untiring service to Telugu Community. I know how much of time, effort and sincerity + నిస్వార్థసేవ are behind that publication.

# తెలుగు రుబాయీలు - తిరుమల శ్రీనివాసాచార్య

HYDERABAD, INDIA.

నన్నయ్యను చిన్నయ్యను కలిపినచోటది
శ్రీనాథుని శ్రీశ్రీతో కలిపినచోటది
సత్కృపులకు నిలయం ఒక గ్రంథాలయమే
వాల్మీకిని సాదీని కలిపినచోటది.

*

ఋషి శిరస్సులో వెలిగే శాంతిప్రభ వీవు
కవి మనస్సులో కదిలే రసఝరివే నీవు
రవీంద్రా! కవీంద్రా! ఇది ప్రస్తుతి కాదు
మానవతా సముత్తుంగ శిఖరానివి నీవు.

*

నీ పేరే దేశానికి గొప్పతనం
నీ ఊరే విశ్వశాంతినికేతనం
నీ పలుకే జాతిగీతి రవీంద్రా!
నిను తలచిన కవిచేతన వినూతనం.

*

భాషరాని మర్రిచెట్టు నీడనిస్తుంది
పలుకలేని వెర్రివాగు నీటినిస్తుంది
భాషలు ఘోషలు అన్నీ తెలిసిన మనసు
నీడనిలిచి నీచ్ఛుతాగి విషమునిస్తుంది.

*

తాకితేనే కాలుతుంది అగ్నిజ్వాల
సోకితేనే కాలుతుంది విద్యుజ్జ్వాల
తాకకుండ సోకకుండ దూరం ఉన్నా
మనసుల కాలుస్తుంది మదనజ్వాల.

*

వనంలోన పూలకన్న ముళ్ళు ఎక్కువ
మనిషిలోన వెలుగుకన్న చీకటెక్కువ
పుడమిలోన నేలకన్న నీరే అధికం
జీవితాన సుఖంకన్న కష్ట మెక్కువ.

*

రేకులన్ని కలిసుంటేనే పువ్వు
మనసులన్ని కలిసుంటేనే నవ్వు
కళ్ళూ కాళ్ళూ చేతులు నిన్ను వదలితే
ఏమైపోతావయ్యా మరి నువ్వు!

*

రకరకాల ముగ్గులు ఇంటికి కాంతి
రంగారు సిగ్గులు రమణికి కాంతి
కన్నీటిని పన్నీరుగ మార్చేసే
కాంత ఉన్న మనిషి బ్రతుకు సంక్రాంతి.

*

అవినీతి బౌండరీలు కొడుతున్నది
అధికారం కాలుజారి పడుతున్నది
అవినీతి సెంచరీల చూసిన ప్రతిపక్షం
భలే అంటూ చప్పట్లు కొడుతున్నది.

*

ప్రతి హృదయం కావాలి హిమగిరిశృంగం
ప్రతి భావం కావాలి గాంగతరంగం
బీళ్ళూ మరుభూములూ దేనికని?
ప్రతి క్షేత్రం కావాలి సిరులకు రంగం.

*

కుసుమానికి కత్తి భాష అనవసరం
శాంతికి సంగ్రామ ఘోష అనవసరం
వికసన సంగీతాన్నే వినేవాడికి
వికృత స్వరప్రేలాపన అనవసరం.

*

నన్నయ్యలు నిలిచారు ఛందం తోటే
వేమన్నలు వెలిగారు ఛందం తోటే
శ్రీశ్రీలు ఛందంలో నవ్వుతుండగా
ఛందస్సే వద్దనడం కవికి పాముకాటే.

*

జ్యోతులు కనిపించాయా జోతలు పెట్టు
గోతులు కనిపించాయా గొంతులు వట్టు
పచ్చ గడ్డిలో పామై పడగెత్తే
పచ్చిదొంగ కనిపిస్తే పిడికిలి పట్టు.

*

దీపానికి నీకూ అనుబంధం ఏనాటిది?
గంధానికి నీకూ సంబంధం ఏనాటిది?
ఓ గాంధీ! మహాత్మా! ఈ జాతికి జ్యోతివి
సత్యానికి నీకూ సాంగత్యం ఏనాటిది?

*

బ్రతుకూ భగవద్గీతా ఒకటే నీకు
జైలైనా ఇల్లైనా ఒకటే నీకు
ఓ గాంధీ! దేశమంత నీ ప్రాణమే
జాతులన్ని మతాలన్ని ఒకటే నీకు.

*

ఈ దేశం వృక్షానికి ప్రతి మనిషీ ఒక ఆకు
ఈ దేశం పుష్పానికి ప్రతి మనిషీ ఒక రేకు
ఈ తరుపుష్పాలపైన ఎవరైనా చేయివేస్తే
తత్క్షణమే అవుతాడు ప్రతి మనిషీ ఒక బాకు

*

## ఉత్తరాలు — Continued

It is not an easy job. It takes tremendous amount of time and dedication. It is very tiring job + THANKLESS service. We have to appreciate his efforts. ఆయన ఉత్సాహాన్ని నీరుగారి పోకుండా చూడటానికి ఇది ఒక చిన్న సహాయం.... I have another suggestion in conducting the contests. I am more than happy to support the same programme in 1992 and 1993.....I respectfully submit that I don't want any publicity in this matter. సమయం వచ్చినప్పుడు ఎవరి పేరులో Prize Amount distribute చేయాలో చెబుతాను. రఘునాథ్ గారు చేసే సేవలో ఇది ఏమాత్రం! కొద్దిగానైనా ఆయనకి చేయూతనిచ్చాననే సంతోషం మాత్రం దక్కనివ్వండి. ...ఈ యుగంలో రఘునాథ్ గారి సలహాల ఖర్చైనా వచ్చే Remuneration program జరుగుతుంది. సంతోష పడవలసిన విషయం . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . .

With my best wishes/REgards to you and your family and to Telugu Samithi Committee.

Sd/ Bhupalam Surendranath Gupta
Dallas, Texas. 9/1/90

(The above is an excerpt from the letter written to Dr. K.V. Rao, Secretary of TFAS, as epitomized by Dr. Rao and reproduced here with the permission of the author. THE ABOVE LETTER WAS ALSO DISCUSSED IN ONE OF THE TFAS BOARD OF TRUSTEES MEETING AND THE TRUSTEES UNANIMOUSLY APPRECIATED MR. BEN GUPTA'S GESTURE AND THANKED HIM. FOR HIS GENEROSITY.)

పై మూడు ఉత్తరాలవల్ల మన "తెలుగు జ్యోతి" అభివృద్ధి, వ్యాప్తి బోధ పడుతుంది. ఈ జ్యోతి యీ స్థితికి రావడానికి మన సభ్యులు, ట్రస్టీలు ఎంతో దోహదం చేశారు. "తెలుగు జ్యోతి" సంపాదక వర్గము వారందరూ పై ప్రశంసల కర్హులు. మన జాతి పురోగవృద్ధి చెందాలంటే సాంస్కృతిక కార్యక్రమాలు అభివృద్ధి పొందాలి. వాటివల్లే మన సంస్కృతి ముందు తరముల వారికి తెలుస్తుంది. కేవలం రాజకీయాలవల్ల లాభం లేదు. కార్యవర్గములో వున్నా, లేకున్నా పదిమంది పది చేతులూ కలుపుతే మనలో సంఘీభావము కలుగుతుంది. ఉత్సాహంగా పని చేసే వారికి చేయూత నివ్వటం ముఖ్యం. అందరూ నాయకులవుతే మరి పని చేసే వారెవరో? ప్రపంచంలోనున్న వారందరూ అమెరికా వైపు ఎప్పుడూ చూస్తుంటారు సహాయానికనే, నాయకత్వం కనే (Leadership) అలాగే మన తెలుగువారు కూడా ఒకరికొకరు సహాయ పడుతూ ఉండాలి. సమభావం కలిగి యుండాలి. — సం॥

## OBITUARY

శ్రీమతి వరలక్ష్మి గుడి (మన సంఘ సభ్యులు) అక్టోబరు 11, 1990 న BREAST CANCER వల్ల పరమపదించారని తెలుపుటకు విచారిస్తున్నాము. ఆమె భర్త కేదారనాథ్ గుడి, పిల్లలు ఇద్దరు (5½, 4 సంవత్సరాలు), మన సంఘంపు మొట్టమొదటి కోశాధికారి శ్రీ అక్కపెద్ది మురళి గారి సహోదరి యీమె. అక్కపెద్ది మురళి, నిర్మల దంపతులకు, కేదారనాథ్ గుడి గారికి మన సంఘం తరఫున సానుభూతి తెలుపుతూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాము.




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

Current Effective FCNR Rates (In US$)

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया Bank of India
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
NEW YORK BRANCH: 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
SAN FRANCISCO AGENCY: 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
WEST INDIES BRANCH: P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS PLEASE CALL OUR TOLL-FREE NO: 1-800-232-2828

# దుష్యంతుడు వచ్చాడు — నాటిక

— ఏ. ఆర్. క్రిష్ణ




[పల్లెటూరులో పెంకుటిల్లు. ఇంటి ముందు భాగం, వసారా, అరుగుల మధ్యలో మెట్లు ప్రేక్షకులకు ఎదురుగా కన్పిస్తాయి. ఇంటి ముందుగా, కుడివైపున పూల పందిరి, చిన్న మొక్కలు వున్నాయి. ఎడమ వైపు ప్రహరీ గోడ, అందులో బయటికి వెళ్లడానికి ద్వారం, తలుపూ వున్నాయి. కుడి వైపు అరుగుపై మంచం గోడకు ఎత్తి వుంది. అక్కడో 'చాప' పరిచి వుంది. ఎడమ వైపు అరుగుపై ధాన్యం బస్తాలు గోడకి ఆనించి వున్నాయి.]

రామనాధం: (బయట నుంచి వచ్చి) కుసుమా...

కుసుమ: (లోపల్నుంచి వచ్చింది చెంబుతో తండ్రి కిచ్చింది)

రామ: (చెంబు తీసుకుని పూల పందిరిదగ్గర కాళ్ళూ, చేతులూ కడుక్కున్నాడు తుడుచుకుంటూ వచ్చి అరుగుమీద చాపపై కూర్చున్నాడు.)

కుసుమ: (గ్లాసుతో మంచినీళ్లు తెచ్చి ఇచ్చింది)

రామ: (తీసుకుని తాగుతున్నాడు.)

(ఇంతలో బయటి నుంచి కోలాహలం. శక్కుమ్మ గొంతు వినిపిస్తోంది. పిల్లలు ఆమె పాటను వంత పాడుతున్నారు.

హర హరా ఒరె శివ శివా
శివ శివా ఒరె హర హరా ॥హర॥
దుష్యంతుడు మహరాజట
మునిపల్లెకు వచ్చాడట
శకుంతలను వలచాడట
మోసగించి పోయాడట ॥హర॥

శకమ్మ: (శకుంతల పాత్ర తానే అయినట్టు, పక్కన సఖులు వున్నట్టు, పూలసజ్జ చేత పట్టుకుని వచ్చి, పూలు కోస్తున్నట్టు పాడుతూ అభినయిస్తోంది.)

'రాగదేల బాలా, సుమంబులను కోయగా —
రాగదేల రాకేందు వదన కుసుమ మొప్పార్' ॥రాగ॥

శక్కుమ్మ: (భ్రమర బాధ నభినయిస్తూ) సఖీ, ఈ భ్రమరము, పుష్ప సంచయమును వదిలి, నా మోమున్ ఆకర్షించుచున్నది... ఫో, పో... అయ్యో, సఖీ నన్ను వదల కున్నది. నేనెచ్చట కేగిన అచ్చట వెంబడించుచున్నది. ఇదేమి? ఎవరో నన్ను ఈ భ్రమరము నుండి కాపాడుచున్నారు. (నెమ్మదిగా) ఎవరో మహరాజు వలెనున్నాడు. సఖీ, నాడెంద మెందులకో ఆయన చిత్తమందు లగ్నమైయున్నది... కాని... (ఏదో స్ఫురణకు వచ్చినట్టు అంతటి ప్రేమమూర్తి భీకరాకారియైనది)

దుష్యంతుడు మహరాజట
మునిపల్లెకు వచ్చాడట
శకుంతలను వలచాడట
మోసగించి పోయాడట ॥మోస॥
హర హరా ఒరె శివ శివా
శివ శివా ఒరె హర హరా ॥హర॥ (బయటకి పారిపోయింది)

రామనాధం: (ఇదంతా మామూలుగా చూస్తూనే వున్నారు)

కుసుమ:

రామ: హర హరా ఒరె శివ శివా (తాత్వికంగా అన్నాడు)

కుసుమ: దుష్యంతుడు మహరాజట
మునిపల్లెకు వచ్చాడట
శకుంతలను వలచాడట
మోసగించి పోయాడట... (నవ్వుకుంది)

రామ: ఎందుకమ్మా, అలా నవ్వుతావు? శక్కుమ్మ జీవితం నవ్వుల పాలైందనా?

కుసుమ: లేదు నాన్నా, ఆనాడు శకుంతల జీవితం, ఈనాడు శక్కుమ్మ పరిస్థితి మా ఆడవాళ్లకి చక్కని హెచ్చరికలు.

రామ: దుష్యంతులున్నన్నాళ్లూ, శకుంతలలూ వుంటారమ్మా.

కుసుమ: దుష్యంతులు ఎప్పుడూ వుంటారు నాన్నా, కాని శకుంతలలు మాత్రం, శక్కుమ్మతోనే అంతం కావాలి నాన్న... నాన్నా, శక్కుమ్మ అసలు పేరేమిటి?

రామ: శకుంతలేనమ్మా... తల్లి విడిచిపోతే శంకరయ్యే పెంచాడు. ఆమెకి శకుంతల అని నేనే పేరు పెట్టాను. నా కళ్ల ముందు పెరిగింది. చివరికి...

కుసుమ: అసలు ఏమైంది నాన్నా... ఎప్పుడడిగినా, ఆమె ఖర్మ అని దాటేస్తూ వుంటావు.

రామ: ఏం చెప్పనమ్మా... శక్కుమ్మ ఈ స్థితికి నేనే కారణమేమో... శక్కుమంటే మీ అమ్మకి ఎంతో ప్రేమ. మీ అక్క శాంతతోటిది. శాంతతో పాటు దాదాపు మనింట్లోనే పెరిగింది. శక్కుమ్మకి పాటలన్నా, హరి కథలన్నా ఎంతో ఇష్టం. మీ అక్కకి, శక్కుమ్మకి యుక్త వయస్సు వచ్చింది. అప్పుడు మన వూరికి గోవిందరావు కంపెనీ వచ్చి గుడి ముందు నాటకాలాడేవారు. 'కావ్యేషు నాటకం రమ్యం, నాటకేషు శకుంతలా'. ఆ కాళిదాసు నాటకం అంటే నాకెంతో ఇష్టం. గోవిందరావుని పిలిచి 'శాకున్తలమ్' నాటకం ఆడకూడదా అన్నాను. అని నా దగ్గరున్న పుస్తకం ఇచ్చాను. మరునాడు అతడు వచ్చి 'మాష్టారూ, ఇది చాలా గొప్ప నాటకం. శకుంతల వేషానికి తగిన వాళ్లు మావద్ద ఎవరూ లేరు, క్షమించండి' అన్నాడు. వెంటనే అక్కడే వున్న మీ అక్కయ్యను, శక్కుమ్మనూ చూసాను. శక్కుమ్మ అతనికి నచ్చింది. రిహార్సల్స్ వేశారు. నాటకం బ్రహ్మాండంగా ప్రదర్శించారు. ఆ రోజు నేపొందిన ఆనందం జన్మలో మర్చిపోలేను. కాని శక్కుమ్మ జీవిత కథ మలుపు తిరిగింది.

కుసుమ: ఏమైంది నాన్నా!

రామ: గోవిందరావు శక్కుమ్మని పెళ్ళాడి తనతో తీసుకుని పోతానన్నాడు. శక్కుమ్మ కూడా ఉత్సాహ పడింది. శంకరయ్యను ఒప్పించి, ఇటు శక్కుమ్మ పెళ్ళీ, మీ మేన మామతో మీ అక్కయ్య పెళ్ళి ముచ్చటగా జరిపించాం. ఇదంతా పది ఏళ్ల కిందటి

## ఒక మాట!

మహాభారతంలో శకుంతల, దుష్యంతుల గాధ వుందట. కాళిదాసు మహా కవి ఆ కథ ఆధారంగానే 'అభిజ్ఞాన శాకుంతలం' అనే మహా నాటకం రచించాడు. అయితే భారత కథలో దుష్యంతుడు శకుంతలను ప్రేమించి నిజంగానే మోసం చేశాట్ట. ఆ కథ విషాదాన్తమే. కాని కాళిదాసు తన భావ పటిమతో, దూర్వాస శాపం, రాజ అంగుళీయం సన్నివేశాలు కల్పించి, 'శాపం' వలననే దుష్యంతుడు మొదట శకుంతలను తిరస్కరించాడని, తర్వాత శాప విముక్తి కాగానే శకుంతలను, భరతుణ్ణి స్వీకరించాడని చెప్తూ సుఖాంతం చేశాడు. నేటి ఆధునిక సమాజంలో శాపం, ఉంగరం లాంటివి అసహజాలు కాబట్టే, ఇంకా దుష్యంతుడు లాంటి పురుష పుంగవులు వున్నారు కాబట్టే, దుష్యంతుడిలోని 'రోడ్ రోమియో' మనస్తత్వాన్ని ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని ఈ ఆధునిక ఏకాంక నాటిక రచింప బడింది. అంతేగాని 'కాళిదాసు' కావ్య దృష్టిని, 'శాకున్తలమ్' నాటక ప్రాశస్త్యాన్ని కించపరచాలనీ కాదు. ఆ నాటకానికి 'పేరడీ'గా కాదు.

— ఏ.ఆర్.కృష్ణ

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

## The Fastest Way For Your Savings To Grow...

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR — US dollars or pounds sterling) or Non Resident External (NRE — rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

మాట. నీకూ జ్ఞాపకం వుండాలి.
కుసుమ: మరి శక్కమ్మ జీవితం ఇలా ఎందుకయింది?
రామ: నాలుగైదేళ్ళు అంతా బాగా వున్నారని విన్నాను. హఠాత్తుగా శక్కమ్మ పసి పిల్లాడితో వూరికి తిరిగొచ్చింది. ఆమె మన లోకంలో లేదు. మతి భ్రమించింది. తర్వాత తెలిసింది. గోవిందరావు ఈమెను వదిలి, ఎక్కడికో పోయాడని...
కుసుమ: అక్కయ్యా వాళ్ల విషయం కూడా తెలిసి చాలా కాలమైంది. ఎలా వున్నారో, ఎక్కడున్నారో...
రామ: ఇవన్నీ తలుచుకున్న కొద్దీ బాధలేనమ్మా... ఎవరికెవరో (లోపలి కెళ్లాడు)
కుసుమ: (ఆలోచన్లతో అలాగే కూర్చునుంది)
కృష్ణ: (వచ్చి, కుసుమ కళ్ళు మూశాడు)
కుసుమ. అమ్మ బాబోయ్ (అరిచింది)
రామ: (లోపల్నుంచి వచ్చి) ఏమిటమ్మా, ఏమయింది?
కుసుమ: (కృష్ణను చూపిస్తూ) దుష్యంతుడెవరో వచ్చాడనుకున్నాను.
రామ: దుష్యంతుడేవిటమ్మా, కిష్టాయి వస్తేను.
కృష్ణ: మామయ్యా, నువ్వు చెప్తావే ఆ శ్లోకం... 'దివాకాకరోద్భీతా, రాత్రౌ నర్మదాం గతీం'. పాపం పగలు కాకికి భయపడి మొగుణ్ణి కావి లేసుకుందట. రాత్రి కాగానే రంకు మొగుడి కోసం ఒక్కతే నర్మదా నదిని దాటి వెళ్ళిందట.
కుసుమ: కాదు, నాన్నా నువ్వు చెప్పావ్... 'అతి పరిచయాదవజ్ఞా' అని. చనువెక్కువైతే, చంకనెక్కాట్ట...
రామ: (నవ్వుతున్నాడు) నిమ్మళంగా లోపలకి వెళ్ళాడు)
కృష్ణ: ఎవరి చంకనెక్కానమ్మా?
కుసుమ: ఎక్కుతానన్నా, ఎక్కించుకునే వారెవరమ్మా?
కృష్ణ: ఎవరా? నువ్వే, ఈ బిగింపులన్నీ ఇంకో నెలేగా! మాఘమాసం వచ్చేదాకా...
కుసుమ: మాఘం, వైశాఖం లేదు. అసలు నేను పెళ్ళే చేసుకోను తెలుసా!
కృష్ణ: అయ్య బాబోయ్... మా మయ్యోయ్!
రామనాథం: (వచ్చాడు)
కృష్ణ, కసుమ: (ఒకర్నొకరు, 'నాదేం లేదన్నట్టు' మరొకర్ని చూపించారు)
రామ: నేను ఇంట్లోకి, బయటికి తిరగలేను (కూర్చుని) ఇప్పుడు చెప్పండి
కృష్ణ: ఏం లేదు మామయ్యా, ఈ అమ్మాయిని... మీరు అనుకుంటున్నారేమో ...నేను పెళ్లి చేసుకోను
కుసుమ: అవును నాన్నా, నేను ఈ అబ్బాయిని మాత్రం చేసుకోను.
రామ: ఇంతేకదా! ఫర్వాలేదు. నేనేమీ అనుకోను, వస్తాను (లేచాడు)
కృష్ణ, కుసుమ: (తలో చెయ్యి, తలోవేపూ పట్టుకుని కూర్చోబెట్టారు) ఎందుకని అడగవేమి?
రామ: సరే, ఎందుకు? ఎందుకూ?
కృష్ణ: అది రాక్షసి
కుసుమ: నువ్వు దుష్యంతుడివి, మగాడివి.
కృష్ణ: అవును, నేను మగాణ్ని, మహారాజును-హే శకుంతలే!
కుసుమ: మహారాజా! ఏం కావు! మోసగాడివి. తీయ తీయని మాటలుచెప్పి శకుంతల్ని మోసం చేశావు.
కృష్ణ: ఎవరు మోసపొమ్మన్నారే, భామా!
రాము: దుష్యంతుడూ లేడు. శకుంతలా లేదు. అదుగో (వింటూ) శక్కమ్మ వస్తోంది.
శక్క: (పాడుకుంటూ వచ్చింది)
దుష్యంతుడు మహారాజట
మునిపల్లెకి వచ్చాడట
శకుంతలని చూచాడట
మోసగించి పోయాడట
ష్...ష్...దుష్యంతుడు వస్తున్నాడు. ఖబడ్దార్, పారా హుషార్, (పూల పందిరి వెనుక దాక్కుంది)
(రంగారావు, రాజు, సూట్ కేస్, కొన్ని ప్రెజెంటేషన్ పాకెట్లతో వచ్చారు)
రంగారావు: హలో బావగారూ కమ్ మామగారు-నమస్కారాలు, నమస్కారాలు-
రాజు: (దభాలున సాష్టాంగపడ్డాడు)
రంగా: ఓ, మా మరదలు పిల్లేనా? కుసుమా (చెయ్యి కలపపోయాడు) రాజూ.
రాజు: (సాష్టాంగపడ్డాడు)
రంగా: (కృష్ణని చూసి) నువ్వు...నువ్వు?
కృష్ణ: హీరో కృష్ణ
రంగా: (చెయ్యి కలిపాడు)
రాజు: (సాష్టాంగపడబోతే రంగ: వారిస్తే ఆగిపోయాడు)

రామ: (లోపలికెళ్లి ఉత్తరీయం వేసుకుని చెప్పులు తొడిగి బయటికి పోతూ) కృష్ణా! నేను శంకరయ్యగారింటికెళ్లొస్తాను. నువ్వు ఇక్కడే వుండు.
రంగా: వెరీవెల్ బావగారూ కమ్ మామగారూ! మేం ఇక్కడే వుంటాం.
రామ: (కృష్ణను చూసి వెళ్లిపోయాడు)
కుసుమ: బావగారూ కమ్ మామయ్యగారూ! తమరు వంటరిగా వచ్చారేం? మా అక్కయ్య ఏదీ?
రంగా: మీ అక్క రావాలంటే మాటలా? ఊపిరి తిరగని పనులు. ప్రొడక్షన్ అంతా ఆమె చేతిమీద జరగాల్సిందే కదా!
కుసుమ: ప్రొడక్షనా? అంటే......
రంగా: ఆ, సినిమా ప్రొడక్షన్
కుసుమ: ఎక్కడ? బొంబాయిలోనా?
రంగా: రాజూ, మా కుసుమకి చెప్పు
రాజు: బొంబాయి నుంచి మకాం ఎప్పుడో ఎత్తేశాం తల్లీ. ఇప్పుడు హైదరాబాదే. ఆరు కోట్ల ఆంధ్రుల రాజధానిలో. కొత్త స్టూడియోలు, కొత్త సినిమాలు, కొత్త కార్లు-అలిసి పులుసై పోతున్నాం.
కుసుమ: మేము అక్కని చూసి అయిదు సంవత్సరాలు దాటింది. బొంబాయిలో వుంటున్నారన్నారు. హైదరాబాద్ వచ్చి కూడా అక్కను తీసుకురాకపోతే నాన్న కోపంతో వెళ్లిపోయాడు.

రంగా: మీ నాన్న కోపం నాకు తెలుసులే. నువ్వు కంగారుపడకు. కుసుమా, ఏ మాత్రం వీలున్నా మీ అక్క వచ్చేదే. ఆమె రాలేక నాతో రాజును పంపింది. ఇదిగో నీకోసం మీ అక్క ఏం ఏం పంపిందో చూడు. (సూట్ కేస్ తెరిచి ముందు పెట్టాడు)
కుసుమ: (సంబరంగా చీరెలు, నెక్ లెస్ బాక్సు తీసి చూస్తోంది)
రంగా: (కృష్ణతో) ఇదిగో నీపేరేమన్నావ్ బాబూ, నీకూ తెచ్చాను
(రాజు చేతిలోని బాక్స్ తీశాడు)
రాజు: సార్, సార్ అది కోటేశ్వర్రావుకన్నారు.
రంగా: (కోపం అణచుకుంటూ) కాదురా ఇతని పేరు కృష్ణ, హీరో బాలకృష్ణ (ఇచ్చాడు)
కృష్ణ: కాని, ఎరగనివాళ్ల దగ్గర ఏమీ తీసుకోవద్దంది మా అమ్మ.
రంగా: కుసుమా, చెప్పు. నే ఎరగని వాణ్ణా? నేనెవరో చెప్పు.
కుసుమ: నువ్వు ఎరగని వాడివేమిటి? ఈయన మా బావ కమ్ మామ. సాక్షాత్తు మా అక్కని ఎత్తుకుపోయిన రంగరాయడు-ఇవన్నీ నీకేనా? ఈ షర్టు ఎంత బాగుందో తొడుక్కో బావా......
కృష్ణ: కుసుమా, వద్దు...వద్దు...
కుసుమ: (తానప్పటికే నెక్ లెస్, గాజులు పెట్టుకుంది. బలవంతంగా కృష్ణకు షర్టు తొడిగించి గుండీలు పెట్టింది. చీరె బుజాన వేసుకుని) ఇప్పుడే వస్తాను.
రంగా: భేష్, సరిగ్గా సరిపోయింది. చూచావా రాజూ! ఈయన పేరు కోటేశ్వరరావు కాదు. కృష్ణ (రాజు నెత్తిమీద ఒకటేశాడు)
రాజు: (జేబులోంచి సిగరెట్ పాకెట్ తీసి సిగరెట్ ఒకటిచ్చి వెలిగించాడు)
రంగా: (పొగ వదుల్తూ, లోపల్నుంచి చీర కట్టుకుని వస్తున్న కుసుమను చూపుతూ) ఆహా! రాజూ అటుచూడు. ఒక పద్యం చెప్పు.
రాజు: (వెంటనే అందుకున్నాడు)
వాసన చూడనట్టి ప్రసవంబు, నభంబుల త్రుంచనట్టి, నూ
త్నాసన పల్లవంబు, పరులానని క్రొవ్విడి తేనె, చూచి వి
న్యాసములేని రత్నము, మహోతత పుణ్యఫలంబు బోలు, నీ
భాసురగాత్రి సోయగము ఎవండు భుజింప విరించి వ్రాసెనో!
కృష్ణ: (పరవశంతో) అవును. అనాఘ్రాతం పుష్పం కిసలయ మనూనం కరరుహై...
కుసుమ: (తానూ పరవశించింది. చేతిలో వున్న అద్దాన్ని కృష్ణ దగ్గర కొచ్చి చూపిస్తూ)
నీదు హృదయంబు లేశంబు నే నెరుంగ
కాయజుడు నిర్దాయుండై రేయి బగలు
నకట! నీ పొందు కోరు నాయంగకముల
నొకట దహియింప జేయుచు నున్నవాడు!
రంగా: (మొదట సంబరంగానే వున్నారు. కుసుమ, కృష్ణల అనురాగం సహించలేక పోయాడు) రాజూ... (అరిచాడు)
కుసుమ: (కంగారుగా) ఏమైంది మామయ్యా.
రంగా: (నవ్వు తెచ్చుకుంటూ) కుసుమా, నువ్వు అంత అందంగా వున్నావ్. మీ అక్క చెపితే నేను నమ్మలేదు. ఐదు సంవత్సరాలలో ఇంత... (రాజుని చూచాడు)
రాజు: ఇంత ముగ్ధమనోహర రూపమూ, రాయంచను ధిక్కరించే ఆ వయ్యారమూ, హరిణ నేత్రాలను మించిన ఆ కనుదోయి, ఓహో... అపర శకుంతలా...
కుసుమ: నోర్మూయ్ (ఛ్రరున కోపమొచ్చింది)

**When you need to make the right move.**



Triveni Gurikar
Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118



DEGNAN & BOYLE
REALTORS
THE SIGN OF EXPERIENCE

ITS

Independent Travel Services

We Handle:

Itinerary Planning

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
And Club Med

We Determine The Best Rates According to Client Needs

Personal and Professional Travel Planning
Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant

## Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666
**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles — Coins
Chains — Bars
Rings — Kadas
Necklaces

We specialize in
**MAIL ORDER AND EXHIBITION SALES**
*Call for details on venue and time for*
EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**
**Krishna Rao & Jayabharathi Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

From Route 80 E and NJ Turnpike N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; From Route 4: Take exit for Queen Anne Road. From NY City (Washington Bridge): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.





రంగా: (రాజు నోరు మూస్తూ) వీడి పేరు రాజుగాని, నోరు అంతా బూజులే (చెంప దెబ్బ కొట్టాడు) గెటవుట్, ఇక్కడ్నుంచి పో...

రాజు: (దీనంగా, చెంప తడుముకుంటూ బయటకు వెళ్ళిపోయాడు)

రంగా: పోయాడు వెధవ. గతి లేనివాడని చేరదీస్తే వీడి పాండిత్యం వీడూను. కుసుమా, నువ్వు రోజుకో చీర కట్టుకోవాలని, మీ అక్కే ఇవన్నీ పంపించింది. మీ అక్క వంటినిండా నగలే. మాకు నువ్వు కాక ఆడపిల్ల లెవరున్నారు? అందుకని నిన్ను, నాతో హైద్రాబాద్ తీసుకురమ్మంది. రేపే బయల్దేరుదాం.

కుసుమ: (కృష్ణ వంక చూసింది)

రంగా: ఆ కృష్ణ — బాలకృష్ణ. అతన్నీ తీసుకెళ్దాం. మీ ఇద్దరూ కలిసి సినిమాల్లో వేయవచ్చు. ఆ అద్దం అతనికి చూపిస్తూ ఎంత బ్యూటీఫుల్‌గా యాక్టు చేశావు. శ్రీదేవీ, భూదేవీ నీ కింద బలాదూర్.

కుసుమ: మరి నాన్న...

రంగా: మీ నాన్న సంగతి నీకు తెలియదు. ఆయన వచ్చినా ఈ వూరు వదిలి రాడు. అయినా ఆయనతోనూ చెబుదాంలే. కూతురు సుఖపడ్తానంటే వద్దంటాడా? ఆ, కుసుమా నేనలా వూళ్ళో కెళ్ళొస్తాను. నువ్వు సామాను అవీ సర్దుకో.

శక్కమ్మ: (హఠాత్తుగా 'హర హరా' అని పాడుకుంటూ చెట్ల వెనక నుంచి రంగడి మీద కొచ్చింది. భయపడ్తున్న రంగణ్ణి మీది మీది కెళ్తూ బయటకి తరిమింది)

కృష్ణ, కుసుమ: (నిశ్చేష్టులై చూస్తున్నారు)

శక్కమ్మ: (మళ్ళీ వచ్చింది. కుసుమ దగ్గరకొచ్చి కావలించుకుని ఏడుస్తోంది)

కుసుమ: (ఆమెని కూర్చో బెట్టి లోపలికెళ్ళింది)

శక్కమ్మ: (ఏడుపులోంచి తేరుకుని, ఉగ్రరూపి అయ్యింది) దుష్యంతుడు వచ్చాడట! (ఏదో జ్ఞాపకం వచ్చినదాన్లా బయటకు వెళ్ళిపోయింది)

కుసుమ: (మజ్జిగ గ్లాసుతో వచ్చి, వెళ్ళిపోతున్న శక్కమ్మను చూస్తూ నిరాశగా కూర్చుంది)

కృష్ణ: (దగ్గరకొచ్చి) కుసుమా...

కుసుమ: నాకేదో భయంగా వుంది బావా...

కృష్ణ: ఈ వూరు విడిచిపెడ్తున్నందుకా? హైద్రాబాద్ వెడ్తున్నందుకా? భయం దేనికి

కుసుమ: (సూట్‌కేస్, చీరెలు, నగలూ చూడగానే ధైర్యం వచ్చింది మళ్ళీ. బుష్ షర్టు విప్పుతున్న కృష్ణను వారిస్తూ) వుండనీ బావా, ఈ షర్టులో నువ్వెంత బావున్నావో తెలుసా — బావా 'అనాఘ్రాతం పుష్పం' అంటే ఏమిటి బావా, అలా చూచావు నన్ను. నీవెప్పుడూ అలా చూడడం నేను చూడలేదు. ఆ చూపుకు వివశనయి నేనా విరహగీతం పాడాను. ఏమనుభూతి. ప్రేమంటే ఇదేనా? ఇంత గొప్పదా? ఇంత మధురమైనదా? దుష్యంతుడు శకుంతలను నిజంగా ప్రేమించాడా? మరి, మరి శకుంతల్ని అలా ఎందుకు మరచిపోయాడు? ఎందుకని...

కృష్ణ: శకుంతల్నే కాదు ప్రేమించిన ఏ స్త్రీనైనా మంచి మనిషి మరచిపోడు.

దుర్వాసుని శాపం, రాజముద్రిక నదిలో పడిపోవడం లాంటి సన్నివేశాలు సృష్టించి మహాకవి అభిజ్ఞాన శాకుంతలానికి కావ్యత్వం, అమరత్వం కల్పించాడు. లేకపోతే దుష్యంతుడు కూడా మామూలు రసికుడే, విటుడే!

కుసుమ: అయితే మన కావ్యాలన్నీ అభూత కల్పనలేనా? యదార్థం వ్రాయడానికి మహా కవులు కూడా భయపడ్తారన్నమాట.

కృష్ణ: ఇప్పటి కవులుకున్న స్వతంత్రం ఆ కాలంలో ఎక్కడుంది చెప్పు. ఎవరో పోతన, తిక్కనలాంటివాళ్ళు తప్ప. రాజాశ్రయం, రాజాదరణ ముఖ్యం సుమా. అందుకనే, కాళిదాసు భారతంలోని శకుంతల ఉపాఖ్యానం అనే విషాదాన్త కథ తీసుకుని సుఖాన్తం చేసి తన రాజుకి అంకితమిచ్చాడు. అంతేకాదు, కాళిదాసులోని రాజభక్తి ఎంతంటే తను రచించిన అన్ని నాటకాల్లోనూ కథానాయుకుడు, తన రాజులాగా, వయసు మళ్ళిన వాడే. శకుంతల వంటి మునికన్య, అనాఘ్రాత పుష్పానికి కూడా దుష్యంతుడు వయసు కాదు గాదు. ఇలాంటి రాజీలు ఎన్ని పడినా కాళిదాసు మహాకవి. శాకున్తలమ్ మహా కావ్యం సందేహం లేదు.

కుసుమ: (నిట్టూర్చింది. తేరుకుని) బావా, మీ ఇంటికెళ్దాం పద. అత్తయ్యతో చెప్పి నువ్వు కూడా సామాన్లు సర్దుకుందువు గాని.

కృష్ణ: ఏమిటో కుసుమా, అకస్మాత్తుగా ఇలాంటి నిర్ణయాలు నాకు మనస్కరించవు.

కుసుమ: అదేమిటి బావా, నీ విద్య, పాండిత్యం ఈ వూళ్ళో రాణించవు తెలుసా! మా నాన్నని చూశాం కదా, హైద్రాబాద్ లాంటి నగరంలో నీకెంతో భవిష్యత్తు వుంది.

కృష్ణ: ఏమో కుసుమా, నా విషయం వదిలెయ్.

కుసుమ: నువ్వు రాకపోతే నేను మాత్రం ఎలా వెళతాను.

కృష్ణ: నీ జీవితం నా కోసం వృధా చేసుకోకు.

కుసుమ: బావా, నీవు లేని నాకు జీవితం ఏముంది? అలా అనకు. మామయ్య రమ్మంటున్నాడు. అక్కయ్యకు నేనంటే ప్రాణం చూశావా, ఎన్ని చీరలు, నగలు పంపిందో. మనం రేపుదయం మామయ్యతో వెళ్లాలి. బావా, నా కోసం నాతో రావా...

కృష్ణ: (మెత్తపడ్డాడు)

రామనాథం: (బయట నుంచి వచ్చాడు)

కుసుమ: (ఉత్సాహంతో) నాన్నా, చూడు నాన్నా, అక్కయ్య ఈ నగలు, చీరెలు పంపింది. నన్ను తీసుకురమ్మని మామయ్యను పంపింది. అక్కయ్యవాళ్లు చాలా భాగ్యవంతులయినారు. వాళ్లకి మేడలు, స్టుడియోలు, కార్లు......

రామ: అవన్నీ నీకూ కావాలా అమ్మా?

కుసుమ: అదేమిటి నాన్నా! ఇవన్నీ లేకపోతే సుఖమెల్లా వస్తుంది.

రామ: అయితే నేనూ, అత్తయ్యా, కృష్ణా ఇంతవరకు నువ్వు అందరం అజ్ఞానంలో వున్నామన్న మాట. మనకు సుఖం అంటే తెలియదన్న మాటేగా...

కుసుమ: ఇవన్నీ చూస్తుంటే మామయ్య చెప్పింది వింటూంటే మనకు నిజమైన సుఖం తెలియదనే అనుకోవాలని మరి.

కృష్ణ: మామయ్యా, ఇందాకటి నుంచీ చూస్తున్నాను. కుసుమకేదో పిచ్చి పట్టింది.

కుసుమ: కాదు. ఇదివరకున్న పిచ్చి పోయింది. ప్రపంచంలో శాస్త్రం, జ్ఞానం ఎప్పటి కప్పుడు అభివృద్ధి చెందుతూ మానవ జీవితాన్ని సుఖమయం చేసుకోమని, ఆనందించ మని చెప్తూంటే ఏమీ చేతకాని దద్దమ్మలాగా పుక్కిటి పురాణాలనీ, అర్థం పర్థం లేని ఆచారాలనీ, అభూతకల్పనలతో మోహపరిచే కావ్యాల్నీ మార్గదర్శకాలుగా నమ్మాం. నాన్నా, నేనీ రోజు ఒక కొత్త ప్రపంచాన్ని చూస్తున్నాను. మామయ్యా, అక్కయ్యా ఇక్కడ నుంచి వెళ్లిపోవడం చేతే అంతా సుఖపడ్తున్నారంటాను.

రామ: నా కూతురు కుసుమేనా ఇలా మాట్లాడుతోంది.

కుసుమ: నీ కుసుమనే నాన్నా. కాని ఇదివరకు కుసుమ కాదు. మమతలు, బంధాలు పేరిట మూఢత్వంలో మగ్గి, బంగారు భవిష్యత్తుని కాలదన్నే కుసుమను కాను. నాన్నా చిన్నప్పట్నుంచీ ఎంతో ప్రేమతో పెంచావు. నేను సుఖపడాలనేగా. ఈ అవకాశం నన్ను ఉపయోగించుకోనీ, నన్ను మనసారా దీవించి పంపు.

రామ: నేననుకోలేదమ్మా. నీలో ఇన్ని ఆలోచన్లున్నాయని. ఇక నా దీవనలా... ఎందుకు చెప్పు.

కుసుమ: నాన్నా నువ్వలా అనొద్దు. బావ కూడా నాతో వస్తాడు. ఎక్కడికెళ్తున్నాం! అక్కయ్య దగ్గరకేగా! నువ్వు కూడా మాతో రా, అందరం అక్కడే వుందాం.

రామ: ఈ అజ్ఞాని, ఈ మూఢుడికి ఇంకెక్కడా తావు లేదమ్మా. ఈ ముసలివాణ్ణి ఇలా వదిలెయ్ (లోపలికి వెళ్లాడు).

కృష్ణ: కుసుమా, మామయ్యను అర్థం చేసుకో. ఆయన మనస్సు నొప్పించడం అంత మంచిదికాదు.

కుసుమ: అవును. నేను నొప్పిస్తున్నాను. మీ అందర్నీ బాధ పెడుతున్నాను కదూ! మరి నా బాధ ఎవరిక్కావాలి? నా భవిష్యత్తుని ఆలోచించుకునే హక్కు కూడా నాకు లేదు. ఎంతసేపూ మగవాడినంటూ నువ్వూ, పెద్దరికం అంటూ ఆయన ఇంకా బంధించి వుంచాలనేగా. వద్దు బావా, వద్దు నాకెవరూ లేరు. మా అమ్మ... అమ్మ..

(ఏడుస్తోంది).

కృష్ణ: కుసుమా, కుసుమా.... ఊరుకో.

రామ: (లోపల్నుంచి వచ్చి చూశాడు) అమ్మ జ్ఞాపకం వచ్చిందా అమ్మా... నాకు వచ్చించింది ఆ మహాతల్లి ఆమే వుంటే... (దుఃఖపడుతున్నాడు)

కుసుమ: నాన్నా (అంటూ కౌగిలించుకుని ఏడుస్తోంది)

రామ: (తేరుకుని) మీ మామయ్య ప్రవర్తన, మీ అక్కయ్య పరిస్థితులు బాగా లేవని వింటున్నానమ్మా. మరి ఈ ఐశ్వర్యమేమిటో.. ఈ సుఖాలేమిటో.. అందుకనే ఇందాకట్నుంచీ మధనపడ్తున్నాను. ఏడవకు తల్లీ... ఏడవకు.. బావను తీసుకుని వెళ్దువు గానిలే... ఊరుకో..

కుసుమ: (సంతోషం వచ్చింది) మా నాన్న, మా మంచి నాన్న (లోపలి కెళ్లింది)

(చీకటి ఎప్పుడో పడింది. గుడి గంటలు వినిపించాయి)

కృష్ణ: మామయ్యా గుళ్లో గంటలు కొడ్తున్నారు. వెళ్లొద్దామా...

రామ: నువ్వు పద నాయనా, నేనిప్పుడే వస్తాను.

కృష్ణ: (బయటకు వెళ్లాడు)

కుసుమ: (లోపల్నుంచి వెలిగించిన లాంతరు, చేతిలో నీళ్లచెంబుతో వచ్చి తండ్రి కిచ్చింది. మళ్లీ లోపలి కెళ్లింది)

రామ: (లేచి కాళ్లు కడుక్కుని వచ్చి కూర్చున్నాడు)

కుసుమ: (లోపల్నుంచి ఉత్తరీయం, విభూతి పండు, గ్లాసు, ఉద్ధరిణ, అరివాణంతో వుంచి తండ్రి దగ్గర పెట్టి లోపలికెళ్లింది)

రామ: (విభూతి రాసుకుని, ఆచమనం చేస్తూ ఆలోచనలో పడ్డాడు . గాద్గదికంగా పైకి అంటున్నాడు)

కొందలమందె డెందము శకుంతల తానిపుడేగునంచయో
క్రందుగ బాష్ప రోధమున గంటమునుంజెడి దృష్టి మాంద్రము
బొందె, నొకింత పెంచిన తపోధనులే ఇటుకుంద నెంతగా
కుందుదురో తమంత గను కూతుల బాయు గృహస్థులక్కటా''

(లేచి ఉత్తరీయం వేసుకుని బయటకు వెళ్లిపోయాడు)

కుసుమ: (లోపల్నుంచి వచ్చి ప్రహరీ తలుపు వేద్దామని ముందుకు నడిచింది)

రాజు: (బయట్నుంచి వచ్చి దీనంగా నిలబడ్డాడు)

కుసుమ: నీ పేరు రాజు కదూ. రా లోపలికి రా, నా వల్ల నిన్ను మామయ్య కొట్టాడు. రా ఇలా కూర్చో. మంచినీళ్లు తాగుతావా, ఇంద మజ్జిగ తీసుకో (శక్కమ్మ కోసం తెచ్చి పెట్టిన మజ్జిగ గ్లాసు ఇచ్చింది)

రాజు: (త్రాగాడు)

కుసుమ: ఇందాక శాకుంతలంలోని పద్యం చదివావు. నువ్వు ఆ నాటకంలో వేషం వేశావా?

రాజు: లేదు, మా నాన్నగారు కోటారెడ్డిగారు. ఉభయ భాషా ప్రవీణులు. చిన్నప్పుడు నాకు పలక పెట్టి, పంచ కావ్యాలు చదివించారు. కవిత్వం కూడా వచ్చు. కాని నాతోటి కుర్రాళ్లు నన్ను ఎప్పుడూ ఎద్దేవా చేసేవారు. హీనంగా చూసేవారు. ఆ వాతావర ణంలో వుండలేక నాయనను ఎదిరించలేక ఒకనాడు ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి పారిపోయి బొంబాయి చేరాను. అక్కడ అనేక కష్టాలు పడ్డాను. కేవలం మంచినీళ్లు తాగి కొన్ని నెలలు గడిపానంటే మీరు నమ్ముతారా? శోష వచ్చి మురికివాడలో ఒక ఇంటి ముందు పడిపోయాను. ఆ ఇంటావిడ ఇన్ని పాలిచ్చి నా ప్రాణం కాపాడింది. ఇంత తిండి పెడ్తూ నన్ను మనిషిని చేసింది. ఆ తల్లిని నేను జన్మలో మరచిపోలేను. కాని, ఆమె అసలు జీవితం తర్వాత గాని తెలియలేదు. ఆమె భర్త... భర్త అని అనడానికి వీల్లేదు.

వాడొక పరమ నీచుడు, సముద్రపు దొంగ, పెద్ద ముఠాలో సభ్యుడు. విదేశీ వస్తువులు, రికార్డర్లు ఎన్నో ప్రాణాలకు తెగించి తెచ్చి బొంబాయిలో చాటుగా అమ్మేవాడు. ఈ సంపాదన చాలక వాడి వ్యసనాల కోసం తన భార్యను కూడా తార్చి బతికేవాడు. ఆ తల్లి ఏం చేస్తుంది. మౌనంగా ఏడుస్తూ అన్నిటినీ సహించింది. మొదట ఈ పరిస్థితి నాకర్థం కాలా. భయం వేసింది. క్రమక్రమంగా అలవాటయి వాళ్లతో నేను కలిసి పోయాను. ఒక రోజు అతన్ని పోలీసులు పట్టుకెళ్లారు. తర్వాత తెలిసింది జైల్లో వేశారని. అప్పటినుంచి ఆమె ఇంట్లోకి ఎవర్నీ రానివ్వలేదు. కాని ఇంటి అద్దె, ఇల్లు గడవడం ఎలా?

కుసుమ: అపుడేం చేశారు.

రాజు: కట్టుగుడ్డలతో ఎలాగో హైద్రాబాద్ చేరాం. ఒక గల్లీలో, పిల్లల్ని పోగుచేసుకుని చదువుచెప్తూ కొన్నాళ్లు బతికాం. కాని జైల్లోంచి విడుదలైన ఆమె భర్త ఎలా పసిగట్టాడో మా దగ్గరకు చేరాడు. మా ప్రశాంత జీవితం మారిపోయింది. ఎక్కడ్నుంచి తెచ్చేవాడో మమ్మల్ని హోటల్లో దింపాడు. మళ్లీ ఆ నికృష్ట జీవితం మొదలయింది. ఇంకాకొందరు ఆడపిల్లల్ని తెచ్చి ఆ వ్యాపారం పెంచాడు. సినిమాలో ఎక్స్ట్రా వేషాలు సప్లై చేస్తూ వుండేవాడు. అలా బాగా డబ్బు సంపాయించాడు.

కుసుమ: లోకంలో ఇంత ఘోరం జరుగుతుందా? ఇంత దుర్మార్గులుంటారా?

రాజు: పట్నాల్లో ఇలాంటివి చాలా మామూలయిపోయాయమ్మా.

కుసుమ: కాని, నీలాంటి వాడు కూడా వీళ్ళతో కలిసి — ఛీ.

రాజు: ఒకటి తిండికోసం, రెండోది మా వూరు తిరిగి వెళ్ళి నా ముఖం చూపించలేకపోవడం, ఇంకోటి ముఖ్యమైంది — ఆ తల్లిని విడిచి వుండలేక. ఆమె కోసం...

కుసుమ: కాని, ఈ కథంతా నాతో ఎందుకు చెప్తున్నావు. ఇంత పవిత్రమైన నీ కథ—

రాజు: జాగ్రత్తగా వినమ్మా, ఆ దుర్మార్గుడెవడో కాదు, మీ మామయ్య రంగారావే.

కుసుమ: ఏమిటి, మా మామయ్యేమిటి — నువ్వు బుద్ధి వుండే మాట్లాడుతున్నావా?

రాజు: అవునమ్మా, నీ కిదంతా చెప్పాలని, నిన్ను వాడి కుట నుంచి...

కుసుమ: అయితే, ఈ కథ... ఇదంతా మా అక్కయ్యదేనా? ఆరి భగవంతుడా, (ఆగి) నమ్మను, నమ్మను నేను నమ్మను. నువ్వే కల్పించావు. మేం బాగుపడడం నీకు ఇష్టంలేదు. వెళ్ళు, నువ్వింకేం చెప్పొద్దు - పో, ఇక్కడ్నుంచి పో... (అని లేచి లోపలకి పోతోంది)

రాజు: అమ్మా, నన్ను తిట్టినా ఫర్వాలేదు. కాని మీ మామయ్య పెద్ద రౌడీ, గూండా, దాదా - పెళ్ళాన్ని తార్చి బతికే...

రంగా: (వస్తూనే విన్నాడు. ఒక్క అంగలో వచ్చి రాజుని తన్నాడు. పడిపోయిన వాడ్ని లేపి మళ్ళీ గుద్దాడు. తన్నుకుంటూ, గుద్దుకుంటూ, తిడ్తూ బయటకు గెంటాడు)

కుసుమ: (రంగా వైపుకి నడుస్తూ) రాజు చెప్పిందంతా అబద్ధం కదూ! మామయ్యా! అక్క బాగుంది కదూ! రేపుదయం మనం వెళ్తున్నాం కదూ...

రంగా: అవును కుసుమా అన్నీ అబద్ధాలు. రేపుదయం మనం వెళ్దాం (తూల బోయాడు).

కుసుమ: (అనుకోకుండా పట్టుకుంది) మామయ్యా... అబ్బ ఏమిటీ వాసన (వెన కడుగు వేసింది).

రంగా: అమృతమే మరదలు పిల్లా. హైద్రాబాద్‌లో నాకొడుకులంతా సేవిస్తారు. ఇది లేకపోతే మేడలు లేవు, స్టుడియో లేదు, ఏమీ లేదు. ... కుసుమా, (మీద కెళ్తున్నాడు) నువ్వు ఇంత అందంగా వుంటావనుకోలేదు. నువ్వంటే మీ అక్కకి జెలసీ, అసూయ. చీరె లివ్వనంది, నగ లివ్వనంది. తన్ని, నీ కంటె నీ చెల్లెలుంది అని చెప్పి వచ్చేశాను. రేపెందుకు? రా, ఇప్పుడే పోదాం. (చెయ్యి లాగాడు).

కుసుమ: (చెయ్యి విదిలించుకుంది) వుండు మామయ్యా, నా కేదో గాబరాగా వుంది... కళ్ళు తిరుగుతున్నాయి.

రంగా: కళ్ళు, ఇంత మంచి కళ్ళు — తిరగడమే? తిరగనీ, తిరగనీ (పట్టుకున్నాడు)

కుసుమ: (వదిలించుకుని) ఇప్పుడు నీతో ఏం మాట్లాడను, నాన్న రానీ (మధ్య మెట్లెక్కింది)

రంగా: ఏమిటీ ఆ ముసిలోడు రావాలా? (పట్టుకోబోయి పడ్డాడు. కూర్చునే చెయ్యి పట్టుకున్నాడు) మంకుతనం మానవె మరదలు పిల్లా — నీకు స్వర్గం — స్వర్గం చూపిస్తాను - పోదాం, రా...

కుసుమ: (భయంతో దూరంగా పోయింది) నా దగ్గరకు రాకు, దణ్ణం పెడతాను. (కోపమొచ్చింది) పో, ఇక్కడ్నుంచి వెళ్ళిపో - పో (పరిగెత్తింది)

రంగా: (వెంటబడ్డాడు. లంకించుకున్నాడు) నాకు తెలుసే, ఈ ఆడోళ్ళందరి సంగతీ నాకు తెల్సే. మీ అక్క మాత్రం పెళ్ళికి ఓ పట్టాన ఒప్పుకుందా? ఆ కాస్తా అయి, తర్వాత మూడు మాసాలకి (కడుపు చూపిస్తూ) ఫలితాలు తెలిసేటప్పటికి గాని మీ అక్క, అబ్బ పెళ్ళికి ఒప్పుకోలేదు. ప్రేమతో పెళ్ళి చేసుకుంటానంటే ఎందుకొస్తావ్ నువ్వు. నీకూ నీ అక్క గతే పట్టాలి (అంటూ పైకెళ్ళాడు. ఆమె తప్పించుకు పారి పోయింది. వెంటపడ్డాడు. అరుగులు, పెరడూ తిరిగారు. చివరకు కుడివైపు అరుగు మీద ఆమెని చేజిక్కించుకున్నాడు. మీద పడబోతున్నాడు... ఇంతలో...)

శక్కమ్మ: (బయట నుంచి వచ్చింది) హరహరా ఒరె శివ శివా (అంటూ అరిచింది. పరిగెత్తికెళ్ళి రంగని పట్టుకు లాగింది. ఈ ఆకారం చూసి రంగా భయపడ్డాడు. పాడుకుంటూ మీదికెళ్ళింది. తరిమింది. అరుగులూ పెరడూ తిరిగి చివరకు ఎడమ వైపు అరుగుపై పడ్డాడు. తలకు దెబ్బ తగిలి అబ్బా అంటున్న రంగపై, ఎంతో బలంతో, ప్రక్కనే వున్న బస్తా లాగి మీద పడేసింది. ఆ బస్తాపై ఎక్కి ప్రళయ తాండవం చేస్తోంది. పాడుతోంది)

హరహరా ఒరె శివశివా
దుష్యంతుడు మహరాజట
మునిపల్లెకు వచ్చాడట
శకుంతలను వలచాడట
మోసగించి పోయాడట
దుష్యంతుడు మామయ్యట
ఆవలించి వచ్చాడట
దుష్యంతుడు వచ్చాడట — దుష్యంతుడు వచ్చాడట.

కుసుమ: (స్పృహ వచ్చి చూస్తోంది).

రామ, కృష్ణ, రాజు: (బయట నుంచి వచ్చి నిశ్చేష్టులై చూస్తున్నారు).

రంగ: (బస్తా బరువుకు కదలలేకపోయాడు. అతనిలో చలనం లేదు.)

— సమాప్తం

**తెలుగు కళా సమితి (మ్యాడెర్పీ) వారి కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్**




## పాకెట్ స్టోరీ

హస్కూరు నుంచి వచ్చమారుకి రైల్‌కార్ ప్రయాణం గంట! ఆ రోజు శలవు. రైలు రద్దీగా లేదు. ఎంత కొత్తవాళ్ళనైనా టకాటకా పలకరించి ఆ గంటా కాలక్షేపం చెయ్యడం బాగా అలవాటు అతనికి. దేనికైనా ముక్తసరిగా సమాధానం చెప్పడం అలవాటు ఆ పెద్దాయనకి.

"ఎక్కడిదాకా సర్?" అతను!

"వచ్చమారు" ఆయన!

"నేనూ అక్కడికే!"

ఆయన మాట్లాడలేదు.

అతను సిగరెట్ వెలిగించి ఆయనకొకటి ఆఫర్ చేశాడు.

"నో"

"ఏం సార్! అలవాటు లేదా?"

"ఇదివరలో ఒకసారి తాగాను. వచ్చలేదు"

"పోనీ ఒక్కపొడి వేసుకుంటారా?"

"సారీ!"

"ఏం సార్? అదీ అలవాటు లేదా?"

"ఇదివరలో ఒకసారి వేసుకున్నాను. వచ్చలేదు"

"ఐసీ! కాస్సేపు కాలక్షేపానికి పేకాడదామా సార్? నా దగ్గర పేక వుంది. డబ్బులేం వద్దు. ఊరికే సరదాగా ఆడదాం"

"సారీ!"

"అదేమిటి సార్! అదీ అలవాటు లేదా!"

"ఇదివరలో ఒకసారి ఆడాను. వచ్చలేదు"

"పోనీ ఛెస్ ఆడతారా?"

"అదీ లోగడ ఒకసారి ఆడాను. వచ్చలేదు"

"చంపారు సర్! పోనీ టెన్నిస్ క్రికెట్‌లాటి ఔట్‌డోర్ గేమ్స్ అయినా ఏవైనా ఆడతారా?"

"లోగడ ఒకసారి ఆడాను. వచ్చలేదు. కాని మా అబ్బాయి టెన్నిస్ బాగా ఆడతాడు"

"మీకు అబ్బాయి ఒక్కడే అనుకుంటాను."

"కరెక్ట్! మీకెలా తెలుసు?" ఆయన ఆశ్చర్యపోయాడు.

"ఏముందీ సింపుల్! మీకేదీ రెండోసారి వచ్చదు గదా!"

— వి.పా.శా.

# JYOTHI SILKS & SAREES

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*



# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

CHILDREN/: DATE OF BIRTH ____________ ____________
____________ ____________
____________ ____________

ADDRESS: ________________________ No. Street
________________________ City State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

==========================================

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

==========================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

------------------------------------------

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:______________________________
Address:____________________________

City/State/Zip Code__________________

Youth Forum

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

K.V.Rao.

1. Until recently Moscow had the largest hotel in the world. On 6.19.90, Excalibur in Las Vegas with its 4,032 rooms became the largest in the world. It has four 28 storey towers, shaped like a castle, oversize turrets, drawbridge etc; can host 9000 guests a day; has the most sophisticated computers for room selections and advance reservations for five years etc. Las Vegas has another hotel by name Mirage with an erupting volcano and a shark tank behind its registration desk !
2. Bel-Air hotel in Los Angeles is considered as the best in the world as per Travel magazine, which took a survey from frequent travellers. It is rated tops for location and atmosphere, service and restaurants.
3. Largest hotel chain in the world, is that of Holiday Inn, with its headquarters at Memphis.
4. Again, as per Travel magazine, Hawaii's Kahala Hilton at Oahu, is the best Resort in the world. It is the second best for the quality of rooms and third best for restaurants, location and atmosphere.
5. Again according to Travel magazine, Alaska Airlines scored first for punctuality, cabin service and in-flight meals. It is said that the flight attendents pay attention to everybody on flight!
6. Again, according to Travel magazine, Singapore Airlines has been declared winner for the second time in a row, beating all american ones. SIA rated first in cabin service, scheduling and punctuality, and only second in meals. Air India scored one of the lowest rankings.
7. SR-71 is the world'd fastest airplane ; nicknamed "Blackbird" is one of the costliest too with titanium skin, to withstand the heat at Mach 3 speed. Commercially, both Boeing 747's and 767's fly at about 550 to 600 mph depending on the load they have.
8. The Federal prison at Alcatraz Island off San Francisco Bay was the most secure prison, until it was closed in 1963. 24 people escaped; but no one "successfully" did it. Out of this, 23 were either caught within the island, or got drowned or got shot shile escaping; while one man could swim upto mainland to be caught by Law on the shore !
9. The third commonest language in USA, is Italian, fourth is Greek and fifth is French.
10. According to Travel magazine, Florence in Italy with its art museums, scored first, considering "all" factors. (like cleanliness, public transportations, restaurants etc). Tokyo was a distant second, followed by London. New York came 9th !
11. Royal Viking Cruise lines were considered the best, according to the Travel magazine, for their services, recreation and entertainments on ship, food, cabin accomadations and value for money.
12. Largest passenger ship ever built was the Queen Elizebeth I with 83673 tons dwt and 1031' length, but now not in service. Presently Norway with 63379 tons dwt and 1035' length is the largest. Queen ElizebethII has the highest passenger capacity with accomadations for 3000 plus.
13. You guessed it right ! June 21st, as earth changes its axis.
14. Not Africa, but Antarcitica, with more than 6000' of average height above sealevel.
15. Bahamas with 95% of its islands not inhabitated, closely followed by Phillipines.
16. Silver Lake, CO had once 76" snow in 1921 April 14-15.
17. Paradise, in Mt Rainier, WA had 1224½" snow in one year 2/19/71 to 2/18/72
18. Kiwi birds lay the biggest egg compared to their size. Of course, ostriches lay the biggest eggs.
19. Mr Vernon E Craig of Wooster, OH during an International Festival of Yoga, fire-walked on 1494$^{o}$F coals on 8.14.76.
20. According to Guinness, on a moonless night (6.5.66) N William Kennedy armed with a sharp axe only, slashed free the mooring lines of "Orient Trader" at Wolfe's Cove, St Lawrence Seaway, Canada and took it to Spain!

# మట్టి బొమ్మలు



మూలం: పదుబిద్రె సురేశమల్య    తెలుగు: స్కంద

వేంకటాపురంలోని దేవయ్యను ఎరుగని వారుండరు. లక్ష్మీపురం రమాదేవి అతని అర్థాంగి. బంక మట్టి తెచ్చి, దానితో దేవతల బొమ్మలను సృష్టించి, వాటికి గోల్డు, సిల్వర్ రంగులను పూసి, అన్నిటినీ తన నాలుగు చక్రాల బండిలో అందంగా సర్దుకొని, దగ్గరలో వున్న పట్నానికి తోసుకుని పోయి వీధి వీధి తిరిగి మట్టి బొమ్మలను అమ్మడం అతని నిత్య కార్యక్రమం. ఆ వ్యాపారమే వాళ్ళ ఉదర పోషణానికి ఆధారం. బొమ్మలన్నీ అమ్ముడు పోతేనే కడుపుకింత కూడు...... కాకపోతే ఉపవాసం. దేవయ్య చేసే దేవతల బొమ్మలు పిల్లల నుంచి పెద్దల వరకూ అందరికీ కావాలి. అందరి మెప్పు పొందే విధంగా ముద్దుముద్దుగా వుండే బొమ్మలను తయారు చేస్తాడు దేవయ్య.

కేవలం హిందూ దేవతల బొమ్మలే కాక, ఏసు క్రీస్తు, బుద్ధుడు, మహావీరుడు, మేరీమాత, ముస్లిం మతస్థుల చిహ్నాలైన - అర్థ చంద్రునితో బాటు వుండే నక్షత్రం, సాత్ సౌ ఛియాస్ చిహ్నం, రాముడు, కృష్ణుడు, వినాయకుడు, ఏడుకొండలవాడు, లక్ష్మీ - సరస్వతి - ఇలా అన్ని మతాల దేవతలనూ సృష్టిస్తాడు. దేవతల గురించి అతనిలో ఏ మాత్రం భిన్న - భేదాలు లేవు.

దేవయ్య తండ్రి మహాదేవయ్య కూడా చేసింది ఇదే పని. తండ్రి దగ్గర నుంచి నేర్చుకున్న దేవయ్య చేస్తున్నదీ ఇదే పని. అయితే దేవయ్యకు దేవతల మీద ఎంత మాత్రం నమ్మకం లేదు. దేవతలను ఎన్నడూ తన సహాయానికి పిలవడు.

దేవయ్య భార్య రమాదేవి మహాభక్తురాలు. దేవయ్య ఆమెతో "అసలు దేవుడనేవాడు లేడు. అంతా డంబాచారం. దేవుడనేవాడు వుండి వుంటే మనిషికి ఇన్ని కష్టాలెందుకు? మనం కూర్చొన్న చోటనే తిండి - తీర్థాలను సమకూర్చవలసింది. ఈ వ్యవస్థను దేవుడు చేయగలడా? పట్నమంతా తిరిగి నేను బొమ్మలే గనుక అమ్మక పోతే, నీకు వంట సామగ్రి తేగలనా? దేవుడున్నాడులే అని చేతులు ముడుచుకుని కూర్చుంటే పొట్ట నిండేనా? అక్కరకు రాని దేవుడుంటే ఏమి? వుండక పోతే ఏమి?" అని నానా ప్రశ్నలువేసి ఆమెను తికమక పట్టించేవాడు, ఆమె నమ్మకాల మీద దాడి జరిపేవాడు. "నీ దేవుడే వుంటే మనకెందుకు సంతానం కాలేదు? అతనికి మనం చేసిన చెడుఏమిటి?" అని ఎత్తి పొడిచేవాడు. అప్పుడప్పుడు దేవయ్య తర్కంలో నిజం వుండి వుండవచ్చని భావించి రమాదేవి కూడా స్వల్ప కాలం దేవున్ని మరచి పోయేది. కానీ, అలా మరచి చాలా సేపు వుండలేక పోయేది. మళ్ళీ దేవుని చెంత చేరేది. దేవయ్య మాత్రం తన నమ్మకాన్ని మార్చుకునేవాడు కాడు. ఆ విషయంలో అతని నమ్మకం అంత దృఢమైనది.

"దేవుని మీద ఎంత మాత్రం నమ్మకం లేని నీకు దేవతల బొమ్మలనే అమ్మి జీవించాలనే కట్టుబాటు ఎందుకు? వేరే వృత్తి చూసుకోవచ్చు కదా......" అనేది రమాదేవి. అందుకు దేవయ్య "నా ఉద్యోగం వేరూ, నా నమ్మకం వేరూ" అని జవాబు ఇచ్చేవాడు. "నాకు బొమ్మలు తయారుచేసే వృత్తి తప్ప ... వేరే వృత్తులు రావు" అని సమాధానం చెప్పేవాడు.

ఒక రోజు దేవయ్య మట్టి బొమ్మలను తన నాలుగు చక్రాల బండి మీద హుషారుగా సర్దుకొని పట్నానికి బయల్దేరాడు. అది సంతరోజు. రోజుకన్నా జోరుగా వ్యాపారం జరిగింది. దేవయ్య బొమ్మలు చాలా అమ్ముడు పోయాయి. కొన్ని ఆడ బొమ్మలుమాత్రం మిగిలి పోయాయి. అవి కూడా అమ్మకం అవుతాయనే నమ్మకం కలిగింది దేవయ్యకు. ఆ రోజు ఖుషీగా వున్నాడు అతను. జేబులో దాగివున్న చిల్లర నాణ్యాలు గలగల శబ్దం చేస్తున్నాయి. మిగిలి పోయిన బొమ్మల కోసం గిరాకీ కోసం ఎదురు చూస్తున్నాడు. ఎనిమిదేండ్ల బాలుడొకడు దేవయ్య బండి ఎదురుగా నిలబడి అందులోని బొమ్మలను ఆశగా చూస్తున్నాడు. అందమైన ఆ పిల్లవాణ్ణి చూస్తూ ఏదో ఆలోచనలో పడ్డాడు దేవయ్య.

అంతలో రాస్తాలో ఎర్రిలారీ ఒకటి దొర్లుతూ వస్తున్నది. నిదానంగా వస్తున్న ఆ లారీ దేవయ్య బండిని సమీపించగానే వేగాన్ని హెచ్చిస్తూ సరాసరి దేవయ్య బండి మీదకు దూసుకు వచ్చింది. విషమించనున్న పరిస్థితిని ఒక్క క్షణంలో ఊహించి, బొమ్మలను చూస్తూ నిలబడి వున్న పిల్లవాడిని చేయి బట్టి లాగి దూరం విసిరాడు. ఆ అబ్బాయేమో బ్రతికి బయట పడ్డాడు. కాని... దేవయ్య, అతని బండి, బండిలోని బొమ్మలూ లారీ చక్రాల క్రింద పడి నేలనంటుకుని పోయాయి. ఏమ యిందని అందరూ అటు చూసే లోగా లారీ దేవయ్యను బలిగొన్నది. అతని ప్రాణం పంచభూతాల్లో కలిసి పోయింది. బండి విరిగి ముక్కలయింది. ఆడదేవతల బొమ్మలు ధ్వంసమయ్యాయి.

లారీ డ్రైవరు క్రిందికి దిగి, దేవయ్య పరిస్థితిని చూసి, "యా అల్లా..." అని దీర్ఘం తీశాడు. 'ఈ దుర్ఘటన ఎలా జరిగిందబ్బా' అని ఆలోచనలో పడ్డాడు. అంతలో హడావుడిగా పోలీసులొచ్చారు. డ్రైవరును బంధించారు. స్టేషనుకు లాక్కుపోయారు. ఇంతలో రమాదేవికి జరిగిన సంగతి తెలిసింది. పోలీసులు లారీ చక్రంలో ఇరుక్కొన్న దేవయ్య మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం తీసుకుని పోయారు. రమాదేవి నేరుగా ఆసుపత్రికి పరుగెడుతూ వచ్చింది. వైద్యులు దేవయ్య దేహాన్ని పోస్ట్ మార్టమ్ చేస్తున్నారు. "హా దేవయ్యా..." అనిపిలుస్తూ ఏడ్వ సాగింది. ఎక్కడున్నాడు దేవయ్య? అతని దేహం ఆసుపత్రిలోని 'పోస్ట్మార్టమ్' టేబుల్ పైన ముక్కలై పడివుంది.

జాగ్రత్తగా శవ పరీక్ష జరిపిన తరువాత వైద్యులు దేవయ్య శరీరాన్ని తిరిగి కుట్టి, రమాదేవికి అప్పగించారు. ఆసుపత్రి శవ శకటంపైన దేవయ్య ఖాళీ కాయాన్ని స్మశానానికి సాగించారు. సంతానం లేని అతని మృత దేహానికి ఊరి వారే కలసి సంస్కార విధులను నిర్వహించారు. రమాదేవి దుఃఖాన్ని విడిచి ధైర్యాన్ని అవలంబించింది. రోజులు దేనిని మార్చలేవు?

ఇప్పుడు దేవి దేవయ్య మాదిరిగానే మట్టితో బొమ్మలు చేయడం మొదలుపెట్టింది. వాటికి ఆకర్షణీయమైన రంగులను పులిమి, స్వయంగా పట్నానికి తీసుకుని వెళ్ళి అమ్ముతూంది. ఎన్నడూ ఆమె నాలుగు చక్రాల బండీని వాడలేదు. వెదురు గంపలో గడ్డిని పరచి, బొమ్మలను అందులోవుంచి, నెత్తిన పెట్టుకుని సంతలో తిరిగే రమాదేవి బొమ్మలను పిల్లలు కళ్ళప్పగించి చూస్తారు. పెద్దలతో మారాం చేసి బొమ్మలు కొంటారు పిల్లలు. అయితే... ఇప్పుడు ఆమె చేసే బొమ్మల్లో దేవతల బొమ్మలు అగుపించవు. దేవతల బొమ్మలను చేయడం ఆమెకు రాదని కాదు. కాని దేవయ్య తన నుంచి దూరమైనప్పుడు ఇక తనకే దేవుడున్నాడనీ? ఆమె కుక్క, పిల్లి, గొర్రె, కోడి, పులి, సింహం, తోడేలు, గుర్రం, గాడిద, చిలక, నెమలి బొమ్మలు చేస్తూంది. వాటిని అమ్మి కాలం వెళ్ళ బుచ్చుతుంది.

దేవయ్యతో పరిచయమున్న వారు, అతని దగ్గర తరచూ బొమ్మలు కొనేవారు దేవి ఇప్పుడు కేవలం ప్రాణుల, పక్షుల బొమ్మలను అమ్మడంచూసి, "దేవతల బొమ్మలనెందుకు చేయడం లేదమ్మా, మాకు గణపతి బొమ్మ దొరికేనా? బుద్ధుని మూర్తి చేసివ్వగలవా? క్రిస్మస్ పండగ నాటికి మేరీమాత విగ్రహం దొరికేనా?" అని అడుగుతూ వుంటారు. వారి ఇటువంటి ప్రశ్నలను ప్రశాంతంగా ఆలకించి, తుదకు దేవి ఉదాసీనంగా జవాబిస్తుంది. "వూరికే ఆ మూగ దేవతల బొమ్మలను చేయడమెందుకు? దేవుడనేవాడు వుండి వుంటే దేవయ్యకు అటువంటి దుర్మరణం వచ్చేదా? నేను ఇలా దిక్కులేని దానిగా మిగిలి పోయేదాన్నా? మాకు సంతానం లేక పోయేదా? దేవతలను నమ్ముకొని కూర్చుంటే కడుపు నిండేదా...?" అని అడుగుతూంది. ఆమె మాటలు విని వారందరూ నిర్ఘాంత పోతారు. ఈ మధ్యన దేవి చాలా మారి పోయిందని అనుకొంటారు. దేవి నెత్తి మీద గంపలో వున్న బొమ్మలు వారిని వెక్కిరిస్తాయి. ఇదేమీ గమనించకుండా దేవి తన వ్యాపారంలో తాను నిమగ్నమై పోతూంది. దేవయ్య దగ్గరలో నిలబడి దేవిని చూసి తను మారినందుకు నవ్వుతూ, సంతోషిస్తున్నట్టు భావిస్తుంది దేవి.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam
Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**